దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747


# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176
epaper : https://varthaprabha.com
సమగ్ర వార్తా దినపత్రిక
Circulated Telangana & Andhra Pradesh States


CORPORATE COMMERCE™
College for Practical Exposure
MEC / CEC
B.Com / BBA
Coming soon @ Ameerpet
Beside Sarathi Studios
www.corporatecommerce.in
CA. China Masthan T
94188 66666

సంపుటి : 23 | సంచిక : 261 | ది. 24-12-2024 | విజయవాడ | మంగళవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-

# నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల

- బీసీ హాస్టళ్లలో వసతుల కల్పన, బాలికల హాస్టళ్ల తక్షణ మరమ్మతులకు ముఖ్యమంత్రి ఆదేశం
- పింఛన్ల తొలగింపు కాదు...పింఛన్ల తనిఖీ జరుగుతుందన్న సీఎం చంద్రబాబు
- స్కిల్ ఎడ్యుకేషన్ కోసం 104 బీసీ హాస్టళ్లలో ఎస్.ఆర్.శంకరన్ నాలెడ్జ్ కేంద్రాలు
- బీసీ సంక్షేమ శాఖపై సమీక్షలో సీఎం నారా చంద్రబాబు నాయుడు



**అమరావతి,డిసెంబర్ 23 (వార్తాప్రభ) :** బీసీలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టిపెట్టారు. అందరికీ ఇచ్చేలా పథకాలు ఇస్తూనే..... వెనుకబడిన వర్గాలకు ప్రత్యేకంగా లబ్ధి జరిగేందుకు పలు కార్యక్రమాలు చేపట్టాలని భావిస్తున్నారు. ఇందులో భాగంగా బీసీల కోసం ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష చేశారు. బీసీల రక్షణ కోసం ప్రత్యేక రక్షణ చట్టం తెస్తామని ఎన్నికల సమయంలో చంద్రబాబు హామీ ఇచ్చారు. ఆ హామీ మేరకు కూటమి ప్రభుత్వం మంత్రుల కమిటీని ఏర్పాటు చేసింది. మంత్రుల కమిటీ ప్రాథమికంగా ఇచ్చిన సూచనలను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. మరికొంత కసరత్తు తరువాత...సాంకేతిక, న్యాయపరమైన ఇబ్బందులు తలెత్తకుండా ఈ చట్టాన్ని తీసుకురావాలని సీఎం అధికారులకు సూచించారు. అదే విధంగా నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలన్న హామీకి కట్టుబడి ఉన్నామని....దీనికి కూడా చట్టబద్ధత తెస్తామని సీఎం తెలిపారు. దీనిపై రానున్న రోజుల్లో నిర్ణయం తీసుకుంటామని సీఎం అన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా బీసీలు స్థానిక సంస్థల్లో 34 శాతంగా ఉన్న రిజర్లేషన్లను కోల్పోయారని, రిజర్వేషన్లు 34 శాతం నుంచి 24 శాతానికి స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు తగ్గడంతో బీసీలు 16,500 పదవులకు దూరమయ్యారన్నారు. వీటిని పునరుద్ధరించేందుకు న్యాయపరమైన సమస్యల పరిష్కారంపై సీఎం సమీక్షలో చర్చించారు. న్యాయపరంగా తిరిగి 34 శాతం రిజర్వేషన్లు పొందడానికి ఉన్న అవకాశాలను పరిశీలించాలని సూచించారు. కోర్టు తీర్పులు పరిశీలించి.....న్యాయ పరంగా ముందుకెళ్లాలని సీఎం అధికారులకు సూచించారు.

**సంక్షేమ హాస్టళ్లలో వసతుల కల్పన..** బీసీ సంక్షేమ హాస్టళ్లలో వసతుల కల్పనపైనా ముఖ్యమంత్రి సమీక్షించారు. బాలికల హాస్టళ్లు తక్షణమే మరమ్మతులు చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. రాష్ట్రంలో మొత్తం 1,110 బీసీ విద్యార్థుల హాస్టళ్లు ఉన్నాయి. వాటిల్లో బాలురు 58022 మంది, బాలికలు 37794 మంది ఉంటున్నారు. ప్రభుత్వ భవనాలు 660 ఉండగా, అద్దె భవనాలు 450 ఉన్నాయి. గత ప్రభుత్వం పెట్టిన రూ.110.52 కోట్ల డైట్ బిల్లుల్లో రూ.76.38 కోట్లు కూటమి ప్రభుత్వం చెల్లించగా రూ.34.14 కోట్లు పెండింగులో ఉన్నాయి...వాటిని కూడా చెల్లించాలని ఆదేశించారు. 2024-25 సంవత్సర బడ్జెట్‌లో ప్రభుత్వం రూ.135 కోట్లు కేటాయించింది. ఆగస్టు నాటికి కాస్మోటిక్ బిల్లులు కూడా రూ.20 కోట్లు పెండింగులో ఉండగా కూటమి ప్రభుత్వం వచ్చాక రూ.7.10 కోట్లు చెల్లించింది. విద్యార్థుల ట్రంక్ బాక్సులు, ఇతర వస్తువులకుగాను ప్రభుత్వం బడ్జెట్ లో రూ.18 కోట్లు కేటాయించింది. వీటిని త్వరలోనే ప్రభుత్వం కొనుగోలు చేసి విద్యార్థులకు అందించనుంది. డైట్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీల చెల్లింపు, ట్యూటర్ ఫీజు, హాస్టళ్ల మైనర్ రిపేర్లను వెంటనే పూర్తి చెయ్యాలని సీఎం ఆదేశించారు. 13 బీసీ స్టడీ సర్కిళ్లను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం రూ.10 కోట్లను మంజూరు చేసి 5720 మంది డీఎస్సీ అభ్యర్థులకు ఉచితంగా శిక్షణ అందించారు. త్వరలోనే ఆన్ లైన్ తరగతులు కూడా చేపట్టనున్నారు. సివిల్స్ కు ఏటా 100 మందికి శిక్షణ ఇచ్చేందుకు స్టడీ సర్కిల్‌ను ప్రభుత్వం ప్రారంభించింది. సీఆర్డీఏ పరిధిలో 5 ఎకరాలను సివిల్ సర్వీస్ కోచింగ్ భవనం నిర్మాణానికి ప్రభుత్వం స్థలం కేటాయించనుంది. దీని కోసం ఇప్పటికే భవనానికి సంబంధించిన డీపీఆర్ సిద్ధం కాగా..500 మందికి శిక్షణ ఇచ్చేలా ప్రణాళిక సిద్ధం చేసింది. 2014-19 మధ్య విదేశాల్లో చదువుకున్న బీసీ విద్యార్థులకు రూ.81.65 కోట్లు చెల్లించాల్సి ఉంది. అయితే గత ప్రభుత్వం నిధులు చెల్లించకుండా బకాయిలు పెట్టింది. వీటి కోసం 2024-25 బడ్జెట్ లో రూ.36.11 కోట్లను ప్రభుత్వం కేటాయించింది.

ఉమ్మడి జిల్లాల్లో 13 బీసీ భవనాల నిర్మాణాలకు 2016-17లో నాటి టీడీపీ ప్రభుత్వం మంజూరు చేసింది. ఇందులో 3 భవనాలు నిర్మాణంలో ఉన్నాయి. ఒక్కో భవనం పూర్తికి రూ.5 కోట్లు ఖర్చు కానుండగా పెరిగిన ఖర్చుల నేపథ్యంలో రూ.10 కోట్లు కేటాయించాలని బీసీ నేతలు కోరుతున్నట్లు సమీక్షలో చర్చించారు. అయితే ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న మూడు బీసి భవనాలు త్వరితగతిన పూర్తి చెయ్యాలని సీఎం ఆదేశించారు. మిగిలిన భవనాల నిర్మాణానికి ఇతర జిల్లాల్లో భూసేకరణ పూర్తి చెయ్యాలని ముఖ్యమంత్రి చెప్పారు. బీసీల్లో ఉపాధి అవకాశాలు కల్పించేందుకు, ఆర్థికంగా బలోపేతం చేసేందుకు బడ్జెట్ లో రూ.896.79 కోట్లు కేటాయించింది. రుణాల మంజూరుకు సంబంధించి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని సీఎం ఆదేశించారు. గొర్రెల పెంపకం దారులకు అందించాల్సిన చేయూతపైనా సమీక్షలో చర్చ జరిగింది. అదే విధంగా గత తెలుగుదేశం హయాంలో 13 జిల్లాల్లో కాపు భవన్‌ల నిర్మాణానికి ప్రభుత్వం నిర్ణయించింది. ఒక్కో భవనానికి రూ. 2 కోట్ల చొప్పున కేటాయించేందుకు నిర్ణయించింది. అయితే వీటిలో 4 భవనాల నిర్మాణం ప్రారంభం కాగా గత ప్రభుత్వం వీటిని పట్టించుకోలేదు. నిలిచిపోయిన 4 కాపు భవనాలను కూడా పూర్తి చేసేందుకు అవసరమైన రూ.5.40 కోట్ల విడుదలకు సీఎం అంగీకారం తెలిపారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఏపీ బ్రాహ్మిణ్ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ సొసైటీ ఏర్పాటు ద్వారా మంచి ఫలితాలు వచ్చాయని అధికారులు వివరించగా....ప్రతి సామాజిక వర్గానికి ఇలా కో-ఆపరేటివ్ ఫైనాన్స్ సొసైటీ ఏర్పాటు చేసి ఆయా వర్గాలను బలోపేతం చేసేందుకు పని చేయాలని సీఎం సూచించారు. ప్రతి సామాజికవర్గంలో ఆర్థికంగా ఉన్నత స్థానంలో ఉన్న వాళ్ళు తమ వర్గానికి ఎంతో కొంత సాయం చెయ్యాలని చూస్తున్నారని...ఇలాంటి వారిని ప్రోత్సహించి ఆర్థికంగా ఆయా సామాజిక వర్గాల్లో ఉన్న పేదలను పైకి తెచ్చేందుకు ప్రయత్నం చేయాలని సీఎం సూచించారు.

**ఎస్ఆర్ శంకరన్ నాలెడ్జ్ సెంటర్లు..** రాష్ట్రంలో త్వరలో ఎస్ఆర్ శంకరన్ నాలెడ్జ్ సెంటర్లను ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేయాలని సీఎం ఆదేశించారు. స్కిల్ ఎడ్యుకేషన్‌లో భాగంగా స్పోకెన్ ఇంగ్లీష్, సోషల్ ఎమోషనల్ స్కిల్స్, నైతిక విలువలు, నీతిశాస్త్రం, డిజిటల్ లిటరసీ, లీగల్ అవేర్నెస్ వంటివి ఈ సెంటర్ల ద్వారా విద్యార్థులకు అందించనున్నారు. 26 జిల్లాల్లోని 104 బీసీ హాస్టళ్లలో పైలట్ ప్రాజెక్టులుగా దీన్ని అమలు చేయనున్నారు. త్వరలోనే ఈ సెంటర్లను ప్రభుత్వం బీసీ విద్యార్థుల కోసం అందుబాటులోకి తీసుకురానుంది.

# ప్రపంచమంతా జరుపుకునే అతి పెద్ద పండుగ క్రిస్మస్

- సేవ, కరుణ, ప్రేమకు క్రిస్టియానిటీ ప్రతీక
- మైనారిటీ వర్గాల భద్రత, సంక్షేమానికి అండగా ఉంటాం
- గుంటూరులోని క్రిస్టియన్ భవనాన్ని త్వరలోనే పూర్తిచేస్తాం
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- విజయవాడలో సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న సీఎం చంద్రబాబు



**అమరావతి, డిసెంబర్ 23 (వార్తాప్రభ) :** ప్రపంచమంతా పెద్ద ఎత్తున జరుపుకునే ఏకైక పండుగ క్రిస్మస్ అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఏసుప్రభువు జన్మించిన రోజున క్రిస్మస్ పండుగు జరుపుకుంటారని, లోక రక్షకుడైన ప్రభువు కరుణ మనందరిపై ఉండాలని ఆకాంక్షించారు. విజయవాడలోని ఏ ప్లస్ కన్వెన్షన్ హాలులో జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకలకు సీఎం చంద్రబాబు సోమవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కేక్ కట్ చేసి పాస్టర్లకు ముఖ్యమంత్రి తినిపించారు. అనంతరం వేడుకలకు వచ్చిన వారిని ఉద్దేశించి సీఎం చంద్రబాబు మాట్లాడారు.

**ప్రభువు త్యాగాన్ని ఎల్లప్పుడూ స్మరించుకోవాలి..** ప్రేమ, కరుణ, సేవకు ప్రతీక క్రిస్టియానిటి. స్వాతంత్ర్యం రాకముందు నుంచి ఏసుప్రభువు స్ఫూర్తితో విద్యాసంస్థలు ఏర్పాటు చేసి క్రిస్టియన్స్ మంచి చదువులు అందించారు. ఆసుపత్రుల్లో మెరుగైన సేవలందించారు. పశువుల పాకలో పుట్టి, గొర్రెల కాపరిగా పెరిగి నిరాడంబరతను ప్రభువు చాటుకున్నారు. నమ్మినవారి కోసం బలిదానానికి కూడా వెనుకాడని క్రీస్తు గొప్పతనాన్ని ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి. ఎల్లప్పుడూ ప్రభువు త్యాగాన్ని స్మరించుకుని శాంతి మార్గాన్ని అనుసరించి ప్రేమ తత్వాన్ని పెంచుకోవాలని ముఖ్యమంత్రి అన్నారు.

**సంక్షేమం, భద్రతకు అండగా ఉంటాం..** సమైఖ్య రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో సెమీ క్రిస్మస్, క్రిస్మస్ వేడుకులు జిల్లాల్లో కూడా చేయాలని ఆదేశాలు ఇచ్చాం. మైనారిటీ వర్గాల సంక్షేమానికి, భద్రతతకు ఎప్పుడూ అండగా ఉంటాము. సమైఖ్య రాష్ట్రంలో చర్చిపై దాడి జరిగితే నేను స్వయంగా వెళ్లి విచారణ చేశాను. అలాంటి ఘటనలు పునరావృతం కాకుండా నియంత్రించాము. రాష్ట్ర విభజన తర్వాత కూడా క్రిస్టియన్ సంక్షేమానికి ప్రాధాన్యం ఇచ్చామని, చర్చిల నిర్మాణానికి ఆర్థిక సాయాన్ని ప్రభుత్వం తరపున అందించామని అన్నారు. సేవా కార్యక్రమాలు చేసే ఒక్కో సంస్థకు రూ.10 లక్షల చొప్పున ఆర్థిక సాయం చేశాం. గుంటూరులో క్రిస్టియన్ భవనానికి 2 ఎకరాలు కేటాయించి రూ.10 కోట్ల నిధులు కేటాయించాం. కానీ తర్వాత వచ్చిన ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా నిర్మాణం నిలిచిపోయింది. త్వరలోనే ఈ భవనాన్ని పూర్తి చేసి క్రిస్టియన్‌లకు అంకితం చేస్తాం. విజయవాడలోని సీఎస్ఐ సెయింట్ బాసిలికా చర్చికి రూ.1.5 కోట్లు ఇచ్చాం. క్రైస్తవ స్మశానవాటికల కోసం నిధులు మంజూరు చేశాం. ఇదే విధంగా రాబోయే రోజుల్లో కూడా అండగా నిలుస్తాం. జెరూసలెం వెళ్లే వారికి మొట్టమొదటిసారి ఆర్థిక సాయం అందించే విధానానికి శ్రీకారం చుట్టాం. క్రైస్తవ విద్యార్థుల సంక్షేమం కోసం ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్ లు అందించడంతో పాటు ట్యూషన్ ఫీజులు రీయింబర్స్ చేశాం. కానీ క్రిస్టియన్ సంస్థలు ప్రారంభించిన ఎయిడెడ్ విద్యా సంస్థలను గత ప్రభుత్వం నిర్వీర్యం చేసింది. ఎన్టీఆర్ కూడా గుంటూరు ఏసీ కాలేజీలోనే చదువుకున్నారు. పేదల పట్ల, ధర్మాన్ని నమ్మిన వారి పట్ల దేవుడు ఎల్లప్పుడూ ఉంటారు.

# గ్రామీణ ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు : డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్







గుడివాడలో సందడి వాతావరణంలో జరిగిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్యటన.. వేలాదిమంది అభిమానులు రాకతో.. కోలాహలంగా మారిన హెడ్ వాటర్ వర్క్స్ పరిసరాలు.. మల్లాయపాలెం హెడ్ వాటర్ వర్క్స్ వద్ద.. డిప్యూటీ సీఎం పవన్ కు... ఘనస్వాగతం పలికిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము.. కూటమి పార్టీల నేతలు..

**గుడివాడ,డిసెంబర్ 23 (వార్తాప్రభ) :** గ్రామీణ నీటి సరఫరా వ్యవస్థలో మార్పులు తీసుకొచ్చి.. ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించే దశగా చర్యలు తీసుకుంటున్నామని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. కృష్ణాజిల్లా గుడివాడ రూరల్ మండలం కొత్త చౌటపల్లి గ్రామంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సోమవారం మధ్యాహ్నం పర్యటించారు. కొత్త చౌటపల్లి గ్రామంలోని మల్లయపాలెం హెడ్ వాటర్ వర్క్స వద్ద డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మరియు కుటమీ నేతలు ఘన స్వాగతం పలికారు. పవన్ కళ్యాణ్ ను చూసేందుకు వేలాదిగా అభిమానులు పోటెత్తడంతో వాటర్ వర్క్స ప్రాంగణమంతా కోలాహాలంగా మారింది. ముందుగా మల్లాయపాలెం త్రాగునీటి చెరువును పవన్ కళ్యాణ్ పరిశీలించారు. అనంతరం వాటర్ వర్క్స వద్ద గల ఫిల్టర్ బెడ్ల పనితీరును కలెక్టర్ బాలాజీ, అధికారులు వివరించారు. ఈ సందర్భంగా అధికారులు నిర్వహించిన నీటి శుద్ధి పరీక్షలను పవన్ కళ్యాణ్ ఆసక్తిగా తిలకించారు. గ్రామీణ ప్రాంతాల్లో నీటి సరఫరా వ్యవస్థను తెలియచేసేలా ఏర్పాటు చేసిన ఫోటో ప్రదర్శనను పవన్ కళ్యాణ్ పరిశీలించి, అధికారులను పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇటీవల పవన్ కళ్యాణ్ చొరవతో విడుదలైన రూ.2.27 కోట్లతో నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో మరమ్మత్తులు చేసిన ఫిల్టర్ బెడ్ల ద్వారా సరఫరా అవుతున్న స్వచ్ఛమైన త్రాగునీటి నమూనాల ప్రదర్శనను అధికారులతో కలిసి పవన్ కళ్యాణ్ తిలకించారు. పర్యటన ముగించుకొని తిరుగు ప్రయాణమైన పవన్ కళ్యాణ్ కు కూటమినేతలు వీడ్కోలు పలకగా.. అభిమానులకు అభివాదం చేస్తూ ఆయన మంగళగిరి వెళ్లారు. పవన్ కళ్యాణ్ పర్యటనలో మంత్రి కొల్లు రవీంద్ర, అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్, ఏపీ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, గుడివాడ జనసేన పార్టీ ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, మాజీ ఎమ్మెల్యే బూరగడ్డ వేదవ్యాస్, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, గుడివాడ బిజెపి కన్వీనర్ దావులూరి సురేంద్రబాబు, మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళీ, గుడివాడ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, గుడివాడ జనసేన అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస్, రూరల్ మండల అధ్యక్షుడు ఇంటూరి గజేంద్ర, జనసేన జిల్లా నాయకులు పాలంకి సారథి, సందు పవన్, పేర్ని జగన్, బండి రామకృష్ణ, టిడిపి నాయకులు మళ్లీ పెద్ది సుబ్రమణ్యం, చేకూరు జగన్ మోహన్ రావు, లింగం ప్రసాద్, ఎంపీపీ గద్దే పుష్పరాణి, జడ్పీటిసి గొర్ల రామకృష్ణ, గుడివాడ తాసిల్దార్ రామకోటేశ్వరరావు, ఆర్డబ్ల్యూఎస్ చీఫ్ ఇంజనీర్ హరిదాం నాయక్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డిడి నటరాజన్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సత్యనారాయణ, పెద్ద సంఖ్యలో కూటమి నేతలు, వేలాదిగా ప్రజలు పాల్గొన్నారు.

# మలేషియా పెట్టుబడులకు ప్రోత్సాహం కల్పిస్తాం: మంత్రి శ్రీధర్ బాబు



**హైదరాబాద్,డిసెంబర్ 23 (వార్తాప్రభ) :** ఎలక్ట్రిక్ వాహనాల తయారీ, పారిశ్రామిక, వాణిజ్య రంగాల్లో పెట్టుబడులకు తెలంగాణాలో అత్యంత అనుకూలమైన వాతావరణం నెలకొల్పామని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. సోమవారం నాడు ఆయన సెక్రటేరియట్ లో మలేషియా వాణిజ్య ప్రతినిధుల సమావేశంలో ప్రసంగించారు. గత నెలలో మలెషియా తెలుగు మహాసభలకు హాజరైన సందర్భంగా తనను కలిసిన అక్కడి పారిశ్రామిక వేత్తలు, ఆయన పిలుపు మేరకు రాష్ట్ర పర్యటనకు వచ్చారు. మలేషియా తెలంగాణా అసోసియేషన్ (మైటా) చొరవతో ఈ సమావేశం ఏర్పాటయింది. వ్యవసాయ, సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, పిసిసి అధ్యక్షుడు మహేశ్ గౌడ్ తో కలిసి మలేషియా ప్రతినిధి బృందంతో భేటీలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో సోలార్ విద్యుత్తు రంగం, డ్రైపోర్టుల నిర్మాణం, మురుగు నీటి శుద్ధి ప్లాంట్ల ఏర్పాటు, మహిళా పారిశ్రామికవేత్తలు, అంకుర సంస్థలకు విదేశాల్లో మార్కెంటింగ్ సౌకర్యం కల్పించే విషయాలను ఆయన వారితో చర్చించారు. తెలంగాణా మలేషియా దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్య సంబంధాలను మెరుగు పర్చడం, పామాయిల్ సేద్యంలో సహకరించడం, పర్యాటక రంగంలో పెట్టుబడులు, సహకారం లాంటి అంశాలను మంత్రులు ప్రతినిధి బృందానికి వివరించారు. వివిధ రంగాలకు చెందిన దాదాపు 20 మంది మలేషియా ప్రతినిధులు సమావేశంలో పాల్గొన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో కూడా ఇక్కడ అవకాశాలు సమృద్ధిగా ఉన్నాయని శ్రీధర్ బాబు ఈ సందర్భంగా వెల్లడించారు. హుసేన్ సాగర్ జలాశయంలో పూడికతీత, అందులోకి చేరుతున్న మురుగు నీటిని శుద్ధి చేయడంలో అత్యాధునిక సీవరేజ్ ప్లాంట్ల ఏర్పాటులో ప్రతినిధులు పాలు పంచుకోవాలని ఆయన కోరారు. రాష్ట్రంలో ఇప్పటికే ఒక డ్రై పోర్టు పనులు జరుగుతుండగా మరో రెండు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం సంకల్పించిందని ఆయన వెల్లడించారు. వాటి నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు. కిన్నెరసాని, శ్రీశైలం బ్యాక్ వాటర్స్ ను పర్యాటక ఆకర్షణీయ కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు రిసార్టులు నిర్మించాలని శ్రీధర్ బాబు సూచించారు. రాష్ట్రంలో 64 లక్షల మంది మహిళలు స్వయం సహాయక బృందాల సభ్యులుగా ఉన్నారని వారు తయారు చేసే ఉత్పత్తులకు మార్కెంటింగ్ సౌకర్యం కల్పించాలని కోరారు. మలేషియాలో తెలంగాణా ఉత్పత్తులను పరిచయం చేసేందుకు ఒక ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయాలన్న శ్రీధర్ బాబు ప్రతిపాదనకు ప్రతినిధులు సానుకూలంగా స్పందించారు. సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటు, ఇక్కడి ఉత్పత్తులకు మార్కెంటింగ్ కల్పించే విషయమై వి-హబ్ ఒప్పందం చేసుకోవడాన్ని శ్రీధర్ బాబు ప్రశంసించారు. సమావేశం ఏర్పాటులో కీలక పాత్ర పోయించిన మలేషియా తెలంగాణా అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్. తిరుపతి, ప్రధాన కార్యదర్శి సందీప్ గౌడ్, సలహాదారు అమర్నాథ్ గౌడ్ లను శ్రీధర్ బాబు అభినందించారు.

**పామాయిల్ విత్తనాలు అందించాలి..** వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ ప్రస్తుతం మలేషియా నుంచి పామాయిల్ మొలకలు దిగుమతి చేసుకుంటున్నామని, అలా కాకుండా విత్తనాలు సరఫరా చేయడం గానీ, ఇక్కడే నర్సరీ ఏర్పాటు చేయడానికి గాని ముందుకొస్తే సహకరిస్తామని తెలిపారు. ఎక్కువ ఎత్తు పెరగని, తక్కువ పొడవున్న ఆకులు ఉండే రకాలను అభివృద్ధి చేయాలని కోరారు. పామాయిల్ నుంచి ఉప ఉత్పత్తులను తయారు చేయడంలో సహకరించాలని తుమ్మల కోరారు. వచ్చే 4-5 సంవత్సరాల్లో పది లక్షల ఎకరాలకు పామాయిల్ సాగుని పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు వెల్లడించారు. 20 లక్షల ఎకరాల సాగుకు పనికొచ్చే భూములు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

# రాష్ట్ర పర్యాటకాభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తాం : ఏపీటీడీసీ ఛైర్మన్ నూకసాని బాలాజీ

- ఏపీటీడీసీ అధ్యక్షతన సమావేశమైన బోర్డు సభ్యులు.. వివిధ అంశాలపై సమీక్ష.. పలు తీర్మానాలకు ఆమోదం
- పర్యాటక రంగంలో రాష్ట్రాన్ని అగ్రప్రధాన నిలుపుతామని ముక్తకంఠంతో తెలిపిన బోర్డు సభ్యులు
- జీడీపీ పెంపు, ఉపాధి కల్పన, పర్యాటకులకు అందుబాటులోకి రూమ్స్ తీసుకురావడమే లక్ష్యంగా పని చేస్తామని వెల్లడి



**విజయవాడ,డిసెంబర్ 23 (వార్తాప్రభ) :** రాష్ట్ర పర్యాటకాభివృద్ధికి అహర్నిశలు కృషి చేసి ఆంధ్రప్రదేశ్ ను దేశంలోనే నంబర్ 1 గా తీర్చిదిద్దుతామని ఏపీటీడీసీ ఛైర్మన్ నూకసాని బాలాజీ వెల్లడించారు. సోమవారం విజయవాడ ఆటోనగర్ స్టాలిన్ బిల్డింగ్ 5వ అంతస్తులోని పర్యాటక శాఖ కార్యాలయంలో ఏపీటీడీసీ ఛైర్మన్ నూకసాని బాలాజీ అధ్యక్షతన బోర్డు సభ్యులు భేటీ అయి వివిధ అంశాలపై సమీక్షలు నిర్వహించి తీర్మానాలు ఆమోదించారు. ప్రధానంగా ఏపీ పర్యాటక అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేస్తున్న కృషికి ఈ సందర్భంగా బోర్డు సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. అభివృద్ధిదాయకమైన, వినూత్నమైన కొత్త టూరిజం పాలసీ-2024-29 ని రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కోసం ఆమోదించడం సంతోషంగా ఉందన్నారు. తద్వారా రాష్ట్ర పర్యాటక రంగం కొత్త పుంతలు తొక్కుతుందని బోర్డు సభ్యులు భావిస్తూ హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దార్శనికత, కృషికి సభ్యులు ధన్యవాదాలు తెలుపుతూ ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర పర్యాటకాభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తామని తీర్మానించారు. ముఖ్యంగా జీడీపీ పెంపు, ఉపాధి కల్పన, పర్యాటకులకు అందుబాటులోకి రూమ్స్ తీసుకురావడమే లక్ష్యంగా పని చేస్తామని బోర్డు సభ్యులు వెల్లడించారు.

# చాంపియన్లను తయారు చేయాలి

- నిఖత్ జరీన్ ఫౌండేషన్ ప్రారంభ వేడుకలో టీపీసీసీ మహేష్ కుమార్ గౌడ్
- జాతీయ పోటీల్లో స్వర్ణం సాధిస్తే లక్ష నగదు బహుమతి: నిఖత్




**హైదరాబాద్,డిసెంబర్ 23 (వార్తాప్రభ) :** నిజామాబాద్ బిడ్డ, భారత స్టార్ బాక్సర్, ఒలింపియన్ నిఖత్ జరీన్ తెలంగాణకు గర్వకారణమని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కొనియాడారు. కఠోర శ్రమ, పట్టుదల, కష్టంతో నిఖత్ ప్రపంచ చాంపియన్‌గా ఎదిగిందని చెప్పారు. సోమవారం నిఖత్ జరీన్ ఫౌండేషన్ ప్రారంభ వేడుకకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో మరింత మంది బాక్సింగ్ చాంపియన్లను తయారు చేయాలనే మంచి సంకల్పంతో నిఖత్ ముందుకు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అనంతరం నిఖత్ జరీన్ ఫౌండేషన్ లోగోను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాక్సింగ్ సంఘం అధ్యక్షుడు బాబురావు, ఒలింపిక్ సంఘం మాజీ కోశాధికారి మహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

**లక్ష నగదు బహుమతి: నిఖత్..** పేద, మధ్య తరగతి బాక్సర్లకు ఈ ఫౌండేషన్ ద్వారా తోడ్పాటు అందించనున్నామని నిఖత్ జరీన్ వెల్లడించింది. వచ్చే జాతీయ బాక్సింగ్ పోటీల్లో పతకాలు కొల్లగొట్టిన తెలంగాణ బాక్సర్లకు ఫౌండేషన్ ద్వారా నగదు బహుమతి అందించనున్నామని ఆమె తెలిపింది. స్వర్ణం గెలిచిన వారికి రూ.1 లక్ష, రజతం నెగ్గితే రూ.75 వేలు, కాంస్యం సాధిస్తే రూ.50 వేలు తన ఫౌండేషన్ నుంచి ప్రదానం చేస్తానని చెప్పింది. అలానే రాష్ట్రంలో విరివిగా బాక్సింగ్ పోటీలు నిర్వహించేందుకు కూడా కృషి చేస్తానని తెలిపింది.



జవహర్ నగర్ మున్సిపల్ పరిధిలోని 12వ డివిజన్ శ్రీరామ్ నగర్ కాలనీలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే ని పర్యవేక్షించిన జవహర్ నగర్ మేయర్ శాంతి కోటేష్ గౌడ్, సర్వేలో ఎటువంటి పొరపాట్లు లేకుండా చేసి త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. **జవహర్ నగర్, డిసెంబర్ 23:(వార్తా ప్రభ)**

# జాతీయ రైతు దినోత్సవం ..రైతే దేశానికి వెన్నుముక

రైతులను సన్మానించిన శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపల్ డి, వీరన్న



**భద్రాద్రి కొత్తగూడెం డిసెంబర్ 23 (వార్తా ప్రభ ప్రతినిధి)**సుజాతనగర్,రైతుల దినోత్సవం సందర్భంగా హౌసింగ్ బోర్డ్ కాలనీలోని శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ వీరన్న ఆధ్వర్యంలో రైతులను ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరైతుతన్నా కష్టానికి జీతం తెలియని ఒకే ఒకఉద్యోగి ఈ లోకంలో రైతు ఒక్కడే అని అన్నారు రైతు,సూర్యుడు రాక ముందు పొలం చేరి చుక్కలను చూచి గూటికి చేరి మట్టిని గెలిచి ముత్యపు గింజలు పండించి అన్న దాత వై ప్రజల ఆకలి తీర్చే ఓ రైతన్న క్షేమమే దేశానికి సౌభాగ్యం అన్నారు భోజనానికి ముందు అందరూ ఒక్కసారి ఇలా ప్రార్థించండి భగవంతుడా ఎవరికి పొలం నుండి నేను తినడానికి అన్నం వస్తుందో వారి ఇంట్లో పిల్లలు ఆకలితో పడుకునే పరిస్థితి రానీయకు తిండి లేకపోయినా మనిషి బ్రతుక లేడు నాలుగు గింజలు పండించే రైతు నాన అవస్థలు పెట్ట వద్దు అది భారత దేశానికి అంత మంచిది కాదు మనది రైతు దేశం ఆకలి తీర్చే వాడు దేవుడైతే ధాన్యాన్ని పండించే వాడు రైతే అదేవుళ్ళకే దేవుడు అని అన్నారుఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ కవిత జ్యోతి ఉపాధ్యాయిని ఉపాధ్యాయ విద్యార్థులు పాల్గొన్నారు

# ఘనంగా బిజెపి దుండిగల్ మున్సిపల్ అధ్యక్షులు అనబోయిన మల్లేష్ యాదవ్ జన్మదిన వేడుకలు

-జన్మదిన వేడుకల్లో పాల్గొన్న బిజెపి సీనియర్ నాయకులు డాక్టర్ ఎస్ మల్లారెడ్డి



**దుండిగల్ డిసెంబర్ 23 (వార్తాప్రభ)** : బిజెపి దుండిగల్ మున్సిపల్ అధ్యక్షులు అనబోయిన మల్లేష్ యాదవ్ జన్మదిన వేడుకలు ఆదివారం గండి మైసమ్మ లోని ఆయన కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ జన్మ దిన వేడుకలకు బిజెపి సీనియర్ నాయకులు డాక్టర్ ఎస్ మల్లారెడ్డి, శ్రీశైలం యాదవ్, బిజెపి నాయకులు పీసరి కృష్ణారెడ్డి, రాజశేఖర్ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మల్లేష్ యాదవ్ తొ కేక్ కట్ చేయించారు. అనంతరం ఆయనను శాలువాలతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన జన్మదినం సందర్భంగా మల్లేష్ యాదవ్ మహిళలకు చీరలను, పురుషులకు చొక్కాలను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో బిజెపి దుండిగల్ మహిళా మోర్చా అధ్యక్షురాలు నడికట్ల రోజా, రెడ్డం రాజేశ్వరి, నరసింహ చారి, వెంకటేష్ నాయక్, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, ఆయన కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ పై అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలకు ఆయన వెంటనే రాజీనామా చేయాలి

● కుత్బుల్లాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హనుమంత్ రెడ్డి డిమాండ్



**నిజాంపేట్ డిసెంబర్ 23 (వార్తాప్రభ)** : కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురించి చేసినటువంటి అనుచిత వ్యాఖ్యల పై ఖండిస్తూ సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్‌ను కించపరిచేలా దేశ ప్రజల మనోభావాలను దెబ్బతీసిన అమిత్ షా చేసిన వ్యాఖ్యలను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అంబేద్కర్‌ను అవమానిస్తే దేశం సహించబోదన్నారు. అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షా క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. మతోన్మాద మంత్రికి బుద్ధి ప్రసాదించాలని ఆయన ఎద్దేవా చేశారు. దేశానికి దిశా నిర్దేశం చేసిన అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. వెంటనే బేషరతుగా క్షమాపణ చెప్పి తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా దళిత సేన అధ్యక్షులు డా ఎం అవిజె జేమ్స్, డీసీసీ ఉపాధ్యక్షులు దమ్మని శ్రవణ్ కుమార్ ముదిరాజ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి, గడ్డం రాజేందర్ రెడ్డి, కోలన్ రాజశేఖర్ రెడ్డి, 129 డివిజన్ మాజీ కార్పొరేటర్ పాల క్రిష్ణ, బహదురుపల్లి మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షులు బేకు శ్రీనివాస్, సోమన్నగారి శ్రీధర్ రెడ్డి, గణేష్, పందరి రావు, ఎండి లాయక్, సంతోష్ ముదిరాజ్, ఇరుగు రాధాక్రిష్ణ ,జెస్సీ పల్, ప్రేమ్ సాగర్, శ్రీశైలం యాదవ్, పుల్లెం రాజు, సంపంగి వెంకటేష్, షఫీ, భాస్కర్ రెడ్డి, రాజు చారి, పద్మ రావు, శ్రీనివాస్ గుప్తా, సురేందర్ రెడ్డి, అజయ్, గఫ్ఫార్, రవీందర్ నాయక్, అజిమ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ కొంగు బంగారం.. సింగరేణి నల్ల బంగారం..!!

● దేశానికి వెలుగులు పంచుతున్నది సింగరేణి ● చెమట చిందిస్తూ బొగ్గు ఉత్పత్తి చేస్తున్నది కార్మిక యంత్రాంగం ● సేఫ్టీ, ప్రొడక్షన్ సింగరేణి కంపెనీకి రెండు కళ్ళు ● ఒకే లక్ష్యం.. ఒకే గమ్యం.. ఒకే కుటుంబం.. సింగరేణి నినాదం ● అంగరంగ వైభవంగా సింగరేణి డే వేడుకలు ● డిస్కో లైట్ల వెలుగులో మెరిసిన సాంస్కృతిక కార్యక్రమాలు ● ఫుడ్ లవర్స్ కోసం "వేడి వేడి స్నాక్స్ స్టాల్స్" ● సింగరేణి ఆర్జీవన్ ఏరియా జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్





**పెద్దపల్లి/ గోదావరిఖని: డిసెంబర్ 23 (వార్తాప్రభ ప్రతినిధి)**తెలంగాణ కొంగు బంగారం.. సింగరేణి నల్ల బంగారం అని ప్రశంసించారు సింగరేణి ఆర్జీవన్ ఏరియా జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్. ఈ మేరకు సోమవారం సింగరేణి దినోత్సవం సందర్భంగా జిఎం కార్యాలయంలో సింగరేణి జెండా ఎగురవేసి సింగరేణి అధికారులకు, ఉద్యోగులకు, కార్మికులకు, కార్మిక కుటుంబాలకు సింగరేణి డే శుభాకాంక్షలు తెలిపారు మేనేజర్ లలిత్ కుమార్. సోమవారం ఉదయం బైక్ ర్యాలీ నిర్వహించిన అనంతరం గోదావరిఖని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో గ్యాస్ బెలూన్లను ఆకాశంలోకి ఎగురవేసి సింగరేణి గీతాన్ని ఆలపించారు. అలాగే స్టేడియంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ప్రారంభించారు. మీడియా సమావేశాన్ని సైతం ఏర్పాటు చేసి వేడుకలను విజయవంతం చేయాలి అని కోరారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ.... దేశానికి వెలుగులు పంచుతున్నది సింగరేణి అని అన్నారు. చెమట చిందిస్తూ బొగ్గు ఉత్పత్తి చేస్తున్నది కార్మిక యంత్రాంగం అని తెలిపారు. ఓపెన్ కాస్టుల ద్వారా నిర్దేశిత బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధిస్తున్నమని, అండర్ గ్రౌండ్ మైనింగ్ ప్రొడక్షన్ సైతం టార్గెట్ రీచ్ కావడం కోసం విశిష్ట ప్రణాళికలను రచిస్తున్నట్లు అందుకు అనుగుణంగా విధులను నిర్వర్తిస్తున్నట్లు తెలిపారు. ఒకే లక్ష్యం.. ఒకే గమ్యం.. ఒకే కుటుంబం.. సింగరేణి నినాదం అని తెలిపారు. సేఫ్టీ, ప్రొడక్షన్ సింగరేణి కంపెనీకి రెండు కళ్ళు అని అభివర్ణించారు. అంగరంగ వైభవంగా సింగరేణి డే వేడుకలు నిర్వహించడం సంతోషం కలిగిస్తున్నదని అన్నారు. డిస్కో లైట్ల వెలుగులో సాంస్కృతిక కార్యక్రమాలు చూపర్లను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఫుడ్ లవర్స్ కోసం వేడి వేడి స్నాక్స్ స్టాల్స్ సైతం వేడుకలలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ డిప్యూటీ జనరల్ మేనేజర్ కిరణ్ బాబు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ హనుమంతరావు, ఫారెస్ట్రీ విభాగం ఆఫీసర్ కర్ణ నాయక్, గుర్తింపు సంఘం నాయకులు, అధిక సంఖ్యలో సింగరేణి అధికారులు, కార్మికులు, కార్మిక కుటుంబాలు పాల్గొన్నారు.



# నిస్వార్థంతో చేసే ప్రతి పనికి... ప్రతిఫలం లభిస్తుంది

● షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే ఎల్గనమోని అంజయ్య యాదవ్ ● అంతర్జాతీయ 'సేవా రత్న' అవార్డు గ్రహీత నడికూడ రఘునాథ్ యాదవ్ ను సన్మానించిన యాదవ సంఘం నాయకులు



**షాద్ నగర్, డిసెంబర్ 23 (వార్తా ప్రభ ప్రతినిధి)** సహృదయంతో, నిస్వార్థంగా ఇతరులకు మేలు చేసే విధంగా ఏ పని చేసినా ప్రతిఫలం దానంతటదే వస్తుందని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే ఎల్గనమోని అంజయ్య యాదవ్ అన్నారు. ఈ నెల 15వ తారీఖున ఢిల్లీలో అంతర్జాతీయ సేవా రత్న అవార్డు అందుకున్న నడికూడ రఘునాథ్ యాదవ్ ను, ఈరోజు అఖిలభారత యాదవ మహాసభ షాద్ నగర్ తాలుకా ఆధ్వర్యంలో, స్థానిక మా కన్వెన్షన్ హాల్లో జరిగిన సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా షాద్ నగర్ మాజీ శాసనసభ్యులు ఎల్గనమోని అంజయ్య యాదవ్ విచ్చేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎల్గనమోని అంజయ్య యాదవ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సమాజంలో పేద బడుగు బలహీన వర్గాలకు మరియు చదువుపై శ్రద్ధ ఉండి ఆర్థిక స్థోమత లేని వాళ్లకు, చేసే సహాయం లోనే మానవత్వం, దైవగుణం ఉంటుందన్నారు. అంతర్జాతీయ సేవారత్న అవార్డు రావడం పట్ల ఆయన రఘునాథ్ యాదవ్ ఆయన అభినందించారు. యాదవులు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని కోరారు. అదేవిధంగా పలువురు యాదవ సంఘం నాయకులు మాట్లాడుతూ రఘునాథ్ యాదవ్ నియోజకవర్గంలో యాదవ సంగం బలోపేతానికి ఎంతో కృషి చేస్తున్నారని, పేదవారికి తనకు తోచిన సహాయం చేస్తూ అండగా నిలబడుతున్నారని అన్నారు. ఆయన సేవలకు గుర్తుగా అంతర్జాతీయ స్థాయిలో ఇలాంటి సేవారత్న అవార్డు రావడం మన షాద్ నగర్ ప్రాంతానికి ఎంతో గర్వకారణమని, వీరి యొక్క సేవలు రాబోయే రోజుల్లో మరెంతగానో చేయాలని, అదేవిధంగా సేవ చేస్తున్న ప్రతి ఒక్కరికి, రాబోయే రోజుల్లో మంచి భవిష్యత్తు కూడా ఉంటదని అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత యాదవ మహాసభ షాద్ నగర్ తాలూకా అధ్యక్షుడు షాబాద్ మల్లేష్ యాదవ్, పట్టణ అధ్యక్షుడు నక్క బాల్ రాజ్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు బాతుకు దేవేందర్ యాదవ్, పద్మారం వెంకటేష్ యాదవ్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ నటరాజన్, తాలూకా యువత అధ్యక్షుడు ఎంబడి అంజి యాదవ్, ఆలుగడ్డ ప్రవీణ్ యాదవ్, చౌదరిగూడ మండల అధ్యక్షుడు శేఖర్ యాదవ్, నడికూడ సత్యానారాయణ యాదవ్, నడికూడ ఆంజనేయులు యాదవ్, ప్రభుత్వ న్యాయవాది అంజయ్య యాదవ్, మాజీ సర్పంచులు ఎల్గనమోని శ్రీనివాస్ యాదవ్, బద్దుల శ్రీశైలం యాదవ్, గోద మాధవులు యాదవ్, మెండే కృష్ణ యాదవ్, దొంద్ర ప్రవీణ్ యాదవ్, పోచమోని రమేష్ యాదవ్, భువనగిరి రఘు యాదవ్, ఎంబడి అనిల్ యాదవ్,అన్నారం మల్లయ్య యాదవ్, రామకృష్ణ యాదవ్, మురళి యాదవ్, పాండు యాదవ్, నడికూడ అశోక్ యాదవ్, నడికూడ సంతోష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి-జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 23 (వార్తా ప్రభ ప్రతినిధి)**జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి అధికారులు పూర్తిస్థాయిలో సహకరించి టీఎస-ఐపాస్, టీప్రైడ్ కింద అర్హమైన పరిశ్రమలకు ఏ మాత్రం ఆలస్యం చేయకుండా అనుమతులు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు.సోమవారం క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ అధ్యక్షతన టీఎస్ -ఐపాస్, జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశాన్ని అధికారులతో కలిసి నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. పరిశ్రమల స్థాపనకు జిల్లా ఎంతో అనుకూలంగా ఉందని, దీంతో పెట్టుబడులు పెట్టి పరిశ్రమలను స్థాపించేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారన్నారు. వారికి అన్ని రకాల అర్హతలుంటే త్వరితగతిన అనుమతులివ్వాలని సూచించారు. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా టీఎస్ -ఐపాస్, టీప్రైడ్ కింద పీఎం ఈజిపి, పీఎం ఎఫ్ఎంఈ, ముద్ర రుణాలు వంటి పథకాలు మరియు డీఆర్డీఏ ద్వారా మహిళలను పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా పరిశ్రమలు స్థాపించాలన్నారు. టీ ప్రైడ్ పథకం ద్వారా 35% మరియు 45% సబ్సిడీ పొందవచ్చు అన్నారు.అలాగే టీఎస్ ఐ-పాస్ కింద పరిశ్రమలకు కావాల్సిన వివిధ అనుమతులు మంజూరు, పురోగతిని కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలో మినీ రైస్ మిల్ లు, చేపల పెంపక యూనిట్లు, ఆయిల్ ఫార్మ్స్, మేజ్ పరిశ్రమలు, కులవృత్తులకు చేయూత, రవాణా వాహనాలు తదితర పరిశ్రమంలో జిల్లా లో ఏర్పాటు చెయ్యాలని తద్వారా గిరిజనులు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలన్నారు. అదేవిధంగా అశ్వాపురం భారజాల కర్మాగారం అణు జల ఉత్పత్తి అనంతరం మిగిలిన నీటిని వృధాగా వదిలేస్తున్నారని, ఆ నీటిలో ఎంతో పోషక విలువలతో కూడుకుని ఉంటాయి కాబట్టి ఆ నీటి ఉపయోగంతో మినరల్ వాటర్ ప్లాంటును స్థాపించడం ద్వారా స్థానిక గిరిజనులు అభివృద్ధి చెందవచ్చు అన్నారు. కర్మాగారంలో ఫ్లై యాష్ ను ఉపయోగంతో ఇటుకల తయారీ పరిశ్రమలను నెలకొల్పటానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం గిరిజనులకు అందించే రుణాల పైన అవగాహన కల్పించాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి తిరుపతయ్య, ఐపిఓ పృథ్వీ, జిల్లా ఫైర్ అధికారి క్రాంతి కుమార్, జిల్లా మైనింగ్ అధికారి దినేష్, ఎల్ డి ఎం రామ్ రెడ్డి, గ్రౌండ్ వాటర్ డిపార్ట్మెంట్ అధికారి రమేష్ మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# " ఘనంగా అయ్యప్ప స్వాముల మహా పడిపూజ"



**అడ్డగూడూరు: డిసెంబర్ 23 (వార్త ప్రభ )**యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల కేంద్రంలో శుక్రవారం కన్నె స్వామి బండి మధు స్వగృహం నందు దాసరి వీరన్న గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప పడిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి అయ్యప్ప గీతాలపన చేశారు . ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్

# పొలంలో వరి నాటు వేసిన మనసున్న మనాలి!!

● పాలకుర్తి మహిళ రైతు కూలీలతో ఆప్యాయ పలకరింపు ● ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అన్ని వేళల్లో ఆదుకునే మీ సోదరుడు ● మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సేవా సమితి అధ్యక్షురాలు మనాలి రాజ్ ఠాకూర్



**పెద్దపల్లి/ రామగుండం: డిసెంబర్ 23 (వార్తాప్రభ ప్రతినిధి)** రామగుండం ఆడబిడ్డగా, మనసున్న మహారాణిగా రామగుండం నియోజకవర్గం ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానాన్ని ఆక్రమించిన మనాలి రాజ్ ఠాకూర్ సోమవారం పాలకుర్తి గ్రామంలోని పొలాల్లో సరదాగా మహిళా రైతు కూలీలతో కలిసి వరి నాటు వేశారు. రైతు కూలీలు ఆలకించిన పాటను పాడుతూ ఆప్యాయంగా పలకరిస్తూ వారితో సరదాగా కాసేపు గడిపారు. ఈ సందర్భంగా ఆమె వారికి భరోసానిచ్చారు. అన్ని వేళల్లో ఆదుకునే మీ సోదరుడుగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ శాసనసభ సమావేశాల్లో నియోజకవర్గ అభివృద్ధి కోసం, కాంట్రాక్టు కార్మికుల వేతన పెంపు కోసం శక్తికి మించిన కృషి చేస్తున్నారని తెలిపారు. వ్యవసాయ రంగానికి పెద్ద పీఠ వేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం సన్న వడ్లకు క్వింటాల్కు 500 బోనాల సంబంధించి రైతుల కళ్ళల్లో ఆనందం చూశారు అని తెలిపారు. రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ చేశారని సంతోషం వ్యక్తం చేశారు. వ్యవసాయ కూలీలకు ఎలాంటి సమస్య తలెత్తిన, ఇబ్బందులు ఉన్న తనను నేరుగా సంప్రదించవచ్చు అని సూచించారు.

# దేశానికి వెన్నెముక రైతన్న!!

● మోడీ పాలనలో రైతు సంక్షేమానికి పెద్దపీట
● రైతులను సన్మానించుకోవడం మన బాధ్యత
● మగువ లయన్స్ క్లబ్ బాధ్యులు సోమారపు లావణ్య





**పెద్దపల్లి/ గోదావరిఖని: డిసెంబర్ 23 (వార్తాప్రభ ప్రతినిధి)**దేశానికి వెన్నెముక రైతన్న అని కొనియాడారు రామగుండం మగువ లయన్స్ క్లబ్ బాధ్యులు సోమారపు లావణ్య. ఈ మేరకు సోమవారం జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా రైతులను ఘనంగా సన్మానించారు లయన్స్ క్లబ్ సభ్యులు. ప్రెసిడెంట్ గాలి సునీత ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లావణ్య హాజరై పాలకుర్తి మండల రైతులను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..... మోడీ పాలనలో రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ముందుకు సాగుతున్నారని తెలిపారు. రైతులను సన్మానించుకోవడం మన బాధ్యత అని అన్నారు. చేతివేళ్లు నోట్లోకి వెళ్లడానికి అతి ముఖ్య కారకులైన రైతులను ఆదుకోవడం ప్రభుత్వం బాధ్యత అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు స్వరూప, రైతులు మల్లేష్, సాయి, లక్ష్మణ్, రామస్వామి, శ్రీనివాస్, కొమురయ్య, గట్టయ్య, సత్తయ్య, కిష్టయ్య, సతీష్, రమేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు

# కేసీఆర్ నగర్ నూతన అధ్యక్షునిగా పల్లపు శేఖర్ నియామకం

**జవహర్ నగర్, డిసెంబర్, 23:(వార్తా ప్రభ)**జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ 18 వ డివిజన్ లోని కేసీఆర్ నగర్ లో నూతన కమిటీ నిర్మాణం జరిగింది. ఈ సందర్భంగా కాలనీ వాసులు పల్లపు శేఖర్ ను అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జవహర్ నగర్ కార్పొరేషన్ మేయర్ శాంతి కోటేష్ గౌడ్ హాజరై నూతనంగా ఎన్నికైన అధ్యక్షున్ని కమిటీ సభ్యులను శాలువాలతో సత్కరించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. కాలనీలోని సమస్యల పరిష్కారానికి, అభివృద్ధికి తనవంతు కృషిచేస్తానని తెలిపారు. నూతన కమిటీ లో గౌరవ అధ్యక్షులుగా రాములు గౌడ్, ఉపాధ్యక్షులు బాలు నాయక్, మహమ్మద్ అక్బర్, ప్రధాన కార్యదర్శిగా దేవులపల్లి రాజమౌళి, సహాయ కార్యదర్శులు జేమ్స్, బి. నగేష్, కోశాధికారిగా గుడ్డు కుశ్వా, సహాయ కోశాధికారిగా వెంకటేష్, ముఖ్య సలహాదారులుగా పి అంబాజీ, కె.మోహన్ రావు, పి.డేవిడ్ రాజ్, నరహరి, ఐలయ్య, నర్సింగ రావు,ప్రచార కార్యదర్శిగా జి చంద్రశేఖర్, యూత్ కార్యదర్శిగా సీ ఎచ్ రామకృష్ణ, యూత్ సహాయ కార్యదర్శిగా సుమన్ ను ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులు గా లక్ష్మీకాంత్, భగవాన్ సింగ్, సంతోష్, రవీందర్, మహేష్, రవీందర్ యాదవ్, నాగరాజు, అశోక్ బిశ్వాస్, నరసింహ, మహేష్, కృపాకర్ లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు ప్రజలు పాల్గొన్నారు



# ఎడిటోరియల్

## సీనియర్లకు గ్రీన్ సిగ్నల్ ఇస్తున్న జగన్!

వైసీపీ అధినేత జగన్ తన రాజకీయ వ్యూహాలను మారుస్తున్నారు. 2027లో ఎన్నికలు జరిగినా లేక 2029లో జరిగినా కూడా కొత్త టీం తోనే ఎన్నికలకు వెళ్లాలని చూస్తున్నారు అని అంటున్నారు. ప్రస్తుతం పార్టీలో ఉన్న సీనియర్లను వారి అనుభవాలను వాడుకుంటూనే కొత్త వారికి యంగ్ లీడర్స్ కి చాన్స్ ఇవ్వాలని చూస్తున్నారు అని అంటున్నారు ఆ విధంగా సీనియర్ నేతలు కూడా జగన్ కి వినతి చేస్తున్నారు అని అంటున్నారు. తమ వారసులకు టికెట్ ఇస్తే తాము వెనక ఉండి రాజకీయ శిక్షణ ఇస్తామని గెలిపించుకుంటామని చెబుతున్నారు. నిజానికి 2024లోనే ఇదంతా జరగాలి. కానీ జగన్ ఒప్పుకోలేదు. ఇపుడు అది సాకారం అవుతోంది అంటున్నారు. శ్రీకాకుళం నుంచే దానికి శ్రీకారం చుడుతున్నారు అని అంటున్నారు. ధర్మాన బ్రదర్స్ ఇద్దరూ రాజకీయాల నుంచి తప్పుకుని తమ వారసులను రంగంలోకి దించుతారు అని అంటున్నారు. దానికి జగన్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని అంటున్నారు. శ్రీకాకుళం సీటులో ధర్మాన ప్రసాదరావు తన కుమారుడు రాం మనోహర్ నాయుడిని ముందుకు తెస్తున్నారు. అలాగే నరసన్నపేట నుంచి తన కుమారుడు క్రిష్ణ చైతన్యను ధర్మాన క్రిష్ణ దాస్ ముందుకు తెస్తున్నారు. వీరికే పార్టీ బాధ్యతలు తొందరలో అప్పగిస్తారు అని అంటున్నారు. అలాగే పాతపట్నం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి కుమారుడిని రంగంలోకి తీసుకుని రావాలని చూస్తున్నారు. మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం కుమారుడి కోసం కూడా ప్రయత్నాలు జరుగుతున్నాయని అంటున్నారు. విజయనగరంలో బొత్స సత్యనారాయణ కుమారుడికి చీపురుపల్లి బాధ్యతలు ఇస్తారని అంటున్నారు. విజయనగరంలో మాజీ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి కుమార్తె శ్రావణికి ఇన్చార్జి బాధ్యతలు ఇస్తారా అన్న చర్చ కూడా ఉంది. అలాగే బొబ్బిలి, సాలూరులలో కూడా కొత్త ముఖాలను తెస్తారని అంటున్నారు. విశాఖలో చూసినా సీనియర్ నేతల స్థానంలో కొత్త వారికి లేదా వారసులకు అవకాశం ఇస్తారని అంటున్నారు. అయితే సీనియర్లు పార్టీ కోసం పనిచేయాలని అధినాయకత్వం సూచించే అవకాశం ఉంది అని అంటున్నారు అందుకే భూమన కరుణాకరరెడ్డి, పేర్ని నాని వంటి వారు గట్టిగా పనిచేస్తున్నారని చెబుతున్నారు. ఇదే విధంగా మరింత మంది సీనియర్ నేతలకు కూడా వారసుల విషయంలో గ్రీన్ సిగ్నల్ లభించినట్లుగా చెబుతున్నారు. మొత్తానికి బలంగా సీనియర్లు ఉన్న చోట వారసులను దించడం, లేని చోట కొత్త వారికి చాన్స్ ఇవ్వడం ద్వారా వైసీపీ పార్టీకి కొత్త నెత్తురు ఎక్కించాలని చూస్తోంది అంటున్నారు. మరి ఈ ప్రయోగం ఏ మేరకు ఫలిస్తుందో చూడాల్సి ఉందని అంటున్నారు.

# దూర ప్రాంతాల నుండి వస్తున్న భవానీ లకు సేవలు చేయడం పూర్వ జన్మ సుకృతం

● భవానీలకు పులిహోర, పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేసిన వేముల సుబ్బారావు బాలరాధ దంపతులు అభినందనీయులు ● కొత్తపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ కొండలరావు



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)**బెజవాడ కనకదుర్గమ్మ దర్శనానికి, భవానీ దీక్షలు విరమణ కి వస్తున్న వారికి సేవలు చేయడం పూర్వజన్మ సుకృతమని కొత్తపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ కొండలరావు అన్నారు.



అలాగే ఈ కార్యక్రమంలో పండ్లు, పులిహోర, యాపిల్స్,బిస్కెట్లు పంపిణీ చేసిన వేముల సుబ్బారావు, బాలరాధ దంపతులు అభినందనీయులని ఆయన అన్నారు. ఆదివారం ఉదయం మిల్క్ ఫ్యాక్టరీ సమీపంలోని శ్రీ విజయదుర్గా రామలింగేశ్వర పంచముఖ ఆంజనేయ స్వామి వారి దేవస్థానం మెట్లు వద్ద అస్త్ర అపార్ట్మెంట్ నివాసులు వేముల సుబ్బారావు బాలరాధ దంపతులు ఆధ్వర్యంలో భవానీ లకు పులిహోర, పండ్లు పంపిణీ కార్యక్రమంలో సి ఐ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన చేతులు మీదుగా ఈ కార్యక్రమం ప్రారంభించారు. వందలాది మంది భక్తులకు, భవానీలకు చేపట్టిన ఈ పంపిణీ కార్యక్రమంలో శ్రీ విజయ దుర్గా రామలింగేశ్వర పంచముఖ ఆంజనేయ స్వామి దేవస్థానం అర్చకులు చింతలపాటి పవన్ కుమార్,వేముల కృష్ణ కార్తీక్ ,సీనియర్ జర్నలిస్టు యేమినేని వెంకట రమణ, అపార్ట్మెంట్ వాసులు బి శ్రీనివాస్, ఎన్ రవికుమార్, బి బ్రహ్మానందం, జి వెంకటేస్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఈనాడు స్పోర్ట్స్ లీగ్ ను ప్రారంభించిన నగర పోలీస్ కమీషనర్ ఎస్. వి. రాజ శేఖర బాబు





**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఈనాడు సంస్థ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉమ్మడి కృష్ణాజిల్లా ఈనాడు స్పోర్ట్స్ లీగ్ కార్యక్రమం. ఈ స్పోర్ట్స్ లీగ్ నందు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా క్రికెట్,చెస్,కోకో పోటీలు జరగనున్నాయి. స్థానికంగా గెలిచిన జట్లు ..రీజినల్ ,రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొంటారు. ఈ స్పోర్ట్స్ లీగ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు పాల్గొన్నారు. ఈ క్రమంలో కానూరు కెసిపి సిద్దార్ధ పబ్లిక్ స్కూల్ లో ఏర్పాటు చేసిన క్రికెట్ మ్యాచ్ ను ప్రారంబించారు. ఈ సందర్భంగా ఇరుజట్ల క్రీడాకారులకు అభినందనలు తెలియజేసారు. అనంతరం నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు మాట్లాడుతూ...... విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు కూడా అవసరం, యువకులకు క్రీడలు ఉత్సాహాన్ని ,ఆరోగ్యాన్ని ఇస్తాయి, ఈనాడు సంస్థ జర్నలిజంతో పాటు పలు సేవా కార్యాక్రమాలను సైతం నిర్వహించడం అనేది అభినందనీయం అని తెలియజేసారు.

# ప్రజా ఉద్యమాలకు శ్రీకారం చుట్టండి.

● సిపిఐ శత జయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి. ● అంబేద్కర్ నీ కించపరిచిన అమిత్ షా దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలి. ● ఎన్నికల వాగ్దానాలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలం ● . ఇళ్ల స్థలాలు సాధన కై జనవరి 2 నుండి 10 వరకు ఆందోళనలు ● సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ.



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)**డిసెంబర్ 26 ,2024 నుండి 2025 డిసెంబర్ 26 వరకు జరుగుతున్న భారత కమ్యునిస్టు పార్టీ సిపిఐ శత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని,పార్లమెంట్ లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ నీ కించ పరిచేలా వాఖ్యలు చేసిన దేశ హోం మంత్రి అమిత్ షా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ డిమాండ్ చేశారు. సిపిఐ ఎన్టీఆర్ జిల్లా సమితి సమావేశం విజయవాడ దాసరి భవన్ లో జరిగింది.ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ సుదీర్ఘ ఉద్యమాల పోరాట చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ శత జయంతి ఉత్సవాలను వాడవాడలా ఘనంగా నిర్వహించాలని దేశ రాజ్యాంగ పరిరక్షణ కోసం, లౌకిక వ్యవస్థ రక్షణకోసం మతోన్మాదులు నుండి దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరి మీద ఉందని అన్నారు.మోడీ ప్రభుత్వం అంబాని,అధాని లకు తొత్తులా వ్యవహరిస్తుందని అదానీ పై అమెరికా కోర్టులో కేసు నమోదు ఆయినా అదానిని కాపాడేందుకు మోడీ విశ్వ ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు.మతోన్మాదులు కు వ్యతిరేకంగా రాజ్యాంగ పరిరక్షణ కోసం, అవినీతి కి వ్యతిరేకంగా కార్పొరేట్ ల నల్ల ధనాన్ని ప్రజలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో ఎన్నిక వాగ్దానాలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలం చెందిందని ఎన్నికల హామీ ప్రకారం గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు ఇళ్ళ స్థలాలు ఇచ్చి నిర్మాణానికి 2.50 లక్షలు ప్రభుత్వ సహాయం చేయాలని జనవరి 2 నుండి 10 వరకు పెద్ద ఎత్తున ప్రజల్లోకి వెళ్లాలని పిలుపు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్, జిల్లా సహాయ కార్యదర్శి బుడ్డి రమేష్,నగర కార్యదర్శి జికోటేశ్వరరావు,కార్యదర్శి వర్గ సభ్యులు చుండూరు సుబ్బారావు, తూము కృష్ణయ్య, సిహెచ్ కోటేశ్వర రావు,కార్యవర్గ సభ్యులు బుట్టి రాయప్ప, ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు పరుచూరి రాజేంద్ర బాబు,నగర సహాయ కార్యదర్శులు లంకా దుర్గారావు, పంచదార్ల దుర్గాంబ,నక్కా వీరభద్ర రావు, అంబోజీ శివాజీ,కొట్టు రమణ,షేక్ మీరా, తాడి పైడియ్య, లంకా గోవింద రాజులు,ఎస్ కే శుభనీ,కారేపూ కార్తీక్, మందగల్ల సాయి కుమార్, పెయ్యాల పృథ్వి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవిద్యాంజలి హైస్కూల్ లో జాతీయ గణిత దినోత్సవ వేడుకలు




**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 23 (వార్తా ప్రభ ప్రతినిధి)** గణితశాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ పుట్టినరోజు సందర్భంగా శ్రీవిద్యాంజలి హైస్కూల్ నందు జాతీయ గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా జరిపినట్లు ప్రిన్సిపాల్ వుప్పాల శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా గణిత అధ్యాపకులు పి సుధీర్ కుమార్ మరియు శ్రీమతి కతారి జ్యోత్స లను ఘనంగా సత్కరించారు.ఈ సందర్భం లో భాగంగా విద్యార్థులకు గణితం లో క్విజ్ పోటీలు, ప్రాజెక్ట్ వర్క్ లలో పోటీలు నిర్వహించిన విజేతలకు మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. అలాగే రామానుజన్ జీవిత చరిత్రలో కొన్ని ముఖ్య సంఘటనలు గురించి మాథ్స్ మాస్టర్ సుధీర్కుమార్ వివరించగా, శ్రీమతి కతారి జ్యోత్స మాట్లాడుతూ గణితం మనజీవితంలో ఎంతో ప్రాధాన్యత సంతరించుకున్నదని, గణితం లో ప్రావీణ్యం సంపాదించిన వారు ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమం లోవిద్యాంజలి విద్యార్థులు, టీచర్లు పాల్గొని విజయవంతంగా నిర్వహించారు.

# సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న జాయింట్ కలెక్టర్



**మచిలిపట్నం డిసెంబర్ 23 (వార్తా ప్రభ ప్రతినిధి)** జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా పరిషత్ మీటింగ్ హాలులో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ ఈ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి, క్యాండిల్ లైటింగ్ సర్వీస్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు యొక్క శక్తివంతమైన త్యాగం కరుణ ద్వారా దైవిక సహాయం పొందగలమని అన్నారు.స్థానిక సంఘ సభ్యులు క్రిస్మస్ గేయాలు ఆలపించారు. తొలుత జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి అబ్దుల్ రబ్బాని స్వాగతం పలికి, అనంతరం వందన సమర్పణ గావించారు. ఈ కార్యక్రమంలో దైవజనులు ఐపీసీ కరుణ్ కుమార్ అధ్యక్షత వహించగా, దైవజనులు అప్పికట్ల జాషువా, సురేష్ ఐ వి ఎం, డాక్టర్ కిరణ్ పాల్, సుదర్శన్ మోజస్, సుకుమార్ తదితరులు పాల్గొని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.

# నియోజకవర్గ పరిధుల్లోని గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా ఎన్డీయే కూటమి ప్రభుత్వ పాలన

## మైలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్





**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గంలో వున్న పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా ఎన్డీయే కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని మైలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ అన్నారు. విజయవాడ గొల్లపూడి పంచాయతీ పరిధిలోని చనమోలు వెంకట్రావు ఫ్లైఓవర్ దిగువ పడమర నుండి సాయి అమరావతి హైట్స్ అపార్ట్మెంట్ వరకు ఎంపీపీ జిపి జి ఎఫ్ 45 లక్షల నిధులతో రోడ్డు నిర్మాణం కొరకు మైలవరం నియోజకవర్గం శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ సోమవారం శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి బొమ్మసాని సుబ్బారావు , జడ్పిటిసి కాకర్లమూడి సువర్ణ రాజు , ఎంపీపీ చెన్ను ప్రసన్నకుమారి,పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సాయి అమరావతి హైట్స్ ప్రెసిడెంట్ వాండ్రాసి సూర్యప్రకాశరావు, సెక్రటరీ ఇమ్మంది ఉమా శంకర్ ,విగ్నేష్ హైట్స్ ప్రెసిడెంట్ అయ్యల సోమయాజులు , సెక్రటరీ తాత లక్ష్మీనారాయణ రావు, అస్త్ర అపార్ట్మెంట్ ప్రెసిడెంట్ యేమినేని వెంకట రమణ , సెక్రటరీ బోలిశెట్టి బ్రహ్మానందం, తదితరులు పాల్గొన్నారు. కాగా అపార్ట్మెంట్ సభ్యులందరూ తమకు మంచినీటి సదుపాయాన్ని కల్పించమని ఎమ్మెల్యే కి వినతిపత్రం అందజేశారు. తామంతా బోరు పంపుల్లో నీరు తాగుతున్నామని, ఆ నీరు సరిపడక అనారోగ్యంతో బాధపడుతున్నామని ఆయనకు వివరించారు. దానికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి పది రోజుల్లో దీనికి పరిష్కారం చూపుతాయని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా వాండ్రాసి సూర్య ప్రకాశరావు ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ని శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు ఉన్నత అధికారులు, అపార్ట్మెంట్స్ వాసులు పాల్గొన్నారు.

# దేవకి వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న బైరెడ్డి, దారపనేని



**కనిగిరి డిసెంబర్ 23 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ చిన్ననాటి మిత్రులు భాగ్యలక్ష్మి మెడికల్ అండ్ ఫ్యాన్సీ ప్రోప్రయిటర్ దేవకి ఆంజనేయులు, శ్రీమతి లక్ష్మి కుమారి దంపతుల కుమారుడు వెంకట శివ భరత్, బాపట్ల జిల్లా మేదరమెట్ల గ్రామ వాస్తవ్యులు తవ్వా శ్రీనివాసరావు, శ్రీమతి శైలజ కుమారి దంపతుల కుమార్తె తేజస్విని ల వివాహ వేడుకలు పామూరు పట్టణంలోని శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానంలో ఆదివారం రాత్రి అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకల్లో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి పాల్గొని వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. చిన్ననాటి చిరకాల మిత్రులు దారపనేని చంద్రశేఖర్, దేవకి ఆంజనేయుల స్నేహబంధంతో కళ్యాణ వేదిక కళకళలాడింది. ఈ వివాహ వేడుకల్లో అద్దంకి ఆద్య వైద్యశాల ప్రముఖ వైద్యులు పొన్నం కిరణ్, విజయవాడ కీర్తి ఫైనాన్స్ అధినేత ఏలూరి విజయ చంద్రబాబు, తిరి వీధి రమణయ్య, పామూరు మాజీ సర్పంచ్ డివి మనోహర్ ప్రసాద్ దంపతులు, కనిగిరి మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ దర్శి రాము దంపతులు, దర్శి కృష్ణ, రమేష్, మహి, డాక్టర్ గోపీనాథ్, దర్శి వారి కుటుంబ సభ్యులు, దేవకీ వారి కుటుంబ సభ్యులు, తవ్వా వారి కుటుంబ సభ్యులు, పెండ్యాల వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు శ్రేయోభిలాషులు భారీ సంఖ్యలో పాల్గొని వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు.

# పాస్టర్ ఎలీషా కు అరుదైన గౌరవం

## సామాజిక సేవలకు తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ లో చోటు

**ఇబ్రహీంపట్నండిసెంబర్ 23(వార్తా ప్రభ ప్రతినిధి):–** గ్రేస్ మినిస్ట్రీస్ డైరెక్టర్ డాక్టర్ మోగులూరి ఎలీషా కు అరుదైన గౌరవం లభించింది. ఆయన చేసిన సేవలకు



గాను తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు దక్కింది. విజయవాడలోని తెలుగు కళా ం తాన్ల ల ం సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో గుర్తింపు పొంది, తెలుగు రాష్ట్రాలలో వివిధ రంగాలలో నిష్ణాతులైన పలువురిని గుర్తించి విజయవాడలో ం ా గ ా ం గ్రంథాలయంలో వారిని సన్మానించారు. గ్రేస్ మినిస్ట్రీస్ డైరెక్టర్ ఎలీషా చేసిన సామాజిక సేవలకు గుర్తింపుగా తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ సర్టిఫికెట్ మరియు జ్ఞాపికను అందజేసి గజమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంస్థ జాతీయ చైర్మన్ యువి. రత్నం మాట్లాడుతూ గ్రేస్ మినిస్ట్రీస్ ద్వారా జరుగుతున్న సేవలను అభినందించారు. సమాజంలో ప్రతి ఒక్కరూ తోటి వారికి సహాయం చేయాలన్నారు. జాతీయ కన్వీనర్ డాక్టర్ ఉషారాణి, తెలుగు శాఖ అధిపతి డాక్టర్ బాలచందర్, విశ్రాంత అడిషనల్ ఎస్పీ మురళీకృష్ణ ,వివిధ రంగాల అవార్డు గ్రహీతలు పాల్గొన్నారు.

# నగర ఎస్సి సెల్ అధ్యక్షులు బూదాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో........

# విజయవాడ పశ్చిమ వైసిపి కార్యాలయం నందు ఘనంగా సెమి క్రిస్మస్ వేడుకలు

## సెమి క్రిస్మస్ వేడుకల లో పాల్గొన్న మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు, నగర మేయర్ రాయాన భాగ్యలక్ష్మి





**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని స్థానిక బ్రాహ్మణ వీధిలోని, విజయవాడ పశ్చిమ నియోజకవర్గ వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో సోమవారం నగర ఎస్సి సెల్ అధ్యక్షులు బూదాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన సెమి క్రిస్మస్ వేడుకలలో మాజీ మంత్రి, విజయవాడ పశ్చిమ వైసిపి ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి పాల్గొన్నారు, ఈ సందర్భంగా పాస్టర్ ఎన్ వివి ప్రసాద్, సిస్టర్ గోనుగుంట్ల సరళ మరియు నన్నం దుర్గ ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ నగర ఎస్సి సెల్ అధ్యక్షులు బూదాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విజయవాడ పశ్చిమ నియోజకవర్గ వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందన్నారు. క్రిస్మస్ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరు మళ్ళీ జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి రావడానికి ప్రార్ధించవలసిందిగా కోరారు. కూటమి ప్రభుత్వం ఆరు నెలల పాలనలో రాష్ట్రాన్ని తుంగలోకి తొక్కేవిధంగా ఏ ఒక్క సంక్షేమ పథకం అమలు చేయకుండా ఎన్నికలలో ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయకుండా చంద్రబాబు రాష్ట్ర ప్రజలను అనేక ఇబ్బందులు పెట్టారన్నారు. దేశంలోనే ఎక్కడ లేనివిధంగా అసమర్ధ పాలన అందించిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందన్నారు. ఎన్నికల ముందు కరెంట్ చార్జీలు పెంచనన్నారు, ఇప్పుడు కరెంట్ చార్జీలు పెంచి ప్రజలను బాదుతున్నారన్నారు. నిత్యావసర సరుకుల ధరలు పెంచేశారన్నారు. మే లో ఇవ్వాల్సిన అమ్మఒడి ఇప్పటి వరకు ఇవ్వకుండా విద్యార్థులను మోసం చేశారన్నారు. రైతులకు రైతు భరోసా కింద 20 వేలు ఇస్తా అన్ని ఇప్పటి వరకు ఇవ్వలేదన్నారు. రైతులను మోసం చేసిన ప్రభుత్వం ఏదైనా ఉందా అంటే అది చంద్రబాబు ప్రభుత్వమే అన్ని ఎద్దేవా చేసారు. అన్ని వర్గాల వారిని మోసం చేసి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎన్నికలలో ఇచ్చిన హామీలు ఇప్పటివరకు అమలు చేయలేదన్నారు. రోడ్డులు వేస్తానని ఎన్నికలలో హామీ ఇచ్చి రోడ్ వేయడానికి ప్రజల వద్ద నుంచి టాక్స్ లు వాసులుచేస్తామంటూ..కాలయాపన చేస్తున్నారని దుయ్యబట్టారు. సంపద సృష్టిస్తా అన్ని చెప్పడం ప్రజలపై భారం మోపడం దేనికని వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ తరుపున ప్రశ్నించారు. ప్రజలకు బాధలన్నీ తొలగాలన్న, ప్రజలకు సంక్షేమ పథకాలు అందాలన్న, రాష్ట్రం అభివృద్ధి చెందాలన్న అది జగన్ మోహన్ రెడ్డి తోనే సాధ్యమన్నారు. ఏసు ప్రభువు ఆశీస్సులతో జగన్ మోహన్ రెడ్డి మరొకసారి ముఖ్యమంత్రి అవుతారని రాష్ట్ర సర్వతోముఖ అభివృద్ధి చెందాలన్న జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయితేనే జరుగుంతుందని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు షేక్ హయత్, మనోజ్ కొఠారి, విశ్వనాథ రవి, షేక్ మస్తాన్, ఎర్రజొన్న విజయ లక్ష్మి, బంకా చాము, కామళ్ల జోజి, వారకాల జోషి, మద్దిరాల కమలాకర్, నాగేళ్ల సంగీత బాబు, కొరగంజి భాను, మజ్జి శ్రీనివాసరావు, నక్క ప్రభుదాస్మ, గాలి నాగరాజు, గాలి దుర్గారావు, గంప నవీన్, డికి బాబురావు, వడ్డాది అనిత, సల్మా, రోజా రెడ్డి, దేవాత్ మురళి నాయక్, కత్తుల నవీన్, భవాని, శివకుమారి, తాడి చిన్న బాబు తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడిపే వారిని వదిలేదేలే.....

**–ఓపక్క భవానీ దీక్షలు విరమణ... మరోపక్క హెల్మెట్ లేని వారి వేట –జరిమానా లతో పాటుగా ద్విచక్ర వాహనాల చోదకులు కౌన్సెలింగ్ – వెస్ట్ జోన్ ట్రాఫిక్ పోలీసుల ద్విపాత్రాభినయం**



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఓపక్క భవానీ దీక్షలు విరమణ సందర్భంగా ట్రాఫిక్ నియంత్రణ చర్యలు, మరోపక్క హెల్మెట్ లేని ద్విచక్ర వాహనాల వేట తో వెస్ట్ జోన్ ట్రాఫిక్ పోలీసులు ద్విపాత్రాభినయం చేస్తూనే... హెల్మెట్ వాడకం అవగాహన కౌన్సెలింగ్ చేస్తున్నారు.డిస్ట్రిక్ట్ పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు ఉత్తర్వుల మేరకు, ట్రాఫిక్ డిసిపి కృష్ణమూర్తి నాయుడు , ట్రాఫిక్ ఏ డి సి పి ప్రసన్న కుమార్ సూచనల ప్రకారం ప్రకాశం బ్యారేజీ మీద, వన్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ దగ్గర హెల్మెట్ ధరించని వాహనదారుల పై సోమవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా హెల్మెట్ ధరించని వారికి మొదటగా కౌన్సిల్ నిర్వహించి, హెల్మెట్ లేకుండా ప్రయాణించడం వల్ల కలిగే ప్రమాదాలను, నష్టాలను తెలియపరుస్తూ, వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నారు. హెల్మెట్ లేని వాహనాలను సీజ్ చేసి చలానా విధించి, వారి చేత చలానాలు ఆన్లైన్ లో, వాళ్ల సెల్ ఫోన్ లోనే లేదా మీసేవ నందు కట్టించి, రసీదు చూపించిన వారితో హెల్మెట్లు కొనుగోలు చేయిస్తున్నారు. వాహనాలకు సంబంధించిన ఇతర పత్రాలను తనిఖీ చేసి పంపిస్తున్నారు. ఈ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా వాహనానికి గతంలో వేసిన పెండింగ్ చలనాలు కూడా ముక్కుపిండి కట్టించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో వన్ ట్రాఫిక్ ఏసిపి రామచంద్రరావు , వన్ ట్రాఫిక్ సెక్టర్ 1 ఇన్స్పెక్టర్ ఏ ఉమామహేశ్వరరావు , ఆర్ఎస్ఐ లక్ష్మణరావు, సిబ్బంది పాల్గొన్నారు

# సమాజసేవతో నిజమైన సంతృప్తి

**విజయవాడ పశ్చిమ, డిసెంబరు 23: (వార్తా ప్రభ ప్రతినిధి)**తమకు కలిగినంతలోనే సమాజానికి సాధ్యమైనంత సేవ చేయడం ద్వారా నిజమైన సంతృప్తి లభిస్తుందని ఎస్ కె పి వి వి హిందూ హై స్కూల్స్ కమిటీ జనరల్ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ గోపిశెట్టి మల్లయ్య అన్నారు. సెంట్రల్ క్రిస్టియన్ యూనివర్సిటీ ఆఫ్ అమెరికా నుంచి గౌరవ డాక్టరేట్ అందుకున్న గోళ్ళ బాబా విజయ్ కుమార్, మాదుగుల వరప్రసాద్ అభినందన సభ సోమవారం కొత్తపేటలోని కె.బి.ఎన్ కాలేజీలో జరిగింది. ఈ సందర్భంగా మల్లయ్య మాట్లాడుతూ విజయ్ కుమార్, వరప్రసాద్ వ్యాపార రంగంలో ఉన్నత శిఖరాలు అందుకోవడంతో పాటు విద్యారంగంలోనూ సేవ చేయడం ద్వారా సమాజానికి ఆదర్శంగా నిలిచారని ప్రశంసించారు. హిందూ హైస్కూల్స్ కమిటీ అధ్యక్షులు టి.శేషయ్య మాట్లాడుతూ హిందూ హైస్కూల్స్ కమిటీ ట్రెజరర్ గా విజయ్ కుమార్, చిట్టూరి హై స్కూల్ ట్రెజరర్ గా మాదుగుల వరప్రసాద్ తమ సంస్థల సర్వతోముఖాభివృద్ధికి చేస్తున్న కృషిని వివరించారు. కె.బి.ఎన్ కళాశాల కార్యదర్శి తూనుకుంట్ల శ్రీనివాసు మాట్లాడుతూ కేవలం కమిటీ సభ్యులుగా నిలిచిపోకుండా, డాక్టరేట్ సాధించడం ద్వారా విజయ్ కుమార్, వరప్రసాద్ ఇతర కమిటీ సభ్యులకు ఆదర్శంగా నిలిచారన్నారు. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ కమిటీ సభ్యులు డాక్టరేట్ పొందడం విద్యాసంస్థల చరిత్రలో అరుదైన ఘట్టంగా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో హిందూ హై స్కూల్స్ కమిటీ ఉపాధ్యక్షులు అన్నం రామకృష్ణరావు, చిట్టూరి హైస్కూల్ అధ్యక్షులు చిట్టూరి ఆనంద్, పొట్టి శ్రీరాములు ఇంజనీరింగ్ కళాశాల కార్యదర్శి అమర్ సుధీర్, ఎం ఎస్ ఆర్ స్కూల్ కార్యదర్శి గోనుగుంట్ల రామారావు, మద్ది సుబ్బారావు, కెబిఎన్ కళాశాల అధ్యక్షులు ఉసిరిక ఉమామహేశ్వరరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి పాల్గొన్నారు.



# ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు:



**చల్లపల్లి: అవనిగడ్డ: డిసెంబర్ 23(వార్తాప్రభ ప్రతినిధి)** స్థానిక శ్రీ వివేకానంద డిగ్రీ కాలేజ్ ,విజయ జూనియర్ కాలేజ్ ఆవరణలో సోమవారం సెమీ క్రిస్మస్ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. వేడుకలకు అతిథిగా విచ్చేసిన ఇండియా విలేజ్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు డాక్టర్ వేములపల్లి సురేష్ విద్యార్థినీ విద్యార్థులకు సెమీ క్రిస్మస్ సందేశాన్ని అందిస్తూ. సెమీ క్రిస్మస్ అంటే అందరితో ప్రేమగా సంతోషంగా శాంతియుతంగా మెలగడం అని అదే క్రీస్తు రాజ్యమని ఉద్బోధించారు. శ్రీ వివేకానంద డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ పెమ్మసాని రమేష్ బాబు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సమాజంలో అందరితో దయ జాలి కలిగి ఉండి సహాయ సహకారాలను అందిస్తూ స్నేహ పూర్వకంగా మెలగాలని సూచించారు. విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతి కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో శ్రీ వివేకానంద మరియు విజయ జూనియర్ కాలేజ్ కరస్పాండెంట్ యార్లగడ్డ శివప్రసాద్ ప్రసాద్ , విజయ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ షేక్ అబ్దుల్ రహీం , ఇరు కాలేజీల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు..

# ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించిన మీడియా మిత్రులు



**మచిలిపట్నం డిసెంబర్ 23 (వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం మీడియా మిత్రుల ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు కలెక్టరేట్ ప్రాంగణంలో డిఇఓ కార్యాలయం హాలు నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ను మీడియా మిత్రులు, క్రైస్తవ సహోదరులు భక్తిశ్రద్ధలతో ఆనందంగా జరుపుకున్నారు. ఈ సెమీ క్రిస్మస్ వేడుకలలో మీడియా మిత్రులు ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా బెరాక మినిస్ట్రీస్ అధినేత కిరణ్ పాల్ సీనియర్ పాత్రికేయులు, రచయిత నంద రామారావు పాల్గొన్నారు.క్రిస్మస్ విశిష్టతను తెలియజేస్తూ కార్యాలయ ప్రాంగణంను అతి సుందరంగా అలంకరించారు. క్రిస్మస్ ట్రీ, నక్షత్రాలు ,రంగురంగుల కలర్ లైట్లు, శాంతా క్లాస్ వేషధారణ ప్రత్యేక ఆకర్షణ నిలిచాయి. బెరక మినిస్ట్రీస్ అధినేత కిరణ్ పాల్ దైవ వాక్యమును ప్రసంగించారు. క్రిస్మస్ పండుగ విశిష్టత అందరికీ తెలియజేస్తూ సందేశాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగం లో క్రీస్తు గురించి ఆయన ఈ లోకము కొచ్చిన కార్యం గురించి పాపులని రక్షించే రక్షకుడిగా ఆయన భూలోకంలో అనుభవించిన శ్రమలను గురించి భక్తులకు వివరించారు. ప్రతి సంవత్సరం నిర్వహించే క్రిస్మస్ వేడుకలలో పాల్గొనడం, దేవుడు తనకు ఇవ్వబడిన ఆజ్ఞలను పాటించి దేవుని సేవ చేయటం తనకెంతో ఆనందం కలిగించిందని కిరణ్ పాల్ అన్నారు. సెమీ క్రిస్మస్ సందర్భంగా సండే స్కూల్ పిల్లలు , విద్యార్థులు నిర్వహించిన నృత్యం క్రైస్తవులతో పాటు ఇతర మతస్థలను ఆకర్షించింది. మీడియా మిత్రులు నిర్వహించిన క్రిస్మస్ పండుగ వేడుకలు అక్కడ ఉన్న వారందరికీ ప్రశాంతతను కలిగించింది. దైవజనుల ప్రసంగం అనంతరం నృత్యం చేసిన విద్యార్థులకు పిల్లలకు, పలువురు మీడియా సోదరులు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.ప్రముఖ రచయిత, సీనియర్ పాత్రికేయులు చేతుల మీదుగా మీడియా సోదరులు క్రిస్మస్ కేకును కట్ చేసి భక్తులకు పంపిణీ చేశారు. అనంతరం క్రీస్తు యేసు రక్షకుని జ్ఞాపకం చేసుకుంటూ క్యాండిల్స్ వెలిగించారు. గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చిన భక్తులు, స్థానికులు, మీడియా సోదరులు సెమి క్రిస్మస్ వేడుకల విందులో పాల్గొన్నారు. సెమీ క్రిస్మస్ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మీడియా మిత్రులు దైవప్రసంగీకులు కిరణ్ పాల్ ను సన్మానించారు. ఈ సెమీ క్రిస్మస్ వేడుకలలో మీడియా మిత్రులు, కుటుంబ సభ్యులు, దైవ వర్తమానికులు, పాస్టర్లు, విద్యార్థులు, స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పి.వి.నరసింహారావు మార్గం ఆచరణీయం

**– దేశంలో ఆర్థిక సంస్కరణలు నరసింహారావు ఘనతే**

**– పి.వి.నరసింహారావు వర్ధంతి కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర**



**మచిలిపట్నం డిసెంబర్ 23 (వార్తా ప్రభ ప్రతినిధి)**దేశంలో ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టి, తెలుగు వారి ఖ్యాతిని ప్రపంచ స్థాయిలో చాటి చెప్పిన పి.వి.నరసింహారావు జీవితం అందరికీ ఆదర్శ ప్రాయమని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు %డ% ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఈ మేరకు పి.వి.నరసింహారావు 20వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి అర్పించారు. సాధారణ కుటుంబం నుండి దేశ ప్రధాని వరకు ఎదిగిన క్రమం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తి దాయకం అన్నారు. గ్లోబలైజేషన్, విదేశీ పెట్టుబడుల్ని అందరూ వ్యతిరేకిస్తున్నప్పటికీ దేశ ప్రయోజనాలే తనకు ముఖ్యమని ముందుకు నడిచిన విధానం అభినందనీయం అన్నారు. నాటి నిర్ణయాల ఫలితంగానే నేడు దేశంలో వేలాది పరిశ్రమలు నెలకొన్నాయి, పెట్టుబడులు వస్తున్నాయని అన్నారు. పారిశ్రామిక రంగానికి, దేశ ఆర్థిక రంగానికి బలమైన పునాదులు వేసిన ఘనత నరసింహారావుదే. నంద్యాల నుండి పోటీ చేసినపుడు ఎలాంటి పోటీ లేకుండా చేసిన అన్న నందమూరి తారకరామారావుది, తెలుగుదేశం పార్టీదే. అలాంటి పి.వి.నరసింహారావుకు కాంగ్రెస్ నాయకులు ఎలాంటి గౌరవం ఇచ్చారో సమాధానం చెప్పాలన్నారు. ప్రగల్భాలు పలికే కాంగ్రెస్, పిల్ల కాంగ్రెస్ నాయకులు పి.వి.నరసింహారావు విగ్రహాన్ని ఏర్పాటు చేయడంలో చూపిన వివక్షకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. విగ్రహ ఏర్పాటుకు తెలుగుదేశం పార్టీ సానుకూలంగా స్పందించింది. కానీ పి.వి.నరసింహారావు లాంటి మహనీయుని విగ్రహం నా నియోజకవర్గంలో ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని మంత్రి కొల్లు రవీంద్ర హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ, డాక్టర్ ధన్వంతాచారి, జనసేన పట్టణాధ్యక్షులు రాజు, ఇతర కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసీపీ ఎన్టీఆర్ జిల్లా మైనారిటీ అధ్యక్షులుగా నియమితులైన షేక్ మస్తాన్ ని సన్మానించిన రాష్ట్ర వైసీపీ మైనారిటీ నాయకులు...బాజీ బాబా



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 23 :(వార్తా ప్రభ (ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని స్థానిక నైజం గేట్ వద్దున్న మైనారిటీ నాయకులు బాజిబాబా కార్యాలయంలో సోమవారం ఎన్టీఆర్ జిల్లా మైనారిటీ వైసీపీ అధ్యక్షులుగా ఇటీవల నియమితులైన షేక్ మస్తాన్ ని ఘనంగా సన్మానించారు. సందర్భంగా మైనారిటి నాయకులు. బాజి బాబా మాట్లాడుతూ వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ముస్లిం మైనారిటీల పక్షపాతిగా ఎన్నో సంక్షేమ అభివృద్ధి పథకాలలో భాగ్యస్వాములు చేశారని విజయవాడ పశ్చిమ ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు మస్తాన్ పార్టీకి అందించిన సేవలను గుర్తించి ఎన్టీఆర్ జిల్లా మైనారిటీ అధ్యక్షుడిగా నియమించడం శుభపరిణామమన్నారు, మస్తాన్ గతంలో విజయవాడ నాగరానికి మైనారిటీ అధ్యక్షుడిగా మరియు ప్రధానమంత్రి 15 సూత్రాల అమలు కమిటీమెంబర్ గా పనిచేసారని అలాంటి అనుభవమున్న నాయకుడిని జిల్లా మైనారిటీ అధ్యక్షుడిగా నియమించడం ఆనందంగా ఉందని బాజీ బాబా తెలిపారు. మైనారిటీ సమస్యల పైన పోరాడి వారికి రావలసిన సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళవలసిందిగా కోరారు, మస్తాన్ కి ఇలాంటి పదవులు మరెన్నో అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ మైనారిటీ నాయకులు షేక్ హుస్సేన్ షరీఫ్. సల్మా సుల్తానా, ఉండేల శ్రీనివాస్ రెడ్డి, నాగరాజు, ప్రజాపతి, పల్లె బాబు కర్రీ గౌరీ, ఏనుగుల సునీల్, కొల్లి శ్రీనివాస్, తదితర నాయకులు పాల్గొన్నారు.



# యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడికి అజారుద్దీన్ అభినందనలు

**హైదరాబాద్, డిసెంబర్ 23 (వార్తా ప్రభ ప్రతినిధి)**జూబ్లీహిల్స్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా నియమితులైన మారమోని శ్రీశైలం యాదవ్‌కు భారత క్రికెట్ మాజీ కెప్టెన్, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ అజారుద్దీన్ శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికల్లో గెలిచిన నేపథ్యంలో అజారుద్దీన్‌ను శ్రీశైలం యాదవ్, ఇతర కీలక నేతలు మర్యాదపూర్వకంగా కలవగా, ఘనంగా సన్మానించారు. నగరంలోనే కీలకమైన ఈ నియోజకవర్గంలో పార్టీ పరంగా కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు.

# పామూరు అయ్యప్ప స్వామి దేవస్థానంలో అమోఘంగా మహా అన్నదాన కార్యక్రమం



**కనిగిరి డిసెంబర్ 23 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలో వెలసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానంలో ప్రతి సంవత్సరం అయ్యప్ప స్వామి దేవస్థానం గౌరవ అధ్యక్షులు శ్రీ విశ్వనాధుని సత్యనారాయణ (మణికంఠ స్వామి) అయ్యప్ప స్వామి దేవస్థానం చైర్మన్లు గుత్తి వెంకటరాజా, కావిటి వెంకటసుబ్బయ్య లు దేవస్థానం చైర్మన్లుగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి ప్రతి సంవత్సరం పామూరు పరిసర ప్రాంత ప్రజలకు దాతల సహకారంతో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా సోమవారం అయ్యప్ప స్వామి దేవస్థానం ప్రాంగణంలో అనేక వేల మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్తీక మాసం ప్రారంభం నుంచి సంక్రాంతి వరకు అనునిత్యం అయ్యప్ప స్వామి సేవలో పరితపిస్తూ మాల ధారణ స్వాములకు దాతల సహకారంతో నిత్య అన్నదానం, దాతల సహకారంతో స్వామివారికి బంగారు తొడుగు, మహా అద్భుతంగా అయ్యప్ప స్వామి అంబలి పూజ వంటి ఎన్నో దేవస్థానం అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్న గుత్తి వెంకటరాజా, కావిటి వెంకటసుబ్బయ్య లను గ్రామస్తులు విశేషంగా అభినందిస్తున్నారు. పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి కొండిశెట్టి వెంకటరమణయ్య, ఇనిమెర్ల వైస్ సర్పంచ్ బొమ్మన శ్రీనివాసులు, కాకొల్లు సాయిబాబు,వరి కూటి చిరంజీవి, కటికం శివ, విష్ణు, వాయినేని వైట్ మాల్యాద్రి, భారీ సంఖ్యలో అయ్యప్ప స్వాములు కార్యక్రమం ఆద్యాతం మహా అన్నదానం ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# యూరియా అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు

**మండల వ్యవసాయశాఖాధికారి వి. ప్రతాప్**





**కలువాయి డిసెంబర్ 12 (వార్తాప్రభ)** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కలువాయి మండలం లోని ఆగ్రో విక్రయ సేవ కేంద్రం నందు ఐపిఎల్ యూరియా 660 బస్తాలు మరియు ఐపిఎల్ పొటాష్ 180 బస్తాలు సదరు ఎరువుల లైసెన్సు నందు ఫారం ఇంక్లూడ్ కాకుండా అదే విధంగా స్టాక్ రిజిస్టర్లో నమోదు కాకుండా విక్రయిస్తున్నారని సాధారణ తనిఖీలలో గమనించి 4,48,890 రూపాయల విలువ గల ఎరువులను సీజ్ చేయడం జరిగినదిఅని ఎఓ తెలిపారు. మండలంలో ఎరువుల విక్రయంలో యూరియా కృత్రిమ కొరతను సృష్టించిన అధిక ధరలకు అమ్మిన అదే విధంగా సల్ఫర్ గుళికలు ఇతర కాంప్లెక్స్ ఎరువులతో లింకు పెట్టి అమ్మిన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన మంత్రి ఆనం



**అనుమసముద్రంపేట డిసెంబర్ 23 (వార్తాప్రభ)** మండల కేంద్రమైన అనుమసముద్రం గ్రామానికి చెందిన కంకణాల లక్ష్మీదేవమ్మ అనే బాధిత మహిళకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కును రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు ఆరోగ్యం సరిగా లేక ఆర్థికంగా ఇబ్బంది పడుతు బాధపడుతున్న బాధిత మహిళ గ్రామ టిడిపి నాయకుడు పులిమి సుధాకర్ రెడ్డి కి తెలియజేయడంతో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ద్వారా 1,20,583 రూపాయలు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ మేరకు మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి చేతుల మీదుగా చెక్కును అందజేశారు సీఎం సహాయ నిధి ద్వారా చెక్కును అందజేసిన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# భవాని భక్తులకు సౌకర్యాలు పెంచండి

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాలు**



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)**భవాని దీక్షలో విరమణ సందర్భంగా భక్తులకు సౌకర్యాలని పెంచాలని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. సోమవారం భవాని దీక్ష విరమణ విధుల్లో ఉన్న వారితో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ భక్తులకు సౌకర్యాలు కల్పించడంలో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలి అని భవాని భక్తుల రద్దీ పెరగటం వలన సౌకర్యాలను ఇంకొంచెం పెంచాలని, ఎప్పటికప్పుడు స్టాక్ లో వాటర్ బాటిల్స్ ఉండేటట్టు చూసుకోవాలని, స్నానాలకు ప్రకృతి కార్యకలాపాలకు ఉదయం పూట మరింత నీటి సరఫరా ని అందజేసి భక్తులకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూసుకోవాలని, పారిశుధ్య నిర్వహణలో లోపం లేకుండా చూసుకోవాలని, శానిటరీ సూపర్వైజర్లు, ఇన్స్పెక్టర్లు, ఎప్పటికప్పుడు వర్కర్లతో పారిశుద్ధ్య నిర్వహణ చేసుకుంటూ ఉండాలని అన్నారు.

# పేదల బియ్యం బొక్కిన పేర్ని నానిని వదలబోం

**- సొంత గోదాములో జరిగిన స్కాంతో సంబంధం లేదా? - తప్పు చేయకుంటే రూ.1.70 కోట్లు ఎందుకు చెల్లించినట్లు? - తప్పు చేసిన ఏ ఒక్కర్నీ విడిచిపెట్టబోమని మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజం**



**మచిలిపట్నం డిసెంబర్ 23 (వార్తా ప్రభ ప్రతినిధి)**పేదల బియ్యా న్ని బొక్కి తప్పించుకు తిరుగుతున్న పేర్ని నానిని వదిలిపెట్టే ప్రశక్తే లేదని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు , ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజమెత్తారు. సొంత గోదాములో 5000 బస్తాల బియ్యం మాయమైతే తనకు తెలియని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. తప్పు చేయకుంటే ఎందుకు తప్పించుకుని తిరుగుతున్నారో సమాధానం చెప్పాలన్నారు. పేర్ని నాని గోదాములో మాయమైన బియ్యంపై పూర్తి విచారణ జరిపిస్తాం. ఎంత మంది దోషులున్నా అందరినీ శిక్షించి తీరుతాం. స్క్వాష్ పిటిషన్ వేసి తప్పించుకోవాలని చూస్తున్నారు. అడగకుండానే రూ. 1.70 కోట్లు ఎందుకు కట్టారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. డబ్బు చెల్లించడమంటే దొంగతనాన్ని అంగీకరించినట్లేనన్నారు. దొంగతనం చేసి తప్పించుకోవాలని చూస్తే వదిలే ప్రశక్తే లేదు. 5000కు పైగా బస్తాలు మాయమైతే తెలియకుండా జరిగిందా? కాకినాడ పోర్టు ద్వారా జరిగిన బియ్యం అక్రమ రవాణా గుట్టు మొత్తాన్ని బయటపెడతాం. ముందే లెటర్ ఇచ్చానని చెప్పుకోవడానికి పేర్ని నాని సిగ్గుపడాలి. విజిలెన్స్ అధికారులు పరిశీలన కోసం వెళ్తే తాళం వేసి పారిపోయి, అప్పటికప్పుడు హడావుడిగా లేఖ రాశారు. తూకంలో తేడా వస్తే ఒక క్వింటా, రెండు క్వింటాళ్ల తేడా వస్తుంది. అంతే గానీ 200 టన్నులు తేడా ఎలా వస్తుందని నిలదీశారు. ఇంట్లో మహిళల్ని కూడా రోడ్డున పడేసిన విధానం చూస్తుంటే సిగ్గేస్తోందన్నారు. పేర్ని నాని గోదాము నిర్మాణమే అవినీతి సొమ్ముతో జరిగింది. అధికారుల్ని అడ్డం పెట్టుకుని, ఉపాధి హామీ నిధుల్ని దుర్వినియోగం చేసి మట్టి తరలించుకున్నారు. అవినీతికి సహకరించిన అధికారుల్ని కాపాడుకోవాలని ప్రయత్నిస్తున్నారు. మెడికల్ కాలేజీ పేరుతో చేసిన దోపిడీని కాగ్ తమ నివేదికలో పేర్కొంది. మీపై విచారణ జరిపించాలని చెప్పింది. అధికారం ఉందని అడ్డగోలుగా దోచుకుని, ఇప్పుడు తప్పించుకోవాలనుకుంటే కుదరదు. పేర్ని నాని ప్రపంచంలో ఎక్కడ దాక్కున్నా వదిలే ప్రశక్తే లేదు. తప్పు చేసిన ప్రతి ఒక్కర్నీ శిక్షిస్తాం. దోపిడీలను బట్టబయలు చేసి ప్రజా కోర్టులో దోషిగా నిలబెడతామని మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజమెత్తారు.

# మల్కారం కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు.

## ముఖ్య అతిథిగాహాజరైన కో-ఆప్షన్ సభ్యులు మహమ్మద్ నూరుద్దీన్ ఫారూక్





**జవహర్ నగర్ డిసెంబర్ 23:(వార్తా ప్రభ)** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి మల్కారం కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న కో-ఆప్షన్ సభ్యులు మహమ్మద్ నూరుద్దీన్ ఫారుక్, క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మహమ్మద్ ఫారూక్ విద్యార్థిని విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి, విద్యార్థిని విద్యార్థులకు క్రిస్మస్ సందర్భంగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూలు యాజమాన్యం, టీచర్స్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రత, ఆరోగ్యం, అలంకరణల మేళవింపే ముగ్గులు

## – తాడిబొయిన రామస్వామి యాదవ్



**శేరిలింగంపల్లి,డిసెంబర్ 23 (వార్తాప్రభ):**మన సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకలే పండుగలు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు కొమిరిశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి జంట సర్కిళ్ళ పరిధిలో గల 35 కాలనీలలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుంది. ప్రతి కాలనీలో పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ,తృతీయ మరియు 5 ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరుగుతుంది. సోమవారం మాదాపూర్ డివిజన్ పరిధిలో గల చంద్ర రాజేశ్వరరావు ఫౌండేషన్ లో స్వయం ఉపాధి శిక్షణ పొందుతున్న మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. విజేతలకు బహుమతి ప్రదానం చేసిన అనంతరం కొమిరిశెట్టి ఫౌండేషన్ అధ్యక్షులు కొమిరిశెట్టి సాయిబాబా మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిశుభ్రత,ఆరోగ్యం, అలంకరణల మేళవింపే ముగ్గులు అని అన్నారు.ఈ పోటీల వలన మహిళలలో ఉన్న సృజనాత్మక శక్తి వెలికి రావడానికి అవకాశం ఉంటుంది.పట్టణీకరణ నేపథ్యంలో అపార్టుమెంట్ల సంస్కృతి పెరిగిన తరువాత భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు నానాటికి కనుమరుగవుతున్నాయి.నేటి యువతరం మన ప్రాచీన సంస్కృతి,సంప్రదాయాలు కొనసాగించేందుకై ఈ పోటీలు నిర్వహిస్తున్నాము అని అన్నారు.ఈ ముగ్గుల వలన పరిసరాలు పరిశుభ్రతగా ఉంటాయి. గోమయంతో కళ్ళాపి జల్లి బియ్యపు పిండితో ముగ్గులు వేయడం వలన బియ్యపు పిండి తినడానికి చీమలు చేరతాయి.ఆ విధంగా చీమలు క్రిమి కీటకాదులు ఇంటి లోనికి రాకుండా అడ్డుకుంటాయి.ఈ ముగ్గులు వేసే ప్రక్రియలో మహిళలు అనేక శరీర భంగిమలలో పనిచేయవలసి ఉటుంది.ఈ వ్యాయామ ప్రక్రియ వలన మహిళలలో అనేక గర్భకోశ వ్యాధులు రాకుండా ఉండేందుకు అవకాశం ఉందని వైద్యులు తెలిపారు.కావున ప్రతి మహిళ కూడా ప్రత్యేకించి ఈ ధనుర్మాసం మొత్తం నెలరోజులు అత్యంత ఉత్సాహంగా వేకువ ఝామున లేచి ముగ్గులు వేయడం ప్రారంభిస్తారు" అని అన్నారు.పోటీలలో విజేతల ఎంపికలో తాటిచర్ల వరలక్ష్మి,అనూషా జడ్జీలుగా వ్యవహరించారు.ఈ పోటీలలో 50 మంది మహిళలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సి.ఆర్.చంద్ర రాజేశ్వరరావు,ఫౌండేషన్ డైరెక్టర్ మహిళా విభాగం జ్యోత్స్నభట్ల కల్పన,ట్రెజరర్ సి.ఆర్ ఫౌండేషన్,వి.చెన్నకేశవ రావు మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుడు శివ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# "పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం"

## "కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన" ఎమ్మెల్యే మందుల సామేల్

**అడ్డగూడూరు: డిసెంబర్ 23( వార్త ప్రభ)** పేద ప్రజల సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. అడ్డగూడూరు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే మందుల సామేలు పంపిణీ చేశారు. అడ్డగూడూరు మండల పరిధిలో ఉన్న పలు గ్రామాలకు చెందిన 20 మందికి ర 2,003,320 రూపాయలు చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సామేలు మాట్లాడుతూ.. పేద ప్రజల సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో ముందుండేలా చేసే బాధ్యత నాదన్నారు. బునాది గాని కాల్వ కోసం 267 కోట్లు నిధులు మంజూరు అయ్యాయని అతి త్వరలో టెండర్ పూర్తి కాబోతుందని అన్నారు. తను ఎమ్మెల్యే అయినప్పటి నుంచి 1203 కోట్లు నిధులు మంజూరు చేశారని అన్నారు. నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యాయని అతి త్వరలో ఇండ్లు లేని నిరుపేద కుటుంబాలకు సొంత ఇంటి కల నెరవేరుతుంది అన్నారు. రానున్న స్థానిక ఎన్నికలలో తుంగతుర్తి నియోజకవర్గం లో ఏ ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ గెలవాలని ప్రతి కార్యకర్త కంకణ బద్ధులై పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శంకరయ్య,తహశీల్దార్ శేషగిరిరావు, ఎంపీ ఓ ప్రేమలత కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి, మోత్కూర్ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పోలెబోయిన లింగయ్య యాదవ్, వల్లంబట్ల రవీందర్ , బొమ్మగాని లక్ష్మయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు , చిత్తలూరు సోమన్న, బాలెంల విద్యాసాగర్, మాజీ సర్పంచ్ నిమ్మన గోటి జోజి, బాలెంల సైదులు, బాలెంల సురేష్, వివిధ గ్రామాల నుంచి వచ్చిన కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ వేణుగోపాల స్వామి వారి పుష్కరిణి పునరుద్ధరణ కార్యక్రమం



**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 23 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామంలో శ్రీ రామాంజనేయ యువజన సంఘం, శ్రీ అన్నపూర్ణ అన్నదాన నిధి వార్ల ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి శ్రీ వేణుగోపాల స్వామి వారి పుష్కరిణి (కోనేరు) పునరుద్ధరణ కార్యక్రమానికి సోమవారం ముఖ్య అతిథిగా యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కెపి.విశాల్ గౌడ్ విచ్చేసి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విశాల్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ గ్రామంలో ఉన్న శ్రీ వేణుగోపాలస్వామి ఆలయం చాలా పురాతన మైనదని, సుమారు150 సంవత్సరాల క్రితం ఠాకూర్ రాజేందర్ సింగ్ పూర్వీకులచే నిర్మించబడిందన్నారు. జీవనది ఫౌండేషన్ వారు ఈ కార్యక్రమంలో పాల్గొనడం అభినందనీయమన్నారు, గతంలో ఎలాగైతే వారు హైదరాబాదును, ఇతర జిల్లాలను, తెలంగాణ రాష్ట్రం,ఆంధ్ర రాష్ట్రం, అన్ని ప్రాంతాలలో ఉన్న జీవ నదులను, ఆలయాలకు సంబంధించిన పుష్కరిణిలు (కోనేరులు) ఇలాంటి వాటన్నిటికీ వారు ముందుకొచ్చి సహకారం అందిస్తున్నందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలను తెలియజేశారు. ఈరోజు మొదలుపెట్టిన పుష్కరిణి ( కోనేరు) పునరుద్ధరణ కార్యక్రమాన్ని, వచ్చే వైకుంఠ ఏకాదశికి ఆవిష్కరించుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ వేణుగోపాల స్వామి ప్రధాన అర్చకులు శ్రీ తిరుమల మధుసూదనాచార్యులు, శ్రీ ఆచార్య తిరుమల కృష్ణ చైతన్య, శ్రీ తిరుమల రామానుజాచార్యులు, జీవనది ఫౌండేషన్స్ వ్యవస్థాపకురాలు లక్ష్మీ దుర్గ, జాతీయ అధ్యక్షురాలు మంజులా రాణి, కుత్బుల్లాపూర్ గ్రామస్తులు బూడిద రఘురాములగౌడ్, నార్ల కంటి శ్యామ్ కుర్మా, జిట్టా రామేశ్వర్ రెడ్డి,ఎల్లమొల్ల సుధాకర్ గౌడ్, ఠాకూర్ వీరేందర్ సింగ్,ఠాకూర్ విజయేందర్ సింగ్, రత్నం కిరణ్ కుమార్ గౌడ్, కుంట వేణు, గుడ్డి శ్రీనివాస్, ఊరడి మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రకాళీ వైన్స్ లో చోరీ

- రెండు లక్షల విలువగల మద్యం 20,000 నగదు మాయం
- దర్యాప్తు చేపట్టిన పోలీసులు



**తొర్రూరు, డిసెంబర్ 23(వార్తా ప్రభ)**మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలోని భద్రకాళి వైన్స్ లో ఆదివారం అర్ధరాత్రి చోరీకి పాల్పడ్డారు.,గుర్తుతెలియని వ్యక్తులు ఇంటి పెంకులు తీసేసి లోపలికి చొరబడి 20,000 వేల నగదు,రెండు లక్షల విలువ చేస్తే మద్యం బాటిల్లను ఎత్తుకెళ్లారు. సోమవారం ఉదయం షాప్ ఓపెన్ చేయగా ఇంటి పెంకులు తీసేసి ఉండడంతో షాప్ యజమానులకు అనుమానం రాగా సిసి కెమెరా పర్యవేక్షించగా దొంగలు చోరీ చేసినట్లు తెలుసుకున్న యజమాన్యం మరుక్షణమే స్థానిక పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేయగా పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని చోరీ జరిగిన తీరును,సి సీ కెమెరాల్లో రికార్డయిన దృశ్యాలను పరిశీలించిన పోలీసులు క్లూస్ టీమ్ నీ రంగంలోకి దించి ఫింగర్ ప్రింట్లు ఇతర ఆధారాలను సేకరించారు. చోరీ జరిగిన సంఘటన అర్ధరాత్రి 1 గంటల సమయంలో జరిగినట్లు అనుమానిస్తున్నారు.దుండగులు మాస్కులు పెట్టుకొని వైన్స్ లో చోరబడి చోరీ చేసినట్లు సమాచారం. ప్రస్తుతం పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేసి దొంగలను పట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# సందడిగా కృష్ణా తరంగ్ బహుమతి ప్రదానోత్సవం




**విజయవాడ పశ్చిమ, డిసెంబరు 23:(వార్తా ప్రభ ప్రతినిధి)** కృష్ణా తరంగ్ 2024 పేరుతో కె.బి.ఎన్.కళాశాలలో ఈ నెల 10 నుంచి 12వ తేదీ వరకు జరిగిన యూనివర్శిటీ స్థాయి యువజనోత్సవాలలో కెబిఎన్ కళాశాల నుంచి వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రదానోత్సవం సోమవారం కళాశాలలో జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న కృష్ణా యూనివర్శిటీ జట్టును వర్శిటీ రెక్టార్ ఆచార్య మండవ బసవేశ్వరరావు మాట్లాడుతూ తమ యూనివర్శిటీ ఏటా క్రమం తప్పకుండా యువజనోత్సవాలు నిర్వహిస్తూ విద్యార్థులను వివిధ కళారంగాల్లో ప్రోత్సహిస్తోందన్నారు. అపజయాల్ని సోపానాలుగా చేసుకుని విజయాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు. భవిష్యత్తులో జరుగబోయే యువజనోత్సవాలను కూడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా నిర్వహిస్తామన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి మాట్లాడుతూ పోటీలు విద్యార్థుల్లో ఆరోగ్యకరమైన వాతావరణాన్ని పెంచాలన్నారు. పోటీల్లో పాల్గొనడం ద్వారా విద్యార్థుల మానసిక శక్తులు పెరుగుతాయన్నారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు అందజేసారు. వైస్ ప్రిన్సిపాల్స్ పి.ఎల్.రమేశ్, డాక్టర్ కె.రామకృష్ణ సమావేశంలో పాల్గొన్నారు. బహుమతులు పొందిన విభాగాలు: స్కిట్ (ప్రథమ బహుమతి), మైమ్ (ద్వితీయ బహుమతి), మిమిక్రీ (ప్రథమ బహుమతి), క్లే మోడలింగ్ (ప్రథమ బహుమతి), పోస్టర్ మేకింగ్ (ద్వితీయ బహుమతి), స్పాట్ ఫోటోగ్రఫీ (ప్రథమ బహుమతి), ఇన్ స్టాలేషన్ (ప్రథమ బహుమతి), కొలేజ్ (ద్వితీయ బహుమతి), కార్టూనింగ్ (తృతీయ బహుమతి), మెహెందీ (ప్రథమ బహుమతి), ఆన్ స్పాట్ పెయింటింగ్ (ప్రథమ బహుమతి) సొంతం చేసుకున్నారని వివరించారు

# మహిళల ఆర్థిక అభివృద్ధికి సంధ్య ఉత్సవ్ 2024

- సంధ్య ఉత్సవ మేళా ఏర్పాట్లును అంగరంగ వైభవంగా చేయండి
- విజయవాడ నగరపాలక సంస్థల కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాలు

**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పొదుపు సంఘాల సభ్యులకు నిర్వహించబోతున్న సంధ్య ఉత్సవ మేళాను అంగరంగ వైభవంగా జరిపించాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాలు ఇచ్చారు. సోమవారం ఉదయం అర్బన్ కమ్యూనిటీ డెవలప్మెంట్ విభాగం సిబ్బందితో టెలికాన్ఫరెన్స్లో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు స్వయం సహాయక బృందం మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు డిసెంబర్ 25 నుండి డిసెంబర్ 30, వరకు మారీస్ స్టెల్లా కాలేజ్ విజయవాడ లో విజయవాడ నగరపాలక సంస్థ మరియు మెప్మా వారు సంయుక్తంగా నిర్వహించబోతున్న సంధ్య ఉత్సవ 2024 ను అంగరంగ వైభవంగా నిర్వహించాలని, ఈ కార్యక్రమంని మున్సిపల్ మినిస్టర్ పొంగూరు నారాయణ ప్రారంభించబోతున్నారని, అందులో పొదుపు సంఘాల మహిళలు వాళ్ళు తయారుచేసిన ఉత్పత్తుల ప్రదర్శించడమే కాకుండా అమ్మకం చేస్తారు కాబట్టి వారికి సౌకర్యాలు కల్పించడంలో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని, అనే వయసుల వారికి ఆకర్షించే విధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని, అందుకు అనుగుణంగా సంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

# సందెయ్య మెమోరియల్ ట్రస్ట్ సేవలు ప్రశంసనీయం - ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి



**శేరిలింగంపల్లి,డిసెంబర్ 23 (వార్తాప్రభ):**గచ్చిబౌలి డివిజన్ రాయదుర్గం,ఖాజా గూడా ప్రభుత్వ పాఠశాలలో సందయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేవెళ్ల పార్లమెంటు సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి,రవి కుమార్ యాదవ్,కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి సమక్షంలో విద్యార్థిని విద్యార్థులకు రేపు జరగబోయే పరీక్షలను దృష్టిలో పెట్టుకొని ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కొండ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో ఎంతో మంది ధనికులు ఉన్నారు కానీ సహాయం చేసే కొద్ది వారిలో సందెయ్య మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ బిక్షపతి యాదవ్ తన వంతుగా గత 20 సంవత్సరాల నుండి ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే ప్రతి విద్యార్థికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలను చేపడుతూ అన్ని విధాలుగా ఆదుకోవడంలో ఈ ట్రస్ట్ నిర్వాహకులు ముందంజలో ఉండడం అభినందనీయమని తెలుపుతూ.పేద,మధ్యతరగతి విద్యార్థిని,విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని అనుభవిజ్ఞులైన ఉపాధ్యాయులచే మోడల్ పేపర్ తయారు చేయించి ఎవరైతే చదువులో వెనుకబడి ఉన్నారో వారికి ఈ స్టడీ మెటీరియల్ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు విద్యార్థులంతా ఈ మెటీరియల్ ని చక్కగా వినియోగించుకొని మంచి మార్కులు సంపాదించి ఈ పాఠశాలకు,ఉపాధ్యాయుల కు ట్రస్టు నిర్వాహకులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు.గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే ప్రతి విద్యార్థి మా ట్రస్ట్ అందిస్తున్న ఉచిత స్టడీ మెటీరియల్ బాగా సద్వినియోగపరచుకొని మంచి మార్కులు సాధించాలని రాబోయే రోజుల్లో కూడా ఈ నిరుపేద విద్యార్థులకు మా ట్రస్ట్ తరఫున అనేక సేవా కార్యక్రమాలు చేసి వారు అభివృద్ధి పథంలో నడిచే విధంగా కృషి చేస్తామని ట్రస్టు నిర్వాహకులు రవికుమార్ యాదవ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తాజ్ కుమార్,చంద్రశేఖర్ రెడ్డి,నరేందర్ ముదిరాజ్, కృష్ణ,నరేందర్ యాదవ్,హనుమంతు నాయక్ శ్యామ్,రమేష్,అమర్ యాదవ్,సామ్రాట్ గౌడ్,తిరుపతి,మల్లేష్,రాజు,నిర్మల,భారతి,కల్పన మొదలగు వారు పాల్గొన్నారు.





# గోపికా గీతం (తిరుప్పావై)

## ధనుర్మాస స్నాన, వ్రత సంకీర్తనం ఎనిమిదవ పాశురం:

"కీళ్ వానమ్ వెళ్ళెన్రు ఎరుమై శిరువీడు
మేయ్ వాన్ పరన్దనకాణ్ మిక్కుళ్ళ పిళ్ళైగళుమ్
పోవాన్ పోగిన్రారై పోగామల్ కాత్తున్నై
కూవువాన్ వన్దు నిన్రోమ్ కోదుకలముడైయ
పావాయ్ ! ఎళున్దిరాయ్ పాడిప్పరైకొణ్డు
మావాయ్ ! పిళన్దానై మల్లరై మాట్టియ
దేవాదిదేవనై చ్చెన్రునామ్ శేవిత్తాల్
ఆవావెన్రా రాయ్ న్దరుళేలో రెమ్బావాయ్."

**వివరణ:**ఓ యాదవ బాలలతా!తెల్లవారుతున్న ప్రాతఃకాలంలో మంచు కరిగి, పశువులు పాకలను వదిలి మేత కోసం బయలుదేరాయి.నీ తోటి గోపికలు స్నానం చేయడానికి సిద్ధమై, నిన్ను వేచి ఉన్నారు. ఈ సమయంలో నిద్రలో ఉండటం తగదు.శ్రీకృష్ణుడు తన దివ్య లీలలతో, కేశీ రాక్షసుని నోటిని రెండు భాగాలుగా చీల్చి, చాణూర ముష్టికుల వంటి వీరులను మట్టు పెట్టాడు.అతని మహిమలను కీర్తిస్తూ, ఆ స్వామిని సేవించిన వారికి ఆయన దయ తప్పక లభిస్తుంది.ఆయన దేవాదిదేవుడు, జగత్ప్రభువు. ఆయనను సేవించడం ద్వారా మనకు పరమశాంతి లభిస్తుంది.ఓ గొల్ల భామినీ!త్వరగా మేల్కొని, మనతో కలిసి ఆ దివ్య అనుభవానికి చేరువవ్వు.

**సందేశం:**ఈ పాశురం మనకు ఆధ్యాత్మిక జాగృతికి పిలుపునిస్తుంది.

1. ప్రకృతి మేల్కొన్నప్పుడు, మనమూ నిద్ర లేచి భగవంతుని సేవలో నిమగ్నమవ్వాలి.
2. శ్రీకృష్ణుని దివ్య గుణాలను కీర్తించడం ద్వారా మన ఆత్మ శుద్ధి చెందుతుంది.
3. భక్తి మరియు వినయంతో భగవంతుని సన్నిధిని పొందగలమన్న ఆశ ఈ పాశురంలో వ్యక్తమవుతుంది. ఓ గొల్లభామలారా! రండి, మాతో కలిసి శ్రీకృష్ణుని సేవలో భాగస్వామ్యులవండి.ఆయన మహిమలను కీర్తిస్తూ, పరమానందాన్ని అనుభవిద్దాం!

ఆండాళ్ తిరువడిగలే శరణం

**రచయిత - వై.ఎస్. యాదవ్, చైర్మన్, జై యాదవ్ జై మాధవ్ ట్రస్ట్.**

# అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలను విధిగా పాటించాలి

## –కార్పొరేటర్ రోజా దేవి



**కూకట్ పల్లి,డిసెంబర్ 23(వార్తాప్రభ):**అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలను విధిగా పాటించాలనీ వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు పేర్కొన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్లోని హనుమాన్ నగర్, వివేకానంద నగర్ కాలనీలలో జరుగుతున్న సిసి రోడ్డు పనులను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సీవరేజ్ లైన్స్ సరిగా లేవని మురుగునీరు ఇంటి లోపలికి వస్తుందని కార్పొరేటర్ దృష్టికి తీసుకువస్తే జిహెచ్ఎంసి ఏఈ నికిల్, హెచ్ఎండబ్ల్యూఎస్ మేనేజర్ ప్రియాంక లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సిసి రోడ్ నీ నాణ్యతతో వేసి క్యూరింగ్ చేసి వీలైనంత తొందరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అలాగే సివరేజ్ లైన్స్ మార్చి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేయాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు నరసింహ,ఎర్రన్న,కుమార్ యాదవ్,పరమేష్ గౌడ్, వెంకటయ్య,కాసిం,నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# మహా పడిపూజ కార్యక్రమానికి రావలసిందిగా ఈటెల రాజేందర్ ను ఆహ్వానించిన వడ్డేపల్లి



**కూకట్ పల్లి,డిసెంబర్ 23(వార్తాప్రభ):**కూకట్ పల్లి సర్కిల్ పరిధిలోని వివేకానంద నగర్ లో గల శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానం లో డిసెంబర్ 31వ తేదీన నిర్వహించే మహా పడిపూజ కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా కోరుతూ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ ను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆహ్వాన పత్రాన్ని అందజేస్తూ శాలువాతో సత్కరించారు. అనంతరం ఈటల రాజేందర్ మాట్లాడుతూ హరిహర పుత్రుడు శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమానికి తప్పకుండా హాజరు అవుతానని ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొంటారని హామీ ఇచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో కూకట్పల్లి అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, వివేకానంద నగర్ డివిజన్ అధ్యక్షులు నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ నోట జోలపాట

అమ్మ ప్రేమ ఘనమైనది
అవనిలో సాటిలేనిది
పిల్లల పెంపకంలో
మిగుల నైపుణ్యమున్నది
పెడుతుంది గోరు ముద్దలు
చెపుతుంది మంచి మాటలు
ప్రేమనంత రంగరించి
నింపుతుంది చిరు బొజ్జలు
వినిపించును నీతి కథలు
సవరించును చెడు గుణములు
అమ్మ గృహమున తొలి గురువు
పిల్లలకు కామధేనువు
పాడుతుంది జోలపాట
పరికింప అమృతంబు ఊట



శుభములెన్నొ అమ్మ నోట
ఆమె ఇంట కంచుకోట

**గద్వాల సోమన్న**

9966414580.

# సాంస్కృతిక పునర్వికాసం అవసరం

● పెనుగొండ లక్ష్మీనారాయణ, అరసం జాతీయ అధ్యక్షులు



గుంటూరు,డిసెంబర్ 23 (వార్తాప్రభ) : భారత సమాజంలో సాంస్కృతిక పునర్జీవనం, పునర్వికాసం నేడు ఎంతైనా అవసరం ఉందని అరసం జాతీయ అధ్యక్షులు, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారాన్ని అందుకోబోతున్న పెనుగొండ లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. ఈనెల 22వ తేదీ ఆదివారం గుంటూరులోని జనచైతన్య వేదిక హాలులో కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం ప్రకటించిన సందర్భంగా ఏర్పాటు చేసిన పెనుగొండ లక్ష్మీనారాయణ అభినందన సభకు జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి అధ్యక్షత వహించారు. పెనుగొండ లక్ష్మీనారాయణ ప్రసంగిస్తూ కులాలు, మతాలు, అసమానతలు, విద్వేషాలు లేని సమాజాన్ని సాధించుకున్న రోజున గురజాడ, శ్రీశ్రీ, గుర్రం జాషువా ల సాహిత్యం చదివే అవసరం ఉండదన్నారు. ప్రజలు పఠనా శక్తిని పెంపొందించుకోవాలని, అద్భుతమైన తెలుగు సాహిత్యాన్ని నిరంతరం అధ్యయనం చేస్తూ సమాజ చైతన్యానికి తోడ్పడాలన్నారు. రాజ్యాంగ పీఠికలో పేర్కొన్న సామ్యవాద, లౌకిక వాదాలకు తూట్లు పొడుస్తూ కషాయీకరణ జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా సాహితీవేత్తలపై దాడులు చేస్తూ భావ వ్యక్తీకరణ స్వేచ్ఛకు భంగం కలిగిస్తున్నారని వివరించారు. తన తల్లిదండ్రులు తనను అత్యంత ప్రజాస్వామ్యంగా పెంచారని, నేడు తనకు లభిస్తున్న పురస్కారం అరసం సంస్థకే దక్కుతుందని కృతజ్ఞత తెలిపారు. ప్రధాన వక్తగా విచ్చేసిన మాజీ మంత్రివర్యులు డొక్కా మాణిక్య వరప్రసాద్ ప్రసంగిస్తూ పెనుగొండ లక్ష్మీనారాయణ గత 50 సంవత్సరాలుగా అందిస్తున్న సాహిత్యం సమాజ మలుపులో కీలక పాత్ర పోషించిందన్నారు. పెనుగొండతో ముచ్చటు, వారి మండలికంతో కూడిన చలోక్తులు అర్థవంతంగా ఉండి ఆలోచన రేకెత్తిస్తాయని పేర్కొన్నారు. సభకు అధ్యక్షత వహించిన వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి ప్రసంగిస్తూ పెనుగొండ లక్ష్మీనారాయణ కథా ప్రేమికుడని, నిర్మోహమాట విమర్శకులని అన్నారు. తన జీవితాన్ని పొగాకు కంపెనీలో గుమస్తాగా ప్రారంభించి, అంచెలంచెలుగా ఎదిగి స్వయంకృషితో జాతీయ స్థాయికి చేరడం హర్షణీయమన్నారు. అభ్యుదయ వామపక్ష భావాలతో తన జీవితం మొత్తం కొనసాగుతుందన్నారు. పెనుగొండ లక్ష్మీనారాయణ విమర్శ వ్యాసాలు దీపిక కు కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం ఈయడంపట్ల అభినందనీయమన్నారు. హిందూ కళాశాల తెలుగు శాఖాధిపతి ప్రొఫెసర్ యల్లాప్రగడ మల్లికార్జున రావు ప్రసంగిస్తూ సాహిత్యానికి రచ్చబండ, వేల మిత్రులకు అండ, మా పెనుగొండ అని వారి సాహితీ సేవలను కొనియాడారు. పెనుగొండ వారి స్నేహభావంతో పూర్తిగా ప్రభావితమైన వ్యక్తినని తన అనుభవాలను పంచుకున్నారు. ఫోటోజెనిక్ మెమొరీ పెనుగొండ లక్ష్మీనారాయణకు కలిగిన అద్భుత వరమని తెలిపారు. అరసం రాష్ట్ర కార్యదర్శి కె. శరత్ చంద్ర ప్రసంగిస్తూ అరసంలో సామాన్య సభ్యునిగా చేరి, 50 సంవత్సరాలు పయనించి జాతీయ అధ్యక్షులుగా ఎంపిక కావటం, నేడు కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం సాధించడం గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు లింగంశెట్టి ఈశ్వరరావు, ప్రముఖ సాహితీ వేత్తలు డాక్టర్ వి. సింగారావు, డాక్టర్ సూర్యదేవర రవికుమార్, కాట్రగడ్డ దయానంద్, సీనియర్ జర్నలిస్ట్ జర్నలిస్టు యూనియన్ నాయకులు నిమ్మరాజు చలపతి రావు, రచయిత సామాజిక విశ్లేషకులు టి.ధనుంజయ రెడ్డి, సీనియర్ న్యాయవాది గూడపల్లి నాగేశ్వరరావు, డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లు తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా పెనుగొండ లక్ష్మీనారాయణకు శాలువా కప్పి, మెమెంటో అందించి ఘనంగా సత్కరించి, అభినందనలు తెలిపారు.

## రీజనల్ మీట్ ఆటల పోటీలలో వాసవి విద్యార్థుల ప్రతిభ



పెడన,డిసెంబర్ 23 (వార్తాప్రభ) : ఐ పి ఎస్ జిఎం 2024 రీజనల్ మీట్ ఆటల పోటీలలో వాసవి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. ఆ వివరాలను కళాశాల ప్రిన్సిపాల్ ప్రసాద్ సోమవారం నాడు స్థానిక విలేకరులకు తెలిపారు. ఈనెల 20,21 తేదీల్లో విజయవాడలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో స్టేట్ బోర్డు ఆఫ్ పాలిటెక్నిక్ వారు ఈ పోటీలను నిర్వహించారు. ఐపీఎస్ జిఎం -2024 పోటీలలో పతకాలు సాధించిన విద్యార్థులను చైర్మన్ ప్రసాద్ కార్యదర్శి మెహర్ బాబా కరస్పాండెంట్ కుమార్ బాబు ఈడీ లు బాబా సాయికుమార్ తదితరులు అభినందించారు

## నిరుపేద కుటుంబాన్ని ఆదుకున్న డాక్టర్ కొల్లూరి



పెడన,డిసెంబర్ 23 (వార్తాప్రభ) : స్థానిక జగపతి థియేటర్ నందు నివాస ముంటున్న చిట్టూరి సుబ్బారావు గత కొంతకాలంగా నెత్తుటి వాంతులు తో బాధపడుతున్నాడు. నిరుపేదలైన సుబ్బారావు కుటుంబం కూతురు సహాయంతో కలంకారి వస్త్రాలు టైలరింగ్ చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధితో బాధపడుతూ వైద్యానికి ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని వారి కుటుంబ సభ్యులు అఖిల భారత ఆర్యవైశ్యుల పరిరక్షణ సమితి (ఆప్స్) వ్యవస్థాపకులు డా. కొల్లూరి చిన్నాకు తెలియజేసి ఆర్థిక సహకారం అందించమని కోరగా వెంటనే స్పందించిన డా. కొల్లూరి చిన్నా, సుబ్బారావు నివాసానికి వెళ్లి ఆరోగ్యం పరిస్థితిని తెలుసుకొని వైద్య ఖర్చుల నిమిత్తం ఐదువేల రూపాయల నగదును, ఊపిరితిత్తులు వ్యాధికి సంబంధించిన ఐదువేల రూపాయల విలువచేసే మందులను మొత్తం పదివేల రూపాయలు ఆర్థిక సాయంతో పాటు వివిధ రకాల పండ్లు అందజేసి మరోసారి తన మానవత్వాన్ని, దయార్థ గుణాన్ని చాటుకుని ఆ కుటుంబానికి ఒక భరోసాని ఇచ్చారు డా. కొల్లూరి. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ఆర్గనైజింగ్ కార్యదర్శి కొల్లూరి రాజా ఉత్సవముల కమిటీ కన్వీనర్ కొల్లూరి రాధాకృష్ణ గుప్తా భారతీయ జనతా పార్టీ బంటుమిల్లి మండల ప్రధాన కార్యదర్శి జల్లూరి కిరణ్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## ఐ.ఎన్.టి.యు.సి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన జనక్ ప్రసాద్...



సత్తుపల్లి,డిసెంబర్ 23 (వార్తాప్రభ) : నూతన సంవత్సరం పురస్కరించుకుని సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ – ఐ.ఎన్.టి.యు.సి క్యాలెండర్ ను ఆవిష్కరించిన తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజర్ బోర్డ్ చైర్మన్ , సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్. వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సహాయ సహకారాలతో సింగరేణి కార్మికులకు సొంత ఇంటి కల , పెర్క్స్ పై ఇన్కమ్ టాక్స్ మినహాయింపు త్వరలో నెరవేరుస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పరిపాలనలో సింగరేణి సంస్థ కు పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని ఉద్యోగుల సంక్షేమం , నూతన హక్కుల సాధనలో ఎల్లప్పుడు ఐ.ఎన్.టి.యు.సి యూనియన్ కార్మికుల పక్షాన పోరాటం చేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎన్.టి.యు.సి సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్ , జనరల్ సెక్రటరీ ఆల్బర్ట్ , కొత్తగూడెం వైస్ ప్రెసిడెంట్ రజాక్ , కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పితాంబరం , ఏరియా నాయకులు గౌస్ , తీగల క్రాంతి కుమార్ , ఫిట్ సెక్రటరీలు రామారావు , బాలాజీ , నాగేశ్వరరావు , చిలుక రాజయ్య , సత్తార్ , కుమారస్వామి , మోహన్ రెడ్డి , అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు కోటి , సురేష్ , నాయకులు పొట్టి కిరణ్ , రషీద్ , నరేందర్ , శుక్రు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## సిద్ధార్థ విద్యాలయలో సెమీ క్రిస్మస్ వేడుకలు







హనుమాన్ జంక్షన్,డిసెంబర్ 23 (వార్తాప్రభ) : బాపులపాడు మండలంలోని బాపులపాడు గ్రామంలోని స్థానికంగా ఉన్నటువంటి సిద్ధార్థ విద్యాలయలో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి వీరమాచనేని ధనలక్ష్మి, వైస్ ప్రిన్సిపల్ బాలస్వామి, ఉపాధ్యాయుడు రాజేష్ అతిధులుగా పాల్గొన్నారు. అలాగే ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి వీరమాచనేని ధనలక్ష్మి మాట్లాడుతూ పిల్లలు బాగా చదువుకోవాలి మరియు తలిదండ్రుల మాటలు, ఉపాధ్యాయుల మాటలు విని అభివృద్ధి చెందాలని కొరారు. అలాగే పాస్టర్ మరియు మెథ్స్ టీచర్ అయిన కొలకలూరి రాజేష్ ప్రార్థన తో మంచి వాక్యం చెప్పి విద్యార్థులను దీవించారు. విద్యార్థులు తమ ఆటపాటలతో అందరని అలరించారు. చివరిగా ప్రైమరి ఇన్ చార్జ్ శ్రీదేవి మేడమ్ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియ చేశారు.

## దేశానికి వెన్నెముక అన్నదాత

● అన్నదాత లేని సమాజాన్ని ఊహించలేం ● జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా రైతన్నలను సత్కరించిన మంత్రి సుభాష్



రామచంద్రపురం,డిసెంబర్ 23 (వార్తాప్రభ) : ఈ దేశానికి వెన్నెముక అన్నదాత అని, అందరి ఆకలి తీర్చేందుకు రేయింబవళ్లు మట్టిని నమ్ముకుని శ్రమించే కష్టజీవులని, వారే నిజమైన హీరోలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకుని రామచంద్రపురం నియోజవర్గం కాజులూరు మండలంలోని తర్లంపూడిలో పలువురు రైతులను మంత్రి సుభాష్ సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ దేశంలో అన్నదాత లేని సమాజాన్ని ఊహించలేమని, వ్యవసాయం అనే పదంలోనే 'సాయం' ఉందన్నారు. దేశానికి నిజమైన సంపద అన్నదాతలేనని, వారి రుణం తీర్చుకోలేదని ప్రశంసించారు. అందరి ఆకలి తీర్చడం కోసం ఎండకు, వానకు ఓర్చుకుని ఆరుగాలము కష్టపడి పంటలు పండిస్తున్నారన్నారు. రైతు పదివేళ్లు మట్టిలో పెడితేనే మన ఐదు వేళ్ళు నోట్లో కెలతాయన్నారు. అన్నదాతకు అండగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని,పంటకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు, పంట సొమ్ము 24 గంటల్లో రైతుల ఖాతాలో వేస్తున్నామని వెల్లడించారు.రాష్ట్ర బడ్జెట్లో వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చినట్లు తెలిపారు. రైతుల సమస్యల పట్ల విశేష కృషి చేసిన మన దేశ పూర్వ ప్రధాని, స్వర్గీయ చరణ్ సింగ్ ను స్మరించుకుంటూ ప్రతి ఏటా డిసెంబర్ 23న జాతీయ రైతు దినోత్సవం జరుపుకుంటామని ఈ సందర్భంగా మంత్రి సుభాష్ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## గడ్డమణుగు లోయ గ్రామ ప్రజల సమస్యలు పరిష్కరించండి

● అసిస్టెంట్ కలెక్టర్ శుభం నోఖ్వాల్



జి.కొండూరు,డిసెంబర్ 23 (వార్తాప్రభ) : గడ్డమ-ణుగు లోయ గ్రామ ప్రజల సమస్యలు పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ మరియు జి.కొండూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి(స్వతంత్ర హోదా) శుభం నోఖ్వాల్ అధికారులను ఆదేశించారు.స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పీజీఆర్ ఎస్) నిర్వహించిన అనంతరం ఆయన ఎంపీపీ వేములకొండ లక్ష్మీతిరు పతమ్మ, ఎంపిడివో బి.వి.రామకృష్ణ నాయక్, ఐసిడిఎస్,వివిధ శాఖల అధికారులతో కలిసి గడ్డమణుగు లోయ గ్రామాన్ని సందర్శించారు.అక్కడ నివాస గృహాల ను పరిశీలించి వారి స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు.లోయ గ్రామంలో వలస కార్మికులు వారి పిల్లలు అనేక సమస్యలతో ఇబ్బంది పడుతు న్నట్లు శుభం నోఖ్వాల్ గుర్తించారు. ముఖ్యంగా అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారులకు, పాఠశాలలకు వెళ్లే విద్యార్థులలో చాలా మందికి ఆధార్ కార్డులు లేకపోవడం, ఆధార్ అప్డేట్ చేయకపోవడం,తీవ్ర మంచినీటి సమస్య కరెంట్, తదితర మౌలిక సదుపాయాలు లేక అక్కడి వలస కార్మికులు ఇబ్బంది పడుతున్నట్లు గుర్తించారు.వెంటనే అసిస్టెంట్ కలెక్టర్ శుభం నోఖ్వాల్ స్పందించి వారం లోగా ఆధార్ కార్డులు అప్డేట్ చేయడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖా అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ పిఓపిఆర్ అండ్ ఆర్ డి వై.బసవలింగేశ్వరరావు, ఐసిడిఎస్ జి. కొండూరు సెక్టార్ సూపర్వైజర్ జోజి కటాక్షం,గడ్డమణుగు గ్రామ పంచాయతీ కార్యదర్శి కొమరగిరి పులి గంగాధర్,గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అండర్ 17 క్రికెట్ టీంకు నలంద విద్యార్థులు



కంకిపాడు,డిసెంబర్ 23 (వార్తాప్రభ) : కృష్ణాజిల్లా అండర్ 17 క్రికెట్ టీంకు నలంద విద్యార్థులు ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ నాగలక్ష్మి అన్నారు. మండలంలోని ఈడుపుగల్లు గ్రామం నలంద పాఠశాలలో విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 21వ తేదీన మచిలీపట్నంలో ఏజే నేషనల్ కాలేజీలో నిర్వహించే క్రికెట్ ఆటల పోటీల్లో అండర్ 17 జిల్లా స్థాయి పోటీలకు ఎల్ మోక్షిత, ఎం. జైశ్రీ, ఎంపిక అయ్యారని తెలిపారు. జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో జరిగే క్రీడల్లో కూడా ఎంపిక కావాలని సూచించారు. క్రీడల్లో తర్ఫీదు ఇస్తున్నటువంటి పి.ఈ. టి డి. ప్రసాదం అభినందించారు.

## దాతలు సేవలు సద్వినియోగపరుచుకోవాలి



కంకిపాడు,డిసెంబర్ 23 (వార్తాప్రభ) : మండలంలోని ఉప్పులూరు గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో జంపాన రాఘవయ్య కుమారుడు సుధాకర్, సోదరి అమర జ్యోతి అందజేసినటువంటి భోజనం స్టీల్ ప్లేట్లను తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అన్నే ధనయ్య చేతుల మీదుగా సుమారు 150 మంది విద్యార్థిని, విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ధనయ్య మాట్లాడుతూ దాతలు అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగపరచుకొని, ఎంచుకున్న రంగాల్లో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రతినిధులు చలసాని రాధాకృష్ణ, కొనతం సుబ్రమణ్యం, కొండవీటి శివయ్య, పడవల మధుసూదనరావు, హరికృష్ణ, ప్రసాద్, వీరస్వామి, పాపారావు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నేటితో ముగియనున్న శ్రీ పైడమ్మ అమ్మవారి సంబరాలు








పెడన,డిసెంబర్ 23 (వార్తాప్రభ) : జిల్లా వ్యాప్తంగా ప్రసిద్ధి సాధించిన శ్రీ పైడమ్మ అమ్మవారి సంబరాలు మంగళవారంతో ముగియనున్నాయి. సోమవారం నాటికి పది రోజులు పాటు అత్యంత భక్తిశ్రద్ధలతో కోలాహాలంగా సంబరాలు జరిగాయి. 7,9 వ రోజుల్లో సంబరాలు అంబరాన్ని అంటాయి.సిడి బండ్లు ఈ సంబరాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మేళ తాళాలు డప్పు వాయిద్యాలు సాంస్కృతిక కార్యక్రమాలుతో ప్రధాన రహదారులు కిక్కిరిసిపోయాయి. శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ మాజీ శాసనసభ్యులు బూరగడ్డ వేద వ్యాస్ మున్సిపల్ చైర్ పర్సన్ కటకం నాగకుమారి లాంటి ప్రజా ప్రతినిధులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి తిక్కిశెట్టి వెంకట మోహనరావు మున్సిపల్ కమిషనర్ మన్నెం గోపాలరావు ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేకమైన ఏర్పాటు చేశారు.

## అర్హత కలిగిన స్కూల్ అసిస్టెంట్లను పక్కన పెట్టి

● బోధనా రంగంలో కనీస అవగాహన లేని నాన్ టీచింగ్ స్టాఫ్ కు జూనియర్ లెక్చరర్ పదోన్నతులా !?

● వెంటనే నిలిపివేయండి . ● ఏ డిపార్ట్మెంట్లోనూ లేని విధంగా గెజిటెడ్ హోదా కలిగినటువంటి జూనియర్ లెక్చరర్ పోస్ట్ కు నాన్ టీచింగ్ స్టాఫ్ తో పదోన్నతులు ఇవ్వడం అత్యంత బాధాకరం. ● నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్

విజయవాడ, డిసెంబర్ 23 (వార్తాప్రభ) : ఎన్ సి టి ఈ నిబంధనలకు విరుద్ధంగా సర్వీసులో ఒక్కసారి కూడా పాఠాలు చెప్పని నాన్ టీచింగ్ సిబ్బందికి ఇబ్బడి ముప్పడిగా గెజిటెడ్ హోదా కలిగిన జూనియర్ లెక్చరర్ గా పదోన్నతులవటం అత్యంత బాధాకరమని వెంటనే నిలిపివేయాలని నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కరుణ హరికృష్ణ మరియు మాగంటి శ్రీనివాస రావులు ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే ఇలాంటి చర్యల ద్వారా ప్రభుత్వ జూనియర్ కళాశాల అంటే తల్లిదండ్రులకు నమ్మకం లేకుండా చేశారని అర్హత కలిగిన స్కూల్ అసిస్టెంట్లు లక్షల మంది ఉన్నా వారిని పదోన్నతి ద్వారా జూనియర్ కళాశాలకు తీసుకోకుండా కేవలం ఒక జీవో ని అడ్డం పెట్టుకుని ఇబ్బడి ముబ్బడిగా గెజిటెడ్ హోదా కలిగిన జూనియర్ లెక్చరర్ పోస్ట్ కు పదోన్నతులు ఇవ్వడం ప్రభుత్వ విద్య వ్యవస్థ పతనానికి తార్కానంగా పేర్కొన్నారు. ఇలాంటి చర్యలు ప్రభుత్వ విద్యా వ్యవస్థ నిర్లక్ష్యానికి గురికావడం కు అద్దం పడుతూ ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో ఏ పోస్టుకు లేనివిధంగా 90% ఇంటర్మీడియట్ జూనియర్ కళాశాల లెక్చరర్ పోస్టులను నేరుగా భర్తీ చేసే విధంగా అడ్డుగోలుగా ఇచ్చిన 223 ఉత్తర్వులను దశాబ్దాలుగా కొనసాగిస్తూ అటు విద్యార్థి వర్గానికి ఇటు ఉపాధ్యాయ వర్గానికి తీవ్ర అన్యాయం చేస్తున్నారని పేర్కొన్నారు. జూనియర్ లెక్చరర్ పోస్ట్ కు గ్రాడ్యుయేషన్ తో పాటుగా బీఈడీ తప్పనిసరిగా చేసి ఉండాలని నిబంధనను పాటించకుండా కనీసం బోధనా రంగంలో కనీస అవగాహన లేని వారికి బోధన రంగంలో అత్యంత ప్రాముఖ్యమైన జూనియర్ లెక్చరర్ గా గెజిటెడ్ హోదా కల్పిస్తూ ఉత్తర్వులు ఇవ్వడం పట్ల తమ నిరసనను ఆవేదనను వ్యక్తం చేస్తూ వెంటనే ఉత్తర్లను నిలిపివేయాలని, 223 జీవో ని రద్దుచేసి 302 జీవో ఆధారంగా అర్హత కలిగిన ప్రభుత్వ మరియు పంచాయతీరాజ్ స్కూల్ అసిస్టెంట్లకు పదోన్నతులు కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## మైలవరంలో ఎరువుల షాపుల్లో తనిఖీలు

● అనుమతులు లేని బయోప్రొడక్ట్ అమ్మకాలకు బ్రేక్



మైలవరం,డిసెంబర్ 23 (వార్తాప్రభ) : మైలవరం పట్టణంలోని పలు ఎరువుల, పురుగు మందు షాపుల్లో కైకలూరు మండల సహాయ వ్యవసాయ సంచాలకులు(రెగ్యులర్) గంగాధర రావు, ఎన్. ఎస్ ప్రవీన్ కుమార్ లు సోమవారం స్థానిక వ్యవసాయ అధికారులతో కలిసి బయోప్రొడక్ట్ లపై తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీలలో అనుమతులులేని రూ.1, 03,314 ల విలువగల బయోప్రొడక్టులు మరియు ఎరువుల అమ్మకాలను నిలుపుదల (స్టాఫ్ సేల్స్)చేశారు.తదుపరి ఉత్తర్వు లు వచ్చేవరకు అమ్మటానికి వీలు లేదని షాపుల యజమానులకు సూచించారు. ఈ తనిఖీల్లో మైలవరం సహాయ వ్యవసాయ సంచాలకులు యమ్.శ్రీనివాసరావు,మండల వ్యవసాయ అధికారి కె.సంధ్యారాణికి పాల్గొన్నారు.

## నరేగా ఆధ్వర్యంలో మునగ మొక్కల పంపిణీ



విస్సన్నపేట,డిసెంబర్ 23 (వార్తాప్రభ) : స్థానిక మండల కేంద్రంలో నరేగా ఆధ్వర్యంలో మునగ మొక్కలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చిన్న రాట్నాలు, గ్రామ సర్పంచ్ సాదుపాటి నాగమల్లేశ్వరి కోటేశ్వరరావు దంపతులు, కూటమి సభ్యులు( టిడిపి జనసేన బిజెపి )చేతుల మీదుగా ఐదువేల మునగ మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మాట్లాడుతూ మునగకాయతో పాటు మునగ ఆకు కూడా ఎంతో శ్రేష్టమైందని మన శరీరానికి ఎంతో మేలు చేస్తుందని ఆయన చెప్పారు. నాణ్యమైన మన్నికైనా వంగడాలను శాస్త్రీయ ప్రక్రియలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా విత్తన శుద్ధి అయిన సీడ్స్ ను సేకరించి విత్తటం జరిగిందన్నారు. ఇది ఉత్తర భారతదేశానికి చెందిన మొక్క అయ-ిన ఆసియా ఆఫ్రికా వంటి ఇతర ఉష్ణ మండల ఉప ఉష్ణ మండల ప్రదేశాలలో కూడా పెరుగుతోందని ఔషధాలలో శతాబ్దాలుగా మునగ ఆకులు పువ్వులు విత్తనాలు ఉపయోగిస్తున్నారని మధుమేహం, దీర్ఘకాలిక మంట, బ్యాక్టీరియల్, వైరల్, ఫంగల్ ఇన్ఫెక్షన్, కీళ్లనొప్పి, గుండె ,ఆరోగ్యం, కొలెస్ట్రాల్, ఆర్థరైటిస్ ,అధిక రక్తపోటు, ఔషధాల వలన కాలేయం దెబ్బతినటం, కడుపు పూతలు, ఆస్మాగాయం మాన్పుట, ప్రనోత్పత్తి నిరోధించడానికి, పెద్దపేగు క్యాన్సర్, అతిసారం వంటి రోగాలకు న్యాయం చేయటానికి మునగ దోహదపడుతుందని శాస్త్రవేత్తలు చెపుతున్నారన్నారు. 300 రోగాలకు మునగా ఔషధంగా పనిచేస్తుందని సర్వత్ర ఆయుర్వేదం వైద్యులు తెలియజేస్తున్నారన్నారు. ఏపీవో అనురాధ దాస్ వెంకటరమణ రాణి తదితరులు పాల్గొన్నారు.

## అభినందనలు తెలిపిన కొర్లమండ టిడిపి నాయకులు



విస్సన్నపేట,డిసెంబర్ 23 (వార్తాప్రభ) : సోక్రటీస్ రీసెర్చ్ యూనివర్సిటీ ఢిల్లీ ఆధ్వర్యంలో విస్తృత సేవలు అందిస్తున్న టిడిపి సీనియర్ నాయకులు రైతుబిడ్డ నిగర్వి దయార్థ హృదయుడు లయన్ ఎన్ టి వెంకటేశ్వరరావుకు డాక్టరేట్ అందుకున్న శుభ సందర్భంలో కొర్లమండ టిడిపి సీనియర్ నాయకులు నెక్కలపు శ్రీనివాసరావు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# అక్షయ ఫౌండేషన్ కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే రాము..



**గుడివాడ,డిసెంబర్ 23 (వార్తాప్రభ) :** అక్షయపాత్ర ఫౌండేషన్ మంచి లక్ష్యంతో సమాజానికి అందిస్తున్న సేవలు అమోఘమని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కొనియాడారు. గుంటూరు జిల్లా, మంగళగిరి –ఆత్మకూరు లోని అక్షయ–పాత్ర ఫౌండేషన్ కేంద్రంను ఎమ్మెల్యే రాము పర్యటించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ కేంద్రంలో ఆహార పదార్థాల తయారీ యంత్రాల పనితీరు.. రుచికి, సుచికి ప్రాధాన్యత ఇస్తూ ఆహార పదార్థాలు తయారుచేసే విధానాన్ని అక్షయ ప్రతినిధులు ఎమ్మెల్యే రాముకు వివరించారు. అనంతరం ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మీడియాతో మాట్లాడుతూ.. అక్షయ పాత్ర ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పిల్లలకు కావాల్సిన పోషకాహారాన్ని అందిస్తూ, పిల్లల్లో పోషక లోపం లేకుండా చేస్తున్న సేవలు ఎనలేనివన్నారు. చిన్నారులకే కాకుండా నిత్యం లక్షలాదిమందికి అన్నా క్యాంటీన్ల ద్వారా రుచి, సుచితో కూడిన ఆరోగ్యకరమైన ఆహారాన్ని నిత్యం అందించడం గొప్ప విషయమని కొనియాడారు. గుడివాడ లో అత్యంత ఆధునిక యంత్ర సామాగ్రితో అక్షయ ఫౌండేషన్ ఏర్పాటు చేసేందుకు అన్ని విధాలుగా తన సహకారాన్ని అందిస్తానని ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రతినిధులకు ఎమ్మెల్యే రాము హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే రాముకు.. అక్షయ ఫౌండేషన్ సభ్యులు గోకులక్షేత్రం ఫోటో ఫ్రేమ్ ను జ్ఞాపికగా అందజేశారు. ఈ కార్యక్రమంలో హరే కృష్ణ ముమెంట్ ఆంధ్ర రీజనల్ అధ్యక్షుడు వంశీ ధర దాస, అన్నా క్యాంటీన్స్ పబ్లిక్ రిలేషన్స్ ప్రతినిధి రఘునందన్ దాస, అక్షయ ఫౌండేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# "సర్దార్" పాశం వెంకటేశ్వరరావు యాదవ్ 41 వ వర్ధంతి ఘన నివాళులు

● సర్దార్ పాశం వేంకటేశ్వర రావు యాదవ్ సేవలు ప్రశంసనీయం









**గుంటూరు,డిసెంబర్ 23 (వార్తాప్రభ) :** వర్సటైల్ సర్వీసెస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్వాతంత్ర సమరయోధులు, మాజీ కౌన్సిలర్, కవి, రచయిత, సర్దార్ బిరుదాంకితుడు అయినా స్వర్గీయ పాశం వెంకటేశ్వరరావు యాదవ్ 41 వ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పాత గుంటూరు యాదవ హైస్కూల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఎగ్జామినేషన్ కిడ్స్ మరియు స్నాక్స్ పంపిణీ చేయడం జరిగింది. కనీస చదువు లేకున్నా చందస్సుతో కూడిన సాహిత్య రచన చేసి పలువురిచే ప్రశంసలందుకున్న మహానుభావుడు మన యాదవుడు కీర్తిశేషులు పాశం వెంకటేశ్వరరావు యాదవ్ అని, రాష్ట్ర ప్రజల చేత సర్దార్ గౌరవించబడుతున్న గౌతులచ్చన్న, తనే స్వయంగా పాశం వెంకటేశ్వరరావు యాదవ్ ని " సర్దార్ " బిరుదు ను ప్రదానం చేసి గౌరవించడం జరిగింది అని వర్సటైల్ ట్రస్ట్ చైర్మన్ పాశం శ్రీకృష్ణదేవరాయ యాదవ్ అన్నారు. గుంటూరు పట్టణవాసి పాశం ఆవులరాజు, లింగమా ంబల ముద్దుబిడ్డ వెంకటేశ్వరరావు, ఈయన కేవలం 5వ తరగతి వరకు చదువుకున్నారు. ఈయన నిరుపేదకుటుంబము లో జన్మించడం వలన తన చదువు అంతంత మాత్రం గానే సాగింది అని, అయితే చదువు కొనే అవకాశం లేకపోయిన ఆయన నిరుత్సాహం చెందలేదు అని చందస్సు పుస్తకం కొనుక్కొని ఏకలవ్యుడిలా సాధన చేశారు అని పాశం వెంకటేశ్వరరావు ఆసాధన ఫలితంగానే ఆయన యాదవ వీణ, యాదవ శంఖం, కాటమరాజు విజయం (బుర్రకథ) రాజారామ్మోహన్ రాయ్ చరిత్ర, నూతన వధూవరులకు శుభాశీస్సులు, ప్రపంచ రత్నావళి తదితర, పుస్తకములను రచించి ప్రశంసలు అందుకున్నారు అని ఓ బి సి సంఘం రాష్ట్ర అధ్య క్షులు మరియు దక్షిణ మధ్య రైల్వే సలహాదారులు అంగిరేకుల వరప్రసాద్ యాదవ్ అన్నారు. ప్రముఖ సంఘసంస్కర్త రాజారామ్ మోహన్ రాయ్ స్ఫూర్తితో మహిళలందరికి విద్యాబోధన జరగాలని వెంకటేశ్వరరావు ఉద్యమాలు చేశారు. ఉద్యమించడమే కాదు తన ఇంటిలోని వారందరికి చదవడం, రాయడం, నేర్పించి తనూ ఆదర్శంగా నిలిచారు అని యాదవ హై స్కూల్ కరస్పాండెంట్ మైలా అంజయ్య అన్నారు. ఈయన రచనలకే పరిమితం కాకుండా యాదవ, బి.సి వర్గాల అభ్యున్నతి కోసం గుంటూరు జిల్లాలో విస్తృతంగా పర్యటించి, వారిలో ఆలోచన. మేధస్సు ప్రతిభ పెంపొందే విధంగా కృషిచేశారు. ప్రభుత్వపరంగా బి.సి వర్గాలకు అందవలసిన అనేక అంశాలపై పోరాడుతూ, వాటిని సాధిస్తూ, బి.సిల ఆర్థిక సామాజిక అభివృద్ధికి పాశం వెంకటేశ్వరరావు తోడ్పడ్డారు అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి శివ వరప్రసాద్ అన్నారు. గుంటూరులో బి.సి హాస్టల్ స్థాపనకు ఎనలేని కృషిచేసి సాధించుకున్న ఘనత పాశం వారిది. వెంకటేశ్వరరావు యాదవ్ గుంటూరు పురపాలక సంఘములో యాదవుడుగా మొట్టమొదట కౌన్సిలర్ ఎంపికై సుదీర్ఘకాలం తన సేవలందించారు. కౌన్సిలర్గా తన వార్డు ప్రజలకు ఎనలేని సేవలందిస్తూ వచ్చిన పాశం వెంకటేశ్వరరావు యాదవ్ సుదీర్ఘకాలం( 30 సంవత్సరములు) కౌన్సిలర్గా ఉన్నారు అని ట్రస్ట్ సభ్యులు పాశం సర్దార్ అభినంద్ యాదవ్ అన్నారు. అనంతరం ప్రముఖ మోటివేషన్ స్పీకర్ శరత్ బాబు పిల్లలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమం లో స్కూల్ హెడ్మాస్టర్ రాజ్యలక్ష్మి, స్కూల్ సిబ్బంది మరియు ట్రస్ట్ సభ్యులు ఆనంగి కృష్ణ తేజ, కృపాకర్, సత్య, బాల హనుమాన్ పాల్గొని యాదవ్ కు నివాళులర్పించారు.

# విద్యావికాస్‌లో సెమీ క్రిస్మస్ వేడుకలు..



**గుడివాడ,డిసెంబర్ 23 (వార్తాప్రభ) :** క్రిస్మస్ సందర్భంగా గుడివాడ –విద్యావికాస్ ప్రాంగణంలో బ్లూమ్స్, ప్రైమరీ మరియు హైస్కూల్ చిన్నారుల సమక్షంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత విద్యావికాస్ డైరెక్టర్ ముప్పాళ్ళ సుబ్బారావు, తొమ్మినేని సాంబశివరావు లచే క్రిస్మస్ కేక్ కట్ చేయించి వేడుకలు ప్రారంభించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ముప్పాళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ తమ పాఠశాలలో మత సామరస్యాన్ని పాటిస్తూ అన్ని మతాలను గౌరవిస్తూ ప్రతి పండుగనూ ఒక వేడుకలాగా జరుపుచూ చిన్నారులయందు ఐకమత్యాన్ని పెంపొందిస్తున్నామని తెలిపారు. అలాగే విద్యావికాస్ చిన్నారులు అన్ని రంగాలలో సర్వతోముఖాభివృద్ధి సాధిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహిస్తున్నారని అన్నారు. దీనికి తార్కాణం ఇటీవల ఇటి. టెక్ ఎక్స్ బ్రెయిన్ ఫీడ్ – హైదరాబాద్ వారు జాతీయ స్థాయిలో విద్యావికాస్ కు మరోసారి ఉత్తమ స్కూల్ అవార్డ్ " ట్రైల్ బ్లేజర్ " ను ప్రధానం చేసారని అన్నారు. మరో డైరెక్టర్ కొమ్మినేని సాంబశివరావు మాట్లాడుతూ చిన్నారుల క్రిస్మస్ నృత్యాలు, ఏసు జనన వృత్తాంత రూపకం ఎంతో మమేకమై ఇంగ్లీష్ భాషలో చక్కని పద ఉచ్చారణతో ప్రదర్శించారనీ అభినందించారు. విద్యావికాస్ ప్రైమరీ హెడ్మాస్టర్ ఆశీర్వాదం బైబిల్ ప్రాముఖ్యతను చిన్నారులకు తెలియజేస్తూ.. క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసారు. ఎంతో అత్యద్భుతంగా నిర్వహించిన ఈ సెమీ క్రిస్మస్ వేడుకలలో విద్యావికాస్ చిన్నారులు వారి తల్లిదండ్రులు, టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం గాంచారు.

# దేశ అభివృద్ధికి రైతే వెన్నెముక

●సీనియర్ టిడిపి నాయకులు జీవిఆర్



**విస్సన్నపేట,డిసెంబర్ 23 (వార్తాప్రభ) :** దేశ అభివృద్ధికి అన్నదాత అయిన రైతే వెన్నెముకని జాతీయ రైతు దినోత్సవం ఏర్పాటుతో రైతులకు మంచి గుర్తింపు వచ్చిందని సీనియర్ టీడీపీ నాయకులు గాదె వెంకటేశ్వరరావు మీడియా సమావేశంలో తెలిపారు. భారతదేశ ఐదవ ప్రధాని భారత దేశపు రైతుల విజేతగా గుర్తింపు పొందిన చౌదరి చరణ్ సింగ్ పుట్టినరోజు సందర్భంగా మనం అందరం జాతీయ రైతు దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. చౌదరి చరణ్ సింగ్ చేసిన అనేక ఉద్యమాల వలన జమీందారీ చట్టం రద్దు అయిందని ,కౌలుదారి చట్టం అమలులోకి వచ్చిందని, రైతులకు బ్యాంకు రుణాలు అందించే విధానం ప్రవేశ పెట్టడం జరిగింది అని చెప్పారు. రైతుల గురించి వ్యవసాయ రంగం గురించి వారి సమస్యల పరిష్కారాన్ని కృషి చేసిన చౌదరి చరణ్ సింగ్ సేవలకు గుర్తుగా మన రైతులందరూ జాతీయ రైతు దినోత్సవం జరుపుకోవడం సంతోషంగా ఉన్నది అని ఆయన చెప్పారు. ఎండనక వాననక పగలనకా చలి అనక ఆరుగాలం కష్టించి నీరు కాయల బట్టలతో నిత్య కృషివలుడు పండించిన పంట వలనే ప్రపంచంలో అందరూ తమ ఆకలిని తీర్చుకుంటున్నారన్నారు. మన జిల్లాలో ప్రధాన పంట వరి పంట అని 20 –19 –20–20 సంవత్సర. గణాంకాల ప్రకారం 2.15 లక్షల హెక్టార్లు వరి పంట పండిస్తున్నామని ఇవి కాక మామిడి మొక్కజొన్న గుమ్మడి పామ్‌ఆయిల్ మిర్చి వేరుశనగ తదితర పంటలను మట్టి సారవంత%శీ%ను బట్టి పండించడం జరుగుతుందని అన్నారు. ఏది ఏమైనా దీర్ఘకాలంగా అత్యధికంగా రైతులు మామిడి, వరి పంటలను ప్రధానంగా పండిస్తారు అని జాతీయ రైతుల దినోత్సవం సందర్భంగా రైతులందరికీ శుభాకాంక్షలు ఆయన తెలియజేశారు.

# కాంగ్రెస్ ఓటు బ్యాంకు రాజకీయాల్ని.. నిరసిస్తూ బిజేపీ నాయకుల నిరసన ప్రదర్శన



**గుడివాడ,డిసెంబర్ 23 (వార్తాప్రభ) :** సోమవారం పట్టణంలోని నాగవరప్పాడు వద్ద గల డా॥ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ అంబేద్కర్ పేరు మీద చేస్తున్న ఓటు బ్యాంకు రాజకీయాలను ఖండిస్తూ భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాహుల్ గాంధీ చేస్తున్న ఓటు బ్యాంకు రాజకీయాల్ని మరియు అమిత్ షా గారు పార్లమెంట్లో మాట్లాడిన మాటలను వక్రీకరిస్తూ రాహుల్ గాంధీ మాట్లాడుతున్న మాటలను ఖండిస్తూ భారతీయ జనతా పార్టీ తన నిరసనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు ఎర్ర పోతు అర్జున్, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు దొండపాటి శివాజీ, గుడివాడ పట్టణ ఎస్సీ మోర్చా అధ్యక్షుడు దేవరపల్లి వెంకటేష్, భారతీయ జనతా పార్టీ యువమోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కొత్త కిరణ్, గుడివాడ పట్టణ భారతీ–య జనతా పార్టీ సెక్రటరీ కొయ్యిన శ్రీనివాసరావు, పట్టణ బిజెపి నాయకులు పోలాసి సాయి రమేష్, ఎస్సీ నాయకులు వేమూరు యుగంధర్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





ఏపీ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మరియూ ఏపీ విద్యుత్ శక్తి ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు డా. నూకసాని బాలాజీ నీ మర్యాదపూర్వకంగా కలిసి సత్కరిస్తున్న బీసీ విద్యుత్ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ముప్పసాని రామకృష్ణ, విద్యుత్ శక్తి ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు నారుబోయిన శ్రీనివాసులు, ఏ.డి.ఈ.డొక్కు సుబ్బారావు, ఏ ఈ ఉలాస రామకృష్ణ,యాదవ సంఘం రాష్ట్ర జనరల్ సెక్రటరీ పెద్దిబోయిన శ్రీనివాస్.... **–విజయవాడ,డిసెంబర్ 23 (వార్తాప్రభ) :**

# గుడివాడలో పలు ఏరియాలను పరిశీలించిన అసిస్టెంట్ కమీషనర్ శ్రీనివాసరావు..



**గుడివాడ,డిసెంబర్ 23 (వార్తాప్రభ) :** కమీషనరు, గుడివాడ పురపాలక సంఘము వారీ ఆదేశాల మేరకు మున్సిపల్ అసిస్టెంట్ కమీషనర్ పి. శ్రీనివాసరావు గారు బస్టాండ్ రోడ్, ఏలూరు రోడ్, బంటుమిల్లి రోడ్ మరియు సత్యనారాయణపురం మొదలైన ఏరియాలను ఇన్స్పెక్ట్ చేసి.. తరువాత సిబ్బందికి తగు సూచనలు చేసారు. శానిటరీ ఇన్ స్పెక్టర్లు మరియు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (ఎన్విరాన్మెంట్) వార్లతో కౌన్సిల్ హాల్ నందు రివ్యూమీటింగ్ నిర్వహించి.. గార్బేజ్ కలెక్షన్ & సెగ్రిగేషన్, విండ్రో కంపోస్టు, వెహికల్స్ రిపేర్లు, డి & ఓ ట్రేడ్స్ మరియు శానిటేషన్‌కు సంబంధించిన పలు విషయాలపై సూచనలు జారీచేసినారు. మధ్యాహ్నం రెవెన్యూ ఇన్స్పెక్టర్ మల్లిఖార్జునరావు కలసి 23 అండ్ 24 వార్డు సచివాలయాలను తనిఖీచేయుట చేశారు. ఈ సందర్భంగా అందరూ వార్డు సెక్రటరీలతో రివ్యూమీటింగ్ నిర్వహించి ఆస్థిపన్ను, నీటిపన్నుల కలెక్షన్ను మెరుగుపరచ వలసినదిగా ఆదేశాలు జారీచేశారు.

# యాదవులకు జిల్లా స్థాయిలో ప్రాధాన్యత కల్పించడం అభినందనీయం



**కోడూరు,డిసెంబర్ 23 (వార్తాప్రభ) :** యాదవులకు కూటమి ప్రభుత్వం ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తూ దేవనబోయినను జిల్లాస్థాయి ఉన్నత పదవికి ఎంపిక చేయటం అభినందనీయమని కృష్ణా జిల్లా యాదవ సంఘం మాజీ ఉపాధ్యక్షులు చేబోయిన కృష్ణారావు అన్నారు. సోమవారం దేవన బోయిన వెంకటేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించి అభినందనలు తెలియజేశారు. సముద్ర తీరంలో చిట్టచివరి గ్రామంలో యాదవ సామాజిక వర్గానికి చెందిన దేవన బోయిన వెంకటేశ్వరరావు ను గుర్తించి తూర్పు కృష్ణా జిల్లా నీటి సంఘ అధ్యక్షులుగా ఉన్నత పదవిని అందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, స్థానిక ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ కు యాదవ సంఘం తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# రామానుజన్ జీవితం విద్యార్థులకు ఆదర్శం



**గుడివాడ,డిసెంబర్ 23 (వార్తాప్రభ) :** స్థానిక అక్కినేని నాగేశ్వర రావు కళాశాలలో పి.జి. సెమినార్ హాల్లో జాతీయ గణిత దినోత్సవ వేడుకలు శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.జె.ఎస్. కుమార్ మాట్లాడుతూ రామానుజన్ తన జీవితములో ప్రతి దానిని అంకెలు, సంఖ్యలతో చూసారు. ఏది మాట్లాడినా ఏమి చేసినా అందులో లాజికల్ కోణాలు అందర్నీ ఆశ్చర్యపర్చేవి అన్నారు. రామానుజన్ జీవిత చరిత్ర, గణిత విభాగంలో వున్న ఉద్యోగ అవకాశాల గురించి విద్యార్థులు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా తెలియ పరిచారు. ఈ కార్యక్రమములో కళాశాల ప్రిన్సిపాల్, గణిత విభాగాధిపతి శ్రీమతి కె.రమాదేవి, అధ్యాపకులు మరియు విద్యార్ధిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ దాసాంజనేయ స్వామి వారి దేవస్థానమునకు విరాళం



**హనుమాన్ జంక్షన్, డిసెంబర్ 23 (వార్తాప్రభ) :** బాపులపాడు గ్రామంలోని శ్రీ దాసాంజనేయ స్వామి దేవస్థానం కు శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానం మాజీ డైరెక్టర్ మేడేపూడి రామమోహన్ రావు 10,000 వేల రూపాయలు విరాళం అందించారు. తన మనుమడు అభయాన్ష్ జన్మదినం సందర్భంగా ఆదివారం అర్చకులు మారేపల్లి శ్రీనివాసా చార్యులు అందించారు. అలాగే బాపులపాడు లో నూతనంగా నిర్మించిన శివాలయం కు మరో 10,000 వేల రూపాయలు విరాళం అందించారు.

# యువకవులకు కవితల పోటీ..

**గుడివాడ,డిసెంబర్ 23 (వార్తాప్రభ) :** రానున్న నూతన సంవత్సరం, సంక్రాంతి పర్వ దినాలను పురస్కరించుకుని గుడివాడ పట్టణ మరియు పరిసర ప్రాంతాల్లోని యువ కవుల కోసం కవితల పోటీ ని నిర్వహిస్తున్నట్టు గుడివాడ పట్టణ సాహితీ మిత్రులు సంస్థ కన్వీనర్ వసుధ బసవేశ్వర రావు ఒక ప్రకటనలో తెలిపారు. 25 సం.ల లోపు యువతీ యువకులు, పాఠశాలల కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు ఈ పోటీలకు వాళ్ళ కవితలు పంపవచ్చును.. ఒక కాగితం మీద వాళ్ళ వివరాలను మరొక కాగితం మీద స్పష్టంగా కవితలను రాసి 9490832787 నెంబరు కు వాట్సాప్ లో గాని లేదా "వసుధ" సాహితీమిత్రులు, డోర్.నెంబర్ 4/96, లక్ష్మీ నగర్ కాలనీ, బందరు రోడ్ గుడివాడ కృష్ణా జిల్లా 521301 కు పోస్ట్ ద్వారా గాని జనవరి 10 వ తేదీలోగా పంపాలన్నారు. విజేతలకు 17 వ తేదీన బహుమతీ ప్రదానం జరుగుతుందన్నారు. వివరాలకు 9490832787 సంప్రదించవచ్చన్నారు.

# డాక్టర్ ఎన్ టి వెంకటేశ్వరరావు కు వేదం ఘన సన్మానం



**విసన్నపేట,డిసెంబర్ 23 (వార్తాప్రభ) :** సేవే లక్ష్యంగా కులమత రాజకీయాలకు అతీతంగా సేవలందించిన టిడిపి సీనియర్ నాయకులు డాక్టర్ ఎన్ టీ వెంకటేశ్వరరావుకు వేదం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించారు . సంఘ సభ్యులు మాట్లాడుతూ ఎన్ టి వెంకటేశ్వరరావు ఇంట ఇద్దరు డాక్టర్లు ఉన్నారని సేవలందిస్తూ డాక్టరేట్ పొం దిన మహోన్నతుడు మన వెంకటేశ్వరరావు అని మరపురాని మరువలేని మంచి మనసున్న మారాజు కోటికి ఒక్కరిని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేదం సభ్యులు డాక్టర్ ఎన్టీ వెంకటేశ్వరరావు దంపతులకు గణ సన్మానం నిర్వహించారు. సన్మాన గ్రహీత మాట్లాడుతూ విద్యా వైద్యం ఆరోగ్యం అందరికీ అందే లక్ష్యంగా తాను అడుగులు వేయడం జరిగిందని తనకు జన్మనిచ్చిన తల్లిదండ్రులు రుణం తాను మరువలేనిది అన్నారు .తమ అర్ధాంగి తమ సంతానం సహాయ సహకారాలు మరపురానివి అన్నారు. వేదం నిర్వాహకులు జాలి పత్తి కొండలరావు , మొరంపూడి శ్రీనివాసరావు వీరమాచినేని కృష్ణ ప్రసాద్ దమాలపాటి సాంబశివరావు, జే సాంబ శివరావు వి శ్రీనివాసరావు వి సత్యనారాయణ ముvvా వెంకటేశ్వరరావు కృష్ణ ప్రసాద్ డి మురళి డి రామారావు పొన్నగంటి రమేష్ ఎస్ షరీఫ్ వెంకటరావు పాల్గొన్నారు. ఎన్టీఆర్ జిల్లా టిడిపి ఆర్గనైజింగ్ సెక్రటరీ నెక్కలపు శ్రీనివాసరావు (దాబా శ్రీను) లలితా రామకృష్ణ పలగాని మాధవరావు తదితరులు సన్మానించారు.

# కులమతాలకు అతీతంగా "గఫార్" సేవా కార్యక్రమాలు..



**గుడివాడ,డిసెంబర్ 23 (వార్తాప్రభ) :** శ్రీకృష్ణ యాదవ సేవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుట్టి హరికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక బంటుమిల్లి రోడ్డు లో దుర్గ శ్యామల స్వీట్ షాప్ దగ్గర జొన్నలగడ్డ వేణు బాబు, నవ భారత్ ఖాదీ సోర్స్ అధినేత సయ్యద్ గఫార్ ల సహకారంతో విజయవాడకు పాదయాత్రగా వెళుతున్న భవానీ మాత భక్తులకు స్వీట్స్ పండ్లు కూల్ డ్రింక్స్ బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హరి కుమార్ యాదవ్ మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా మానవత్వమే ప్రధానంగా ప్రతి కార్యక్రమం లో ప్రత్యేకతను చూపిస్తూ ఈరోజు భవానీ మాతలకు లడ్డులు పంపిణీ కార్యక్రమం లో తన వంతు సహకారం అందించిన మిత్రులు సయ్యద్ గఫార్ కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. అలాగే జొన్నలగడ్డ వేణు బాబు గత 5 సంవత్సరం నుండి భవాని మాత భక్తులకు తన వంతు సహకారం అందిస్తూ వస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానం ప్రధాన అర్చకులు యడవల్లి విజయ్ కుమార్, ఇంద్రకీలాద్రి దేవస్థానం ఉత్సవ కమిటీ సభ్యులు జోగా బాలకృష్ణ, తెలుగుదేశం నాయకులు పట్టపు చిన్నా, కేసం శెట్టి అజయ్ కుమార్ (ఎల్ఐసి ఏజెంట్), విజ్జిరాతి శ్రీను, కంతేటి హరిబాబు, జొన్నలగడ్డ రమేష్ బాబు, ఏలూరి వీరయ్య, జాజుల తాతారావు తదితరులు పాల్గొన్నారు.

## పేరు మార్పు

కృష్ణా జిల్లా, మచిలీపట్నం రూరల్, రాజుపేట పోస్టు, చింతచెట్టు సెంటర్, డోర్ నెం. 4-768రు కాపురస్తుడు మహమ్మద్ అన్వర్ హుస్సైన్ (Mohammad Anwar Hussain) అను నేను తెలియజేయునది ఏమనగా! భారత ప్రభుత్వ పాసుపోర్టు అథారిటీ, హైదరాబాద్ కార్యాలయము వారు ది. 11-12-2009న జారీ చేసిన పాస్‌పోర్టు నెం. 6739784లో నా పేరును అన్వర్ హుస్సైన్ (ANWAR HUSSAIN) గా నమోదు చేయడం జరిగింది. నా పాస్‌పోర్టు వ్యాలిటీ తేది. 10-12-2019తో ముగిసినది. నా ఆధార్ కార్డు నెం. 5285 0751 5903 లో నా పేరు Mohammad Anwar Hussain, D.No. 4-768, Chinta Chettu Center, Rajupet (Post), Machilipatnam (Rural), Krishna District గా నమోదు కాబడినది. కావున నా పాస్‌పోర్టు రెన్యువల్‌లో నా పేరు (ANWAR HUSSAIN) కు బదులు MOHAMMAD ANWAR HUSSAIN, D.No. 4-768, Chinta Chettu Center, Rajupet (Post), Machilipatnam (Rural), Krishna District గా మార్చవలసిందిగా కోరుతున్నాను.

BY

**Mohammad Anwar Hussain**

D.No. 4-768, Chinta Chettu Center, Rajupet (Post),
Machilipatnam (Rural), Krishna District.

## నోటీసు

మహారాజశ్రీ ఆంధ్రప్రదేశ్ కన్జ్యూమర్స్ డిస్ప్యూట్స్ రెడ్రెసల్ స్టేట్ కమిషన్, విజయవాడ
సి.ఏ. 460/2024

Between :-

1. యమ్/ఎస్. శ్రీ సాయిదుర్గ ఏజెన్సీస్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ ప్రొప్రయిటర్, దేవనబోయిన నాని, C/o. బ్లూడాట్ కొరియర్ సర్వీస్, మచిలీపట్నం.
2. శ్రీ దేవనబోయిన నాని, C/o. బ్లూడాట్ ఆఫీస్, పోలీసు కాంప్లెక్స్, మచిలీపట్నం.

... అప్పెలెంట్స్

Vs

1. ఉప్పలపు గణేశ్ బాబు, లక్ష్మణరావు పురం, మచిలీపట్నం.
2. కొరియర్ బాక్స్-ఎక్స్‌ప్రెస్ సొల్యూషన్స్, రిప్రజెంటెడ్ బై ప్రొప్రైటర్, ఇంటర్నేషనల్ & లాజిస్టిక్ సర్వీసెస్, బ్రాంచి ఆఫ్ మారుతీ ఎంటర్‌ప్రైజెస్, 1-8-303/48/26, జి ఫ్లోర్, పద్మావతి ప్లాజా, సింధీ కాలనీ, సికింద్రాబాద్.

... రెస్పాండెంట్లు

### నోటీసు

పైన ఉదహరించిన అప్పెలెంట్లు ఈ దిగువ ఉదహరించిన రెస్పాండెంట్లపై మహారాజశ్రీ కోర్టు నందు పైన ఉదహరించిన సి.ఏ. 460/2024ను దాఖలు చేసి యున్నారు. పై అప్పీలు నందు మీలో ఒకటవ రెస్పాండెంట్ నోటీసు తీసుకొని యున్నారు. రెండవ రెస్పాండెంట్ అయిన మీరు బుద్ధిపూర్వకంగా నోటీసు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. మహారాజశ్రీ కోర్టు వారు మీలో రెండవ రెస్పాండెంటునకు పబ్లికేషను నిమిత్తము ఉత్తర్వులు ఇచ్చిపై అప్పీలును ది. 4-2-2025 నకు వాయిదా వేసి యున్నారు. కావున మీలో రెండవ వారు ది. 4-2-2025 న మహారాజశ్రీ కోర్టు వారి ఎదుట ఉదయం గం. 10-30 ని.లకు వ్యక్తిగతముగా గాని లేదా మీ వకీలు గారి ద్వారా గాని జవాబు దాఖలు చేసికొనవలసి యున్నది. లేనిచో ది. 4-2-2025న మహారాజశ్రీ కోర్టు వారు మీకు వ్యతిరేకముగా ఉత్తర్వులు జారీ చేయగలరు.

వాయిదా తేది : 4-2-2025

కె.వి. సూర్యప్రకాశరావు
అప్పీలు దారుల తరపు న్యాయవాది
మచిలీపట్నం.

21-12-2024

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188

## అమీత్ షా వ్యాఖ్యలను ఖండిస్తూ నాయకుల నిరసన..




**గుడివాడ,డిసెంబర్ 23 (వార్తాప్రభ) :** బాబూజీ నగర్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద అమీషా అనుచిత వ్యాఖ్యలకు నిరసన తెలియజేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని ఉచ్చరించటం ఫ్యాషన్ అయిపోయిందని అమీషా పార్లమెంట్లో వ్యాఖ్యానం చేయటంని తీవ్రంగా ఖండిస్తూ.. అంబేద్కర్ గుడివాడ బాబుజీ నగర్లో నిరసన తెలియజేయడం జరిగింది. ఏ రాజ్యాంగం ప్రకారం తన హెూమ్ మినిస్టర్గా ఉన్నాడా కూడా మర్చిపోయి ఈరోజు అంబేద్కర్ ఎగతాళీ చేసినట్టు మాట్లాడిన అమీషాన్ని వెంటనే రాజీనామా చేయాలని లేకపోతే భర్త రఫ్ చేయాలని లేదు ఈ దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ బాపూజీ నగర్ లో జరిగిన కార్యక్రమంలో మండల కెవిపిఎస్ నాయకులు బొంతు వెంకటేశ్వరరావు, సింగవరపు రాంబాబు, ఏసు పోగు యేసయ్య, వైసిపి నాయకులు మెండే చంద్రపాల్, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఆర్.సి.పి రెడ్డి, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు రేపాని కొండ, మోదిగ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు వెంటనే టిడ్కో గృహాలు అప్పజెప్పాలి..



**గుడివాడ,డిసెంబర్ 23 (వార్తాప్రభ) :** గుడివాడలో నిర్మించిన టిడ్కో గృహాలు లబ్ధిదారులకు పూర్తిస్థాయిలో అందలేదని సీనియర్ కాంగ్రెస్ నాయకులు వడ్డాది రాజేష్ సోమవా రం ఒక ప్రకటనలో విమర్శించారు. గత ఎనిమిది సంవత్సరాలు గడిచిన పేదవాడి సొంత ఇంటి కల ఇప్పటివరకు నెరవేరలేదనీ ఆవేదన వ్యక్తం చేశారు. టిడ్కో గృహాలకు రు. 25వేలు రూపాయల చొప్పున రెండు డి.డి.లు మున్సిపాలిటి అధికారులు రికార్డులను గాలికి వదిలేసి మీరు కట్టిన డి.డి.లు చూపించమని లబ్ధిదారులను ఇబ్బందులకు గురిచేయడమే కాకుండ బ్యాంకులో గృహాలు మంజూరు అయిన్నా వారికి సంగురాలు గడుస్తున్నా తాళాలు ఇప్పటివరకు ఇవ్వకపోగా.. మున్సిపల్ అధికారులు రిజిస్ట్రేషన్ చేయాలనీ కాలయాపన చేస్తున్నారని ఇకనయిన లబ్ధిదారులకు తాళాలు ఇచ్చి వారికి సహకరించాలనీ రాజేష్ సదరు ప్రకటనలో కోరారు.

## భోజనాన్ని అందించిన వై నాట్ చారిటబుల్ ట్రస్ట్..






**గుడివాడ,డిసెంబర్ 23 (వార్తాప్రభ) :** గుడివాడకు చెందిన లక్ష్మీ మార్కెటింగ్ ఎలక్ట్రికల్ షాపు వారి సహకారంతో వారి బంధువుల పెళ్లి సందర్భంగా భోజనం మిగలగా వెంటనే మా ట్రస్ట్ అధ్యక్షుడు మహమ్మద్ రిజ్వాన్ కి ఫోన్ చేయగా తక్షణమే స్పందించిన రిజ్వాన్.. ట్రస్ట్ సభ్యులకు తెలియపరచగా గుడివాడలోని అరవపేట నందు సుమారుగా 100 మందికి భోజనం అందించారు. గుడివాడలో సేవా కార్యక్రమాలు అంటే ముందు గుర్తొచ్చే పేరు వై నాట్ చారిటబుల్ ట్రస్ట్ అని లక్ష్మీ ఎలక్ట్రికల్ తెలిపారు. మీకు తెలిసిన చోట ఏదైనా కార్యక్రమం జరిగి భోజనం మిగిలితే మా ట్రస్టు సభ్యులకు తెలియపరచాలి అని అధ్యక్షులు మొహమ్మద్ రిజ్వాన్ కోరారు.. ఈ కార్యక్రమంలో చల్లగుల్లా నవీన్ చౌదరి, మునగాల నవీన్ సాయి, ఎండి హుస్సేన్, నరేష్ (కింగ్) తదితరులు పాల్గొన్నారు.

## రవితేజ పాఠశాల ప్రిన్సిపాల్ కు విజ్ఞాన గురు పురస్కార్ అవార్డు



**కోడూరు,డిసెంబర్ 23 (వార్తాప్రభ) :** రీఛార్జ్ బ్యాటరీ పితామహుడు డాక్టర్ చివుకుల హనుమంతరావు స్మారకార్థం సుగుణ సైన్సు అకాడమి గుంటూరు వారు గత 13 సంవత్సరాలుగా సైన్సు విభాగంలో ప్రతిష్టాత్మకంగా అందజేసే గురు పురస్కార్ అవార్డును ఆదివారం హిందూ ఇంజనీరింగ్ కాలేజ్ గుంటూరులో అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇస్రో శాస్త్రవేత్త డాక్టర్ కె. రామమోహనరావు, ప్రిన్సిపాల్ కొరివి అనిల్ కుమార్ ను సన్మానించి, మెమెంటో అందజేశారని రవితేజ పాఠశాల డైరక్టర్ వల్లభనేని పరప్రసాద్ తెలిపారు. రాష్ట్రస్థాయిలో గుర్తించడం అభినందనీయమని పాఠశాల కరస్పాండెంట్ కోట వెంకటేశ్వరరావు మరియు ఉపాధ్యాయ సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




**కంకిపాడు,డిసెంబర్ 23 (వార్తాప్రభ) :** మండల కేంద్రమైన కంకిపాడు లోని ఆర్య వైశ్య కళ్యాణ మందిరములో కంకిపాడు లైన్స్ క్లబ్ అధ్యక్షులు వి శివరామకృష్ణ ఆధ్వర్యంలో, శంకర్ కంటి హాస్పటల్ కాకాని వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో బిపి, షుగర్, కంటి మరియు దంత సంబంధిత సమస్యలను వైద్యులు పరీక్షించి మందులు అందజేశారు. సుమారు 250 మంది వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ప్రతినిధులు ముద్దుల యుగంధర్, ముద్దుల గోవిందరావు, సి.హెచ్ శంకర్రావు, పి ఆంజనేయులు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమ సహనం క్షమ సమ్మేళనమే క్రిస్మస్ :ఎమ్మెల్యే కొండబాబు




**కాకినాడ,డిసెంబర్ 23 (వార్తాప్రభ) :** ప్రేమ, సహనం, క్షమ సమ్మేళనమే క్రిస్మస్ ముఖ్యోద్దేశ్యమని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) అన్నారు. జిల్లా అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు జిల్లా కార్యక్రమం కాకినాడ స్మార్ట్ సిటీ సమావేశ మందిరంలో సోమవారం సాయంత్రం నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షాన్మోహన్ సగిలి, ఎమ్మెల్యే కొండబాబు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా పలువురు దైవ సేవకులు క్రీస్తు సందేశం వినిపించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం క్రైస్తవ సంఘాల అభ్యున్నతికి కృషి చేయడం జరుగుతోందని, గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో పలు అభివృద్ధి పనులు చేపట్టామని,గత ప్రభుత్వం హయాంలో చేపట్టిన పనులు నిలిచిపోయాయని ఆవేదన వ్యక్తంచేశారు. తిరిగి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో వాటిని పూర్తి చేస్తామని అన్నారు. క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. కలెక్టర్ మాట్లాడుతూ క్రీస్తు సందేశం ఆచరణియమని శుభాకాంక్షలు తెలియజేశారు.మైనార్టీ సంక్షేమ శాఖ ఈడి ఎమ్ సునీల్ కుమార్ క్రిస్మస్ ప్రాముఖ్యత వివరించారు. అనంతరం క్రిస్మస్ కేకు కోసి శుభాభినందనలు తెలియజేశారు.ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.కార్యక్రమంలో పాస్టర్లు ఏల్చూరి పాపారావు, జోసెఫ్ బిన్నీ, సాగర్, పలువురు దైవ సందేశకులు,మైనార్టీ సంక్షేమ శాఖ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెనుగంచిప్రోలులో స్పెషల్ హెల్మెట్ డ్రైవ్



**పెనుగంచిప్రోలు,డిసెంబర్ 23 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు గ్రామంలో సోమవారం రోజున నందిగామ ఏసిపి తిలక్, జగ్గయ్యపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో పెనుగంచిప్రోలు ఎస్సై ఎం ఎస్ కె అర్జున్ తన సిబ్బందితో హెల్మెట్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ద్విచక్ర వాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్ పెట్టుకోవాలని సూచించారు. తాము క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలంటే ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ఉండాలంటే ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణించాలని, అనుకోకుండా ఏదైనా ప్రమాదం జరిగితే తమ కుటుంబాలు వీధిన పడతాయని అందుకే హెల్మెట్ ధరించి సురక్షితంగా ఇంటికి చేరాలని సూచించారు. సరైన రికార్డ్స్ లేని ద్విచక్ర వాహనాలకు చలానాలు విధించారు. అనంతరం ద్విచక్ర వాహనదారులు పెండింగ్ బకాయి చలానాలను 90 రోజులలో కట్టాలని లేనిచో వాహనాలు సీజ్ చేయబడతాయని ఈ సందర్భంగా తెలియజేశారు.

# టీడీపీ తీర్థం పుచ్చుకున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు

- పసుపు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే కృష్ణప్రసాదు
- పార్టీలో చేరికలతో కోలాహలంగా మారిన టీడీపీ కార్యాలయం





**విజయవాడ రూరల్,డిసెంబర్ 23 (వార్తాప్రభ) :** మైలవరం నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన పలువురు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయా మండలాల్లోని కొందరు ప్రజాప్రతినిధులు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు సమక్షంలో వీరంతా గొల్లపూడిలోని టీడీపీ కార్యాలయంలో సోమవారం తెలుగుదేశం పార్టీలో చేరారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు పసుపు కండువాలు కప్పి వారిని సాదరంగా ఆహ్వానించి తెలుగుదేశం పార్టీలో చేర్చుకున్నారు. పార్టీలో చేరికలతో విజయవాడ రూరల్ మండలంలోని గొల్లపూడిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఒక్కసారిగా కోలాహలంగా మారింది.ఈ సందర్భంగా శాసనసభ్యులు కృష్ణప్రసాదు టీడీపీ లో చేరిన వారందరి కీ ప్రత్యేకంగా అభినందనలు తెలియ జేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జి.కొండూరు నుంచి దుగ్గిరాలపాడు రహదారి అభివృద్ధి పనులు త్వరలోనే పూర్తి అవుతాయని అన్నారు.సున్నంపాడు గ్రామంలో మసీదుకు ప్రహరీగోడ నిర్మాణానికి నిధులు మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు.దార్శనికులు సీఎం చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో జనరంజక పాలన జరుగుతుందన్నారు. స్వర్ణాంధ్ర 2047 విజన్ తో నవ్యాంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధికి సీఎం చంద్రబాబు, కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

**వైసీపీ ని వీడి టీడీపీ లో చేరిన నాయకులు వీరే....**

జి.కొండూరు మండలంలోని హావేలి ముత్యాలంపాడు గ్రామ సర్పంచ్ కాజా సంధ్యారాణి, మాజీ జెడ్పిటిసి సభ్యులు కాజా బ్రహ్మయ్య, సున్నంపాడు గ్రామ సర్పంచ్, సర్పంచుల సంఘం మైలవరం నియోజకవర్గ అధ్యక్షులు దేశం వెంకట సుధాకర్ రెడ్డి, కందులపాడు ఎంపిటిసి సభ్యులు, మాజీ సర్పంచ్ గార్లపాటి రమాదేవి, వైకాపా నాయకులు గార్లపాటి వెంకటరావు, కవులూరు గ్రామానికి చెందిన మైలవరం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు గొట్టుముక్కల ఓంకారబాబు, సీనియర్ వైసీపీ నాయకులు ఈలప్రోలు వెంకటేశ్వరరావు, జి.కొండూరు గ్రామానికి చెందిన మైలవరం ఏఎంసీ మాజీ డైరెక్టర్ బేతపూడి నిర్మల, వైసిపి నాయకులు బేతపూడి ఏసు తదితరు లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశంలో చేరారు.అలాగే మైలవరం మండలంలోని చంద్రాల గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ జొన్నలగడ్డ గంగాధరరావు, చంద్రాల గ్రామ సర్పంచ్ జొన్నలగడ్డ జ్యోతి, మైలవరం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గరికపాటి మంజు భార్గవి, వారి అనుచరులు, తదితరులు టీడీపీలో చేరారు. రెడ్డిగూడెం మండలం ఓబులాపురం గ్రామానికి చెందిన నూనె అప్పిరెడ్డి, ఆయన అనుచరులు తెలుగుదేశంలో చేరారు.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వ పాలన, మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు నిజాయితీ, నిబద్ధత నచ్చి టీడీపీలో చేరినట్లు స్పష్టం చేశారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బొమ్మసాని సుబ్బారావు, ఎన్డీఏ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీస్తు బోధనలు ప్రపంచ శాంతికి దోహదం..

- అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్,
- ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ.
- పేద విద్యార్థులకు, పేదలకు, దివ్యాంగులకు ఐవీఎం సహాయం.

**చల్లపల్లి: అవనిగడ్డ:,డిసెంబర్ 23 (వార్తాప్రభ) :** క్రీస్తు బోధనలు ప్రపంచ శాంతికి దోహదం చేస్తున్నాయని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. ఆదివారం చల్లపల్లి మండలం పురిటిగడ్డలో ఐవీఎం కార్యాలయంలో ఐవీఎం ఫౌండేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ వేములపల్లి సురేష్ ఆధ్వర్యంలో "ఇండియా విలేజ్ మినిస్ట్రీస్ క్రిస్మస్ వేడుకలు" ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిధి ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ మాట్లాడుతూ మనిషిలోని మృగత్వాన్ని పారద్రోలి మానవత్వాన్ని మేల్కొలిపిన మహనీయుడు ఏసుక్రీస్తు అన్నారు. క్రీస్తు బోధనల ఫలితంగానే ప్రపంచం శాంతి సహనంతో జీవిస్తోందన్నారు. అణు యుద్ధపు అంచుల్లో ఉన్న ప్రపంచాన్ని క్రీస్తు బోధనలే కాపాడుతున్నాయన్నారు. సౌమ్యులు ధన్యులు - శాంతిని స్థాపించువారు ధన్యులని క్రీస్తు బోధించారన్నారు. క్రీస్తు బోధనలు పాటిస్తే సమాజం సమున్నతంగా ఉంటుందన్నారు. ఏసుక్రీస్తు బోధించిన సహాయ గుణాన్ని అందిపుచ్చుకుని ఇండియా విలేజ్ మినిస్ట్రీస్ స్వచ్ఛంద సేవా సంస్థ స్థాపించిన డాక్టర్ వేములపల్లి సురేష్ - రోజా దంపతులు దశాబ్దాలుగా ఎంతోమంది పేద విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దారని తెలిపారు. ఇండియా విలేజ్ మినిస్ట్రీస్ సంస్థ ద్వారా వేములపల్లి సురేష్ - రోజా దంపతులు ఈ ప్రాంత



పేదలకు అండగా నిలుస్తున్న తీరు స్ఫూర్తిదాయకం అన్నారు. విపత్తులు సంభవించినపుడు ఐవీఎం సురేష్ - రోజా దంపతులు ప్రజలకు అండగా నిలిచే తీరు ఆదర్శనీయమన్నారు. కరోనాలో వేలాది మందికి నిత్యావసర సరుకులు, ఫ్రంట్ లైన్ వారియర్లకు కోవిడ్ కంట్రోల్ కిట్స్ లక్షలాది రూపాయలతో సమకూర్చారన్నారు. ఇటీవల కృష్ణానదికి వరదలు వచ్చిన సమయంలో సురేష్ కెనడా పర్యటనలో ఉన్నప్పటికీ తాను ఇక్కడి వరద బాధితుల పరిస్థితి చెప్పిన వెంటనే తన సతీమణి రోజా ద్వారా లక్షలాది రూపాయలు వెచ్చించి వేలాది మంది వరద బాధితులకు నిత్యావసర సరుకులు, నూతన వస్త్రాలు, దుప్పట్లు అందచేసినట్లు తెలిపారు. ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ మాట్లాడుతూ ఏసు క్రీస్తు బోధించిన క్షమాగుణం ఎంతో మహెూన్నతం అన్నారు. ఐవీఎం సురేష్ - రోజా దంపతుల సేవలు స్ఫూర్తిదాయకం అన్నారు. ఈ సందర్భంగా అతిథుల చేతులమీదుగా 12 మంది పేద విద్యార్థులకు రూ.3లక్షల అరవై వేలు ఐవీఎం స్కాలర్ షిప్ అందచేశారు. రూ.ఇరవై వేల వ్యయంతో చల్లపల్లి మండలం పాగోలు శివారు మేకావారిపాలెంకు చెందిన కేసాని నాగమల్లేశ్వరరావుకు వీల్ ఛైర్, పాగోలుకు చెందిన పైడిపాముల వెంకయ్యకు ట్రై సైకిల్ అందచేశారు. 110 మంది ఐవీఎం విద్యార్థులకు క్రిస్మస్ బహుమతులు అందచేశారు. ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ క్రిస్మస్ కేక్ కట్ చేసి పంచిపెట్టి శుభాకాంక్షలు తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాలు, క్యాండిల్ సర్వీస్ నిర్వహించారు. వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు నూతన వస్త్రాలు అందచేశారు. సంస్థ సిబ్బందికి బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, యార్లగడ్డ శ్రీనివాసరావు, షేక్ నబీఘోరీ, విశ్రాంత డీఎస్పీ కే.హరి రాజేంద్రబాబు, సంస్థ ప్రతినిధులు వేములపల్లి విజయ, సోఫీ, జీ.ప్రసాద్, ఎన్.ఫణి పాల్గొన్నారు.

## హస్తకళల ప్రదర్శన, అమ్మకం ప్రారంభం



**కాకినాడ,డిసెంబర్ 23 (వార్తాప్రభ) :** కాకినాడ, నాగమలితోట జంక్షన్ జేఎన్టీయూ ఎదురుగా ఉన్న ఖాళీ స్థలము నందు క్రిస్టమస్, సంక్రాంతి సందర్భం గా 50,000 వెరైటిస్ హ్యాండ్లూమ్ హ్యాండిక్రాఫ్ట్స్ 2024" పేరుతో నిర్వహించబడుతుంది. ఈ హసకళల ప్రదర్శన, అమ్మకాలు కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు (నానాజీ)సోమవారం ప్రారంభించినారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ హస్తకళలు, చేనేత వస్తువులు రఉత్పత్తి ధరలకు విక్రయిస్తుండడంతో వినియోగదారులకు సరసమైన ధరలకు లభించే అవకాశం ఉన్నదన్నారు. వృత్తి కళాకారులకు ముఖ్యంగా చేనేత హస్తకళ ఉత్పత్తిదారులను ప్రోత్సహించాల్సిన అవసరం ప్రతి ఒక్కరికి ఉన్నదన్నారు. క్రాఫ్ట్ బజార్ హ్యాండ్లూమ్ హ్యాండిక్రాఫ్ట్స్- 2024" పేరుతో దేశంలోని వివిధ ప్రాంతాల్లో లభ్యమయ్యే వస్తువులను ఒకచోటకు తెచ్చి ప్రదర్శిస్తుండడం, విక్రయాలు కాకినాడ చుట్టుప్రక్కల ప్రజలు ఈ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.క్రాఫ్ట్ బజార్ అధ్యక్షులు ధనుంజయ్ రాజు మాట్లాడుతూ, ఈ ప్రదర్శనలో హైదరాబాదు మంచి ముత్యాలు, కళంకారీ, పెయింట్స్, మార్బుల్ బొమ్మలు, సారంగపూర్ ఉడ్ కార్వింగ్, బ్లాక్ మెటల్, అగరబత్తులు, ఏటికొప్పాక బొమ్మలు, బిట్స్ జ్యుయలరీ, కార్పెట్స్, రాజస్థాన్ బెడీట్స్, బెంగాల్ కాటన్ శారీస్, కాటన్ డ్రెస్ మెటీరియల్స్, మైసూర్ రోజ్డ్, టెరాకోట్, డోర్ కర్టెన్స్, దివాన్ సెట్స్, టాప్స్, కళంకారీ డ్రెస్ మెటీరియల్స్, నైటీస్, బ్యాగులు,పటియాలా సూట్స్, ఒరిస్సా ఆప్లిక్ వర్క్స్, స్టోన్ ఫోటోస్, మధుబాని పెయింటింగ్స్, బాంబూ వర్క్స్, వైట్ మెటల్, మెడిటేష్ ఫోటోస్, ఇంకా ఎన్నెన్నో రకరకాల వస్తువులు ఈ ప్రదర్శనలో చోటుచేసుకున్నట్లు తెలిపారు. ఈ ప్రదర్శన ప్రతిరోజు ఉదయం 10.00 గంటల నుండి రాత్రి 10.00 గంటల వరకు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ ప్రదర్శనను తిలకించి చేతివృత్తి కళాకారులను ప్రోత్సహించాలను వారు కోరారు.

## యువతకు ఉపాధి కల్పనే ప్రభుత్వ లక్ష్యం

- చంద్రబాబు పాలనలో విస్తృతంగా పరిశ్రమల
- రాజధాని నిర్మాణంతో యువతకు భవిష్యత్తు
- మెగా జాబ్ మేళాలో మైలవరం ఎమ్మెల్యే వసంత




**ఇబ్రహీంపట్నం,డిసెంబర్ 23 (వార్తాప్రభ) :** నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన ఎన్డీయే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మైలవరం శాసనసభ్యుడు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నంలోని ముత్తవరపు వెంకటేశ్వరరావు, స్వర్ణా దేవి కల్యాణ మండపంలో టీడీపీ, వీహెచ్ఎస్ గ్రూప్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాను ఆయన ప్రారంభించారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ జాబ్ మేళాలో దాదాపు 25 పైగా కంపెనీలు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత మాట్లాడుతూ మైలవరం ప్రాంతంలో నిరుద్యోగ యువతకు శిక్షణను ఇచ్చి ఉద్యోగాలు కల్పిస్తున్న వీహెచ్ఎస్ యాజమాన్యాన్ని అభినందించారు. త్వరలోనే మైలవరంలో కూడా మరో జాబ్ మేళా నిర్వహిస్తారని చెప్పారు. కష్టపడితేనే ఉన్నత శిఖరాలను చేరుకుంటామన్నారు. ఉద్యోగాలు చేసే స్థాయి నుంచి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. రాజధాని అమరావతి నిర్మాణంతో విస్తృతంగా ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికే రూ.34 వేల కోట్లతో అమరావతి నిర్మాణానికి పరిపాలనపరమైన అనుమతులు మంజూరు చేశారన్నారు. ఈ జాబ్ మేళాకు మొత్తం 970 మంది యువత హాజరుకాగా 630 మంది ఎంపికయ్యారు. 190 మందికి ఉద్యోగాలు లభించాయి. 440 మందికి రెండో రౌండ్ ఇంటర్వ్యూ పూర్తి కావాల్సి ఉంది. ఈ కార్యక్రమంలో విహెచ్ఎస్ సీఈఓ వెంకట్, మేనేజింగ్ డైరెక్టర్ హేమశ్రీ, జాబ్ మేళా కో-ఆర్డినేటర్ మహమ్మద్ అప్సర్, స్థానిక ఎన్డీయే కూటమి నాయకులు పాల్గొన్నారు.

## డిసెంబర్ నెల్లోనే కూస్తున్న సంక్రాంతి కోడి పుంజులు

- కొత్తపేట పోలీసులు అదుపులోకి 14 మంది పందెం రాయుళ్ళు
- రూ 19 వేలు నగదు స్వాధీనం



**విజయవాడ పశ్చిమ,డిసెంబర్ 23 (వార్తాప్రభ) :** రానున్న సంక్రాంతి పండుగ సందర్భంగా ఏర్పాటు చేయబోయే కోడిపందాలు బరిలో ఏ రాజకీయ పార్టీలు దిగనున్నాయో...అని రాజకీయ వర్గాల్లో చర్చిలు పరాకాష్ట కు చేరకముందే... సంక్రాంతి కోడి పుంజులు డిసెంబర్ నెల్లోనే కత్తులు దూస్తున్నాయి. గతంలో వైసీపీ నేతలు హవా సాగింది. కానీ ఈ సారి మాత్రం ఎన్డీయే కూటమి తరపున తెదేపా, బీజేపీ,జనసేన నాయకులు కోడి పందేలు బరులుకోసం కాళ్ళకు కత్తులు కట్టుకొని పోటీ పడుతున్నారని విశ్వసనీయత సమాచారం. ఇలాంటి పరిస్థితుల్లో కొత్తపేట పోలీసులు సోమవారం కోడిపందాల శిబిరంపై పోలీసులు దాడులు నిర్వహించారు. కొత్తపేట పోలీసులు తెలిపిన సమాచారం మేరకు సోమవారం పోలవరం కాలు వద్ద కోడిపందాలు నిర్వహిస్తున్న 14 మందిని అదుపులోకి తీసుకున్నామన్నారు. వారి వద్ద నుంచి రెండు పుంజులు రెండు కత్తులు రూ.19వేల నగదును స్వాధీనం చేసుకున్నామని సీఐ కొండలరావు తెలిపారు. ఎస్ఐ హరిప్రసాద్ సిబ్బందిని సీఐ అభినందించారు. ఐతే సంక్రాంతి పుంజులు ముందే కూస్తున్న కూత పోలీసుల చెవిన పడింది. అంతే... కోడి పందేలు బరిలో దిగిన పోలీసులు కోడి పందేలు కాస్తున్న వారిని అదుపులోకి తీసుకున్నారు.

## జేఎన్టీయూకే ఖోఖో సెలక్షన్స్ విన్నర్ ఎస్సార్ గుడ్లవల్లేరు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్



**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 23 (వార్తాప్రభ) :** జేఎన్టీయూ కాకినాడ ఖోఖో సెలక్షన్స్ ఫైనల్ పోరులో ఎస్సార్ గుడ్లవల్లేరు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ విన్నర్ గా నిలిచింది. కేతనకొండ ఆర్కే కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ లో రెండు రోజుల పాటు జేఎన్టీయూ కాకినాడ ఖోఖో సెలక్షన్స్ జరిగాయి. కంచికచర్ల మిక్ కాలేజ్ ఆఫ్ టెక్నాలజీ రన్నరప్ గా, గుంటూరు రామచంద్ర కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ తృతీయ స్థానాల్లో నిలిచాయి. యూనివర్సిటీ స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ డాక్టర్ శ్యామ్ కుమార్ ఎస్సార్ గుడ్లవల్లేరు కాలేజీ జట్టును ఎంపిక చేసి అంతర్ యూనివర్సిటీ పోటీలకు పంపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కె.రామకృష్ణయ్య మాట్లాడుతూ ఆటల్లో గెలుపోటములు సహజమని, ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తిని చాటుకు ముందుకు సాగాలని సూచించారు. గెలిచిన జట్టును పోరాడి ఓడిన జట్లను అభినందించారు. విద్యలో కూడా మెరుగైన ప్రతిభ కనబరిచి తల్లిదండ్రులు మరియు కళాశాలకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. జేఎన్టీయూకే స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ డాక్టర్ శ్యామ్ కుమార్ మాట్లాడుతూ అంతర్ యూనివర్సిటీ పోటీల్లో కూడా గెలుపొంది యూనివర్సిటీకి మంచి పేరు తేవాలని కోరారు. గెలుపొందును జట్లకు బహుమతులు ప్రదానం చేశారు. కళాశాల పీడీలు వి.వి.మురళి, శివశంకర్, మల్లికార్జున సింగ్ మూడు రోజుల కార్యక్రమాన్ని ఆర్గనైజ్ చేశారు.

## వేదింపుల కేసులో ముద్దాయిలకు జరిమానా, జైలుశిక్ష

**చల్లపల్లి/అవనిగడ్డ,డిసెంబర్ 23 (వార్తాప్రభ) :** అధనపు కట్నం కోసం వేదింపులకు గురించేసిన కేసులో నిందితులపై నేరం రుజువు కావటంతో ముగ్గరికి ఒక్కొక్కరికి రెండేళ్ల జైలుశిక్ష తో పాటు ఐదువేల రూపాయల జరిమానా విధిస్తూ మొవ్వ జెఫ్ సిఎం న్యాయమూర్తి పి.రంజన్ ఉదయ్ ప్రకాష్ తీర్పు వెలువరించినట్లు చల్లపల్లి ఎస్ఐ పిఎస్వి సుబ్రహ్మణ్యం తెలిపారు. చల్లపల్లికి చెందిన శాంతికి తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్లో స్థిరపడిన బాసా నళినీమనోహర్ తో వివాహమైంది.కొంతకాలం తర్వాత అధనపు కట్నం కోసం భర్త నళినీ మనోహర్, అతని తల్లి బాసా రమాదేవి, తండ్రి వెంకట సుబ్బారావు, చెల్లి వీరణాల్ల గౌతమి రమ్యశ్రీ , ఆమె బంధువు మెండు శ్రీనివాసరావు లు వేదింపులకు గురించేశారని బాధితురాలు శాంతి 2017లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు చల్లపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు.విచారణలో నిందితులపై నేరం రుజువు కావటంతో నళినీ మనోహర్, రమాదేవి,వీరణాల గౌతమీరమ్యశ్రీ లకు ఒక్కొక్కరికి రెండేళ్ల జైలుశిక్ష తో పాటు ఒక్కొక్కరికి ఐదు వేల రూపాయల జరిమానా విధించి ముద్దాయిలను రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించాలని న్యాయమూర్తి పి.రంజన్ ఉదయ్ ప్రకాష్ ఆదేశించినట్లు చల్లపల్లి ఎస్ ఐ పిఎస్వి సుబ్రహ్మణ్యం వివరించారు.